ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, నవంబరు 12, 2007

12 వ శా. స. XII స. వాల్యూం -- IX నంబరు --4

శక సంవత్సరము - 1929, కార్తీకం - 21

## MONDAY, THE 12th NOVEMBER, 2007

**12 L.A. XII S. VOL-- IX No. - 4**

21 - Kartik, 1929 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
(పన్నెండవ సమావేశము : నాల్గవ రోజు)
**సోమవారము, నవంబరు 12, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


1. సభా కార్యక్రమము (వాయిదా తీర్మానముల గురించి)
2. సభా కార్యక్రమము(పత్రికా విలేఖరులకు జైలుశిక్ష విధించడం గురించి)
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)
4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
5. ప్రభుత్వ బిల్లులు
    1. 2007, ఆంధ్రప్రదేశ్ చిట్ ఫండ్ల (సవరణ) బిల్లు
    2. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( ఐదవ సవరణ) బిల్లు
    3. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( ఆరవ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినవి)
6. జీరో అవర్
7. లఘు చర్చ

    వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర గురిం చి


**&&&**

## సభా కార్యక్రమం

## (వాయిదా తీర్మానములను గురించి)

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులందరికీ దీపావళి శుభాకాంక్షలు. మీ అందరి తరఫున, శాసన సభ తరఫున రాష్ట్ర ప్రజలకు కూడా దీపావళి శుభాకాంక్షలు. Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri Errabelli Dayakar Rao garu and others, regarding the need to issue amendments to G.O. 117 for utilization of funds allocated to S.Cs and S.Ts in various departments by establishing nodal agency, is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others, regarding the need to issue amendments for G.O. 117 for utilization of funds allocated for S.Cs and S.Ts under special component plan and tribal sub plan through nodal agency, is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others, regarding the need to make a statement for implementation of nodal agency by issuing amendments to G.O. 117, is dis-allowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others, regarding the need to make a statement indicating the powers and clear cut functions and procedures on nodal agency, is disallowed.

5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi sahab and others, regarding the raids by city police in city localities and harassment of local residents in the name of crackdown on foreigners staying illegally, is disallowed.

6. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding alleged arrests of the Reporters of Andhra Jyothi and Andhra Bhoomi belonging to Kodumuru mandal, Kurnool district on 7th November, 2007 and to cancel the cases registered against them and to protect the freedom of press, is disallowed

7. Last Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu, regarding the need to enhance the minimum support price up to Rs. 1,650/- per tonne of sugarcane, is disallowed.

సభ్యులకు మనవి ఈ నోడల్ ఏజన్సీపైన ఆల్‌రెడీ ప్రభుత్వం సభలో తీసుకు వస్తామని చెప్పారు. ఇరిగేషన్ యిస్యూ తీసుకుని Government will come back to the House. ఈ అంశాన్ని మనం బిఎసి లో కూడా చర్చించాము. అది సభ ముందు వస్తుంది. ఈ రోజు M.S.P. ,అయిపోగానే we will take up this matter. Vijayarama Rao garu Government will come back to the House. It has already been decided. Now we will go to the Question Hour.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్) : అధ్యక్షా, తమరి ద్వారా మా విజ్ఞప్తి ...

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ తమరు ఎటువంటి అనుమానం పడనవసరం లేదు. ఈ అంశంపై చర్చ వస్తుంది. హౌస్ స్పందిస్తుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : శాసన సభలో మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : మనం గిట్టుబాటు ధరలపై చర్చ మధ్యలో ఉన్నాము. అది పూర్తిగా అయిపోయిన తర్వాత Government will come back to the House.

డా. జి. విజయ రామారావు (ఘనాపూర్): అధ్యక్షా , మొదటి రోజు స్టేట్మెంట్ ఇస్తాం అన్నారు. కానీ ఈ రోజు జీవో తీశారు.

మిస్టర్ స్పీకర్ : విజయ రామారావు గారూ మనం ఇప్పుడు ఈ గిట్టుబాటు ధరల చర్చ మధ్యలో ఉన్నాము. దానిని పూర్తి చేసుకుని తర్వాత మనం మీరన్న అంశానికి వద్దాము. ఇది ఏదో కొత్త అంశం కాదు. దీనిని గురించి మనం బిఎసి లో మాట్లాడాము. అందులో టేకప్ చేస్తామని చెప్పడం జరిగింది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇది ఒకానొక సందర్భంలో ప్రస్తావనకు వస్తే స్పష్టంగా ప్రభుత్వ పక్షంగా చెప్పాము. దీనిపై శాసన సభలో తమరు సమయం ఇచ్చినప్పుడు ప్రభుత్వం వివరణ ఇస్తారు. అంతేగాకుండా మీకు వివరణ విన్న తర్వాత కూడా ఇంకా ఏమైనా సందేహాలు ఉన్నా, అందులో మార్పులు చేర్పులు కావాలనుకుంటే వాటిని మాకు రాసి ఇవ్వండి, ఆ విధంగా రాసి ఇస్తే వాటన్నింటినీ కూడా గవర్నమెంటు ఎగ్జామిన్ చేస్తుందని చెప్పడం జరిగింది.

లెజిస్లేటివ్ కౌన్సిల్ లో కూడా మొన్న అక్కడ అవకాశం వచ్చింది కాబట్టి ఛైర్మన్ గారి అనుమతితో 117 మీద సి.ఎమ్. గారు చాలా థరోగా క్లారిఫికేషన్ ఇచ్చారు. అయితే, ఇక్కడ మీరు టైం ఫిక్స్ చేసిన తర్వాత ముఖ్యమంత్రి గారు వస్తారు, మీకు వారు ప్రకటన ఇచ్చిన తర్వాత , జనరల్గా స్టేట్మెంట్ తర్వాత డిబేట్ ఉండదు. అయినా as a special case మీరు తలా రెండు మాటలు మాట్లాడాలనుకుంటే మీ సలహాలు కూడా చెప్పండి.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, క్వశ్చనవర్ వెంటనే పెట్టండి.

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ, you all are very senior and responsible Members. ఈ అంశాన్ని మనం బిఎసిలో ఫైనలైజ్ చేశాము. ఒప్పుకున్నారు. ఈరోజు అడ్జర్న్మెంట్ మోషనన్ ఇచ్చారు. దానిని గవర్నమెంటుపై చాలా స్పష్టంగా స్పీకరుపై వదలి వేశారు. మీరు సమయాన్ని ఫిక్స్ చేయండి. We will take up the matter. Government will make a statement and Members will be given opportunity to seek clarification. మీరు వెంటనే ఆఫ్టర్ క్వశ్చనవర్ టేకప్ చేయండి అంటున్నారు.

(అంతరాయం )

విజయ రామారావు గారూ , మీరు అడిగిన అంశానికి ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేస్తామని చెప్పారు. దానిని చూసిన తర్వాత మీరు మీ రియాక్షన్సును ఇవ్వండి. First let the Government make the statement. అది ఇవ్వక ముందే ఈ విధంగా చేయడం సమంజసం కాదు కదా? After the Question Hour during Tea break I will consult you and fix up the time. Now you please sit down.

(అంతరాయం )

అది కాదండీ , కౌన్సిల్‌లో కూడా ఈ విధంగా ఈ అంశం వస్తే అక్కడ రియాక్షన్ వస్తే అక్కడ రియాక్టయ్యారు. ఇక్కడ మనం ఈ శాసన సభలో కూడా ఎప్పుడు సమయం ఫిక్స్ చేస్తే అప్పుడు టేకప్ చేస్తాం అన్నారు. మీరు చెప్పదలచుకున్నది అంతా ఊహించి ఎందుకు భావిస్తారు ? ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత దానిలో ఏమేమి బాగలేదో అప్పుడు మీరు చెప్పండి. ఫస్ట్ గవర్నమెంటును స్టేట్‌మెంట్ చేయనీయండి. ఈ స్టేట్‌మెంట్ ఎప్పుడు చేస్తారన్న దానిని ఈ రోజు నేను డిసైడ్ చేస్తాను. మీరు నాకు టీ బ్రేక్‌లో కలవండి . నేను మీతో సంప్రదించి టైం ఫిక్స్ చేస్తాను. Owaisi sahab on your adjournment motion the Home Minister is also here during Tea break you can meet me. I request the Home Minister also to meet me during the Tea break. If you want to debate the matter I will give the options and you can avail them. Ramulu garu on your adjournment motion it is listed for today. మీరు ఏజెండా చూడండి . గిట్టుబాటు ధరలపై చర్చ కొనసాగుతూనే ఉంది. దానిలో అన్ని పంటలపై చర్చ ఉంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, పత్రికా విలేఖరులను అరెస్టు చేసి జైల్లో పెట్టారు.

మిస్టర్ స్పీకర్ : Kishan Reddy garu you meet me during Tea break. We will find a way out. మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏదో మీకు తెలుసు. నేను చదివి వినిపించాను. నన్ను కలవండి. You meet me during the Tea break. We will find a way out. Now kindly cooperate. After Question Hour all the Floor leaders kindly meet me in the Tea break, we will fix up time for nodal agency.

(అంతరాయం )

ఇక్కడ మీరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు. దానిని ఏ విధంగా చర్చించాలో నేను మాట్లాడతాను.

(అంతరాయం )

## సభా కార్యక్రమం
## (పత్రికా విలేకరులకు జైలుశిక్ష విధించడం గురించి)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ చేయాలి. పత్రికా విలేఖరులను జైల్లో పెట్టడం న్యాయంగా ఉందా? ఈ రాష్ట్రంలో జరిగింది అదే.

మిస్టర్ స్పీకర్ : నేను ఏం చెప్పాను? Immediately after the Question Hour, during Tea Break I requested all the floor leaders to meet me. నోడల్ ఏజెన్సీ పైన we will take it up.

**ఉ.8.40**

శ్రీ జి.కిషన్ రెడ్డిః విలేఖరులు బయట ఆందోళన చేస్తున్నారు సార్.......

మిస్టర్ స్పీకర్ః కిషన్ రెడ్డి గారూ నేనేమి చెప్పాను? టీ బ్రేక్‌లో అందరు ఫ్లోర్‌లీడర్లతో ఈ అంశం గురించి మాట్లాడి ఒక పరిష్కార మార్గం చూపిస్తానన్నాను కదా! దయచేసి కూర్చోండి...........

(అంతరాయం)

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## వరంగల్ జిల్లాకు డి-ఫ్లోరిడేషన్ పథకం

ప్రశ్న నెం . 31(8495)

శ్రీ జి. విజయ రామారావు., కొమ్మూరి ప్రతాప రెడ్డి (చేర్యాల) – గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇమంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారాః

అ) 2005 సంవత్సరంలో ఘనాపూర్ నియోజక వర్గ ప్రాంతం కోసం ఒక సమగ్ర డిఫ్లోండేషను పథకం నిమిత్తం ఒక ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించిన విషయం వాస్తవమేనా?

ఆ) ప్రభుత్వం కొనసాగుతున్న జీఎల్ఐఎస్ ఇనుండి త్రాగు నీటిని డ్రా చేసి, వరంగల్ జిల్లాలోని స్టేషను ఘనాపూర్, జనగాం, చేర్యాల నియోజక వర్గలకు సరఫరా చేయాలని యోచిస్తున్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి?

**గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి ( శ్రీ పి. వెంకటేశ్వర రావు ) : అధ్యక్షా,**

(అ) సమాధానం లేదండీ.

(ఆ) సమాధానం అవునండీ

(ఇ) ఇసమాధాం ప్రాధమిక దర్యాప్తు జరుగుతున్నది.

డా.జి.విజయరామారావుః స్పీకర్ సర్, మంత్రి గారు జవాబు చెబుతూ లేదండీ అని సమాధానం చెప్పడం వాస్తవానికి దూరంగా వుంది. అది వాస్తవ విరుద్ధం. ఈ సంవత్సరం సెప్టెంబర్ 12న ముఖ్యమంత్రి గారు స్టేషన్ ఘనపూర్ పర్యటన సందర్భంగా మేం రెప్రజెంటేషన్ ఇచ్చాము. అదే కాకుండా 2004 నవంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ జిల్లాలోని స్టేషన్ ఘనాపూర్ మరియు ఇతర నియోజకవర్గాలలో ఫ్లోరైడ్ కంటెంట్ నార్మల్ వాల్యూ కంటే ఎక్కువగా వుందని కేంద్ర ప్రభుత్వానికిఈ స్కీం శాంక్షన్ చేయాలని నివేదిక పంపించింది.

ఇది ప్రభుత్వ రికార్డులలో చాలా స్పష్టంగా వుంటే మంత్రి గారు లేదండీ అని సమాధానం చెప్పడం మంచిది కాదు. స్టేషన్‌ఘనాపూర్‌కు ప్రభుత్వం ఈ స్కీం శాంక్షన్ చేయకుండా తప్పించుకునే ప్రయత్నమా లేకపోతే తప్పుదారి పట్టించే ప్రయత్నమా? ఒకవేళ రెప్రజెంటేషన్ ప్రభుత్వం దగ్గర వుంటే...... రెండవ ప్రశ్నకు అవునండీ అని సమాధానం చెబుతున్నారు కాబట్టి అదిఎప్పటి లోపు కార్యరూపం దాలుస్తుంది? మామూలుగా లీటర్ నీటికి 150 మిల్లీ గ్రాముల ఫ్లోరైడ్ కంటెంట్ వుంటేనే అది త్రాగునీటికి ఆమోదయోగ్యం కాని లెవెల్.

అయితే స్టేషన్ ఘనాపూర్, చేర్యాల, జనగాం, చెన్నూర్ నియోజకవర్గాలలో భూగర్భం నుంచి లభ్యమయ్యే నీటిలో ఫ్లోరైడ్ విపరీతంగా వుంది. అక్కడ 350 మిల్లీగ్రాముల ఫ్లోరైడ్ కంటెంట్ వుంది. దాని వల్ల అక్కడి ప్రజలు ఫ్లోరోసిస్ జబ్బుతో విపరీతంగా బాధపడుతున్నారు. ఈ స్కీం శాంక్షన్ చేయడానికి మీరు అవునండీ అంటున్నారు కాబట్టి అక్కడ తక్షణమే శాంక్షన్ చేయాలి. కాబట్టి ఎప్పటి లోగా ఈ స్కీం శాంక్షన్ చేయడానికి నిర్ణయం తీసుకుంటారో జవాబు చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిః అధ్యక్షా, వరంగల్ జిల్లాలోని వరంగల్, హన్మకొండ పట్టణాలలో త్రాగునీటి సమస్య వుంది. అందువల్ల అక్కడ నీటి కోసం భూగర్భ జలాల మీద ఆధారపడవలసివస్తున్నది. అందుకు గానుబోర్లను చాలాలోతుగా త్రవ్వాల్సి రావడంతో అందులో ఫ్లోరైడ్ వాటర్ ఎక్కువగా వస్తున్నది. ఆ నీరు త్రాగడం వల్ల అక్కడి ప్రజలు మోకాలు నొప్పులు, నడుం నొప్పులతో బాధపడుతున్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 1998లో వరంగల్ జిల్లాలోని 13 నియోజకవర్గాలలో ముఖ్యంగా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైన జనగాం, చేర్యాల నియోజకవర్గాలకు గాను కేంద్ర ప్రభుత్వం రు. 42 కోట్లను మంజూరు చేయగా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను వేరే నియోజకవర్గాలకు మళ్లించి మా చేర్యాల ప్రజలకు అన్యాయం చేసింది. తెలంగాణా రాష్ట్ర సమితి ఏర్పడిన తరువాత ఆ పార్టీ డిమాండ్ మేరకు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వరంగల్ జిల్లాలోని రైతులకు సాగు నీరు అందించడానికి గాను గోదావరి నదిపై చొక్కారావు ఎత్తిపోతల పథకం ఫేజ్ వన్‌ను ప్రారంభించి 2005 లోపల పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు చొక్కారావు ఎతిపోతల పథకం ఫేజ్‌టును మంజూరు చేసి గోదావరి నదిపై గంగారం నుండి చేర్యాల నియోజకవర్గంలోని చివరి గ్రామమైన టపాస్‌పల్లి వరకు లక్ష ఎకరాలకు ఇరిగేషన్ వాటర్ ఇవ్వడంతో పాటు త్రాగునీటి సమస్య వున్న గ్రామాలకు మరియు ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు త్రాగునీరు ఇవ్వడానికి మరియు ఈ ఫేజ్‌టు పథకాన్ని 2005 నాటికి పూర్తి చేసేందుకు చేపట్టడం జరిగింది. కాని ఈ పథకాన్ని తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితం పొందేవిధంగా అంటే దాదాపు రు. 250 కోట్ల ఖర్చుతో చేర్యాల నియోజకవర్గంలోని 65 శాతం ప్రాంతం అనగా దాదాపు ఎనిమిది, దొమ్మిది వందల గ్రామాలలో త్రాగునీరు అందించే అవకాశముంటుంది.(మైకు కట్ అయ్యింది)

మిస్టర్ స్పీకర్ః ప్రతాప్‌రెడ్డి గారూ, స్పీచ్‌లు లేకుండా స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యంగా త్రాగునీటి కొరకు గోదావరి నదిపై చొక్కారావు ఎత్తిపోతల పథకాన్ని రు. 250 కోట్లతో ప్రారంభించి చేర్యాల నియోజకవర్గంలోని దాదాపు 65 శాతం ప్రాంతంలోని గ్రామాలకు త్రాగు నీరందించి ప్రజలను అనారోగ్యం నుండి కాపాడుతారా చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఇ.దయాకర్ రావుః అధ్యక్షా, వరంగల్ జిల్లాలో ఫ్లోరైడ్ స్కీం మంజూరైంది. ముఖ్యంగా మా వర్ధన్నపేట నియోజకవర్గంలో 2003-04, 2004-05 మరియు 2005-06, 2006-07 సంవత్సరాలలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాల క్రింద ఎంత మంజూరైంది? ముఖ్యంగా 2003 - 04లో రు. ఏడు కోట్లు మంజూరైంది. ఇంకా ఒక కోటి రూపాయలు మంజూరు చేయనందువల్ల ఆ పథకం ఆగిపోయింది. ఒ క్క కోటి రూపాయలు మంజూరు చేసినట్లయితే అది పూర్తి అయివుండేది. అట్లాగే సంగెం మండలం వెంకటాపూర్ గ్రామంలో రు. ఆరు కోట్ల 50 లక్షలు మంజూరైంది. దానికి ఇంకా రు. 50 లక్షలు మంజూరు చేస్తే అది పూర్తి అయివుండేది. ఈ విధంగా వాటిని పూర్తి చేయడానికి తగిన నిధులు మంజూరు చేయనందువల్ల గత మూడు సంవత్సరాలుగా అవి నిరుపయోగంగా పడివున్నాయి. కాబట్టి వాటిని పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ)ః అధ్యక్షా, హనుమకొండ నియోజకవర్గంలోని హనుమకొండ, హసన్‌పర్తి మండలాలలో వున్న తోళ్ల పరిశ్రమల వల్ల జల కాలుష్యం పెరిగిపోయి అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి గారు రెండేళ్ల క్రితం స్వయంగా వచ్చి చూశారు. అందుకోసం రు. ఆరు కోట్ల స్కీం మంజూరైంది. పని కూడా కాంట్రాక్టర్‌కు అప్పగించారు. అయితే ఇంతవరకు తట్టెడు మన్ను తీయలేదు మూరెడు చెరువు త్రవ్వ లేదు. ఆ స్కీంను వెంటనే పూర్తి చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావుః అధ్యక్షా, 2005 సంవత్సరంలో ప్రభుత్వానికి చీఫ్ ఇంజనీరు గారి నుంచి ఒక ప్రపోజల్ వచ్చింది. అయితే అప్పుడు వాటర్‌సోర్స్ అందులో చూపించలేదు. అందుచేత దానిని ప్రభుత్వం తిరిగి వెనక్కు పంపించడం జరిగింది. అందువల్ల లేదండీ అని చెప్పాను. కాని ముఖ్యమంత్రి గారు గత సంవత్సరం ఏప్రిల్‌లో వరంగల్ జిల్లా పర్యటన సందర్భంగా రెవ్యూ మీటింగ్‌కు వెళ్లినప్పుడు ఒక ప్రామిస్‌చేయడం జరిగింది. ఆయన ఇచ్చిన ప్రామిస్ మేరకు ఆ స్కీం విషయాన్ని ప్రాసెస్ చేసి గోదావరి నదిపై ఒక ఎత్తిపోతల పథకాన్ని 1.2 టిఎంసి నీటితో ప్రాజెక్టును చేపట్టాలని, అందుకు అవసరమైన ప్రాథమిక దర్యాప్తు చేయాలని చెప్పడంతో దానిపై ఒక రిపోర్టు వచ్చింది.

ఉ.8.50

ఈ ప్రాజెక్టుకు రఫ్ ఎస్టిమేషన్ ప్రకారం రూ. 302 కోట్లు కావలసి వుంటుందని చెబుతున్నారు. సర్వే జరుగుతోంది. ఈ సర్వే మేము ఎక్స్‌పెక్ట్ చేసిన దాని ప్రకారం రెండు, మూడు నెల కాలంలో పూర్తి అవు తుంది. అప్పుడు దానికి ప్రభుత్వం శాంక్షన్ చేసే చర్య తీసుకుంటుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మిగతా నియోజకవర్గాల గురించి ఏదైతే అడిగారో, వాటికి సంబంధించి ప్రభుత్వ లెక్కల ప్రకారం కేవలం 28 హేబిటేషన్స్‌లో ఈ ఫ్లోరైడ్ సమస్యను గుర్తించడం జరిగింది. ఈ హేబిటేషన్స్‌ను కవర్ చేయడానికి ప్రభుత్వం ఆల్‌రెడీ శాంక్షన్ చేసింది, ఆ పనులన్నీ జరుగుతున్నాయి. ములుగు, చేర్యాల, హను మకొండ, స్టేషన్ ఘన్‌పూర్, జనగాం ఈ ఐదు నియోజకవర్గాలలో ఏదైతే రూ. 302 కోట్ల అంచనా వేస్తున్నారో, దాంట్లో ఈ పనులు పూర్తి అవుతాయి. గౌరవ సభ్యులు దయాకర్‌రావుగారు అడిగిన వర్ధన్నపేట నియోజకవ ర్గానికి సంబంధించిన సమాచారం ప్రస్తుతం నాదగ్గర లేదు. ఏదైతే రూ. 50 లక్షలు ఇస్తే స్కీము పూర్తి అవు తుందని చెబుతున్నారో , తప్పకుండా ఆ విషయాన్ని పరిశీలిస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తు న్నాను.

డా. జి. విజయరామారావు : అధ్యక్షా, వరంగల్ జిల్లాలో ఆ ప్రాంతాలన్నీ ఫ్లోరైడ్ మయమైన ప్రాంతాలు . మంత్రిగారు ఇంకా సర్వే జరుగుతోందని చెబుతున్నారు. సర్వే తర్వాత శాంక్షన్ చేయడానికి ఆలోచిస్తామని మంత్రిగారి సమాధానం ద్వారా అర్థం అవుతోంది. ఆ ప్రాంతంలో ఫ్లోరైడ్ లెవల్ అధికంగా వుంది. ఆ ప్రాంతంలోని భూగర్భ జలాలలో ఫ్లోరైడ్ అధికంగా వుండడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడు తున్నారు, ఆ ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలన్నింటికీ రక్షిత మంచినీటి పథకాలను ప్రభుత్వం శాంక్షన్ చేస్తుందా? లేదా? ఆ ప్రాంతంలో ఫ్లోరైడ్ శాతం అధికంగా వుందనే విషయం మీకు ఇంకా నిర్ధారణ కాలేదా? ..What is the recommended normal level of fluoride ?.. ప్రాంతంలో లీటరుకు 300 ఎం . జి. వుంది. అక్కడ ఏ ఊర్లో చూసినా భూగర్భ జలాలలో ఈవిధంగా ఫ్లోరైడ్ వుంది. కావున ప్రభుత్వం తక్షణమే రక్షిత మంచినీటి పథకాలను శాంక్షన్ చే యాలని డిమాండు చేస్తున్నాను. ఇంకా సర్వేలు చేస్తున్నామంటే ఎలా? ప్రభుత్వం తక్షణమే స్కీములను శాంక్షన్ చేస్తుందా? లేదా? ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాల గురించి మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను వేరే విషయాలు మాట్లాడను. ప్రశ్న ఏముందంటే – ప్రస్తుతం కొనసాగుతన్న జియల్ఐయస్ నుండి త్రాగునీటిని డ్రా చేసి, వరంగల్ జిల్లాలోని స్టేషను ఘనాపూర్, జనగాం, చేర్యాల నియోజకవర్గాలకు సరఫరా చేయాలని యోచిస్తున్న విషయం కూడా వాస్తవమేనా? అంటే లేదండీ అన్నారు మంత్రిగారు. అధ్యక్షా, మంత్రిగారిని గైడ్ చేస్తున్న అధికారులను ఏమనాలి సార్? మంత్రి గారి సమాధానం రొటీన్‌గా, pitiable గా వుంది. సార్, భారీ సాగునీటి ప్రాజెక్టుల మంత్రిగారు జనగాం ప్రాంతానికి చెందిన వారే . మంత్రిగారు ఉండీ కూడా ఆ ప్రాంత ప్రజలంతా తాగునీరు లేక అల్లాడిపోతున్నారు . ఇప్పటి వరకూ దేవాదుల ప్రాజెక్టు నోచుకోలేదు. ఇప్పటి వరకు ఆ ప్రాంతం తాగునీటికి నోచుకోలేదంటే ఏమి చెప్పాలి సార్ ?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : సార్, నేను ఇంతకు ముందే చెప్పాను. ప్రపోజల్స్, ఎస్టిమేషన్స్ ఏమీ లేకండా ప్రాజెక్టులు ఎలా శాంక్షన్ చేస్తారో గౌరవ సభ్యులకు తెలుసు . సర్వే జరుగుతోంది .

డా. జి. విజయరామారావు : గోదావరి ఎత్తిపోతల పథకం నడుస్తోంది. జియల్ఐయస్ వచ్చిన తర్వాత కూడా తప్పుదారి పట్టిస్తున్నారు. ఇది వచ్చిన తర్వాత కూడా ఇక ప్రభుత్వానికి ఇబ్బందేమిటి?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : నేను ఇంతకు ముందే చెప్పాను. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము జరుగుతోంది. ఈ స్కీము నుండి ఆర్‌డబ్ల్యుయస్ స్కీము ద్వారా తాగు నీటిని తీసుకరావడానికి సర్వే జరుగు తోంది. ముఖ్యమంత్రిగారు ఆల్‌రెడీ ఎస్యూరెన్స్ ఇచ్చారు. కాబట్టి దాని గురించి ప్రభుత్వం వెనక్కి వెళ్లే ప్రశ్నే లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అయితే మీరు సమాధానంలో 'లేదండీ ' అని చెప్పింది తప్పా?

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : లేదండీ అంటే ఏమిటి? ప్రపోజల్స్ ప్రభుత్వానికి రాలేదు, నీటి ఎద్ద డిని దృష్టిలో ఉంచుకుని పరిశీలిస్తాం, ప్రభుత్వానికి ప్రతిపాదన అందకపోయినా ఆ ఏరియాలో ఉండే నీటి ఎద్ద

డిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టుంది. సియంగారు ఎస్యూరెన్స్ ఇచ్చారు కాబట్టి ప్రభుత్వం వెనక్కి పోయే పరిస్థితే లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. జనగాం నియోజకవర్గం గురించి నోముల నర్సింహయ్యగారు అడిగిన దానికి సంబంధించి రూ. 22 కోట్లు ఆల్‌రెడీ శాంక్షన్ అయింది. ఆ ఏరియాలో పనులు జరుగుతున్నాయి. గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ద్వారా రక్షిత మంచినీరు అందించాలనుకుంటున్న ఐదు నియోజకవర్గాలలో జనగాం కూడా వుంది. అక్కడ కూడా నీటి ఎద్దడిని పరిశీలించడం జరుగుతుంది.

## 2005-2006 సంవత్సరానికి రైతులకు బోనస్ చెల్లింపు

ప్రశ్న నెం.32(8414.)

Sri Devineni Rajasekhar (Kankipadu)- Will the Minister for Food and Civil Supplies, Legal Metrology and Consumer Affairs be pleased to state :

a) Whether it is a fact that bonus announced along with the support price by the Central Government to the paddy for the year September, 2006 to September, 2007 has not yet been received by the ryots.
b) Whether it is also a fact that the officials of the Food Corporation of India are supporting the millers in the said matter, illegally and
c) If so, the details thereon?

**FOOD AND CIVIL SUPPLIES MINISTER( SRI KASU VENKATA KRISHNA REDDY:)**

a) No. Sir.
b) No.Sir.
c) Does not arise

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, మద్దతు ధరతోబాటు క్వింటాలుకు రూ. 40 లు బోనసు ఇస్తున్న మాట వాస్తవమా? జీఓ విడుదల కారణంగా , సాంకేతిక కారణాలు ఉండడం మూలాన ఆ బోనసు రైతులకు వెళ్లకుండా మిల్లర్లే ఆ మొత్తాలను వాడుకున్న మాట వాస్తవం అవునా కాదా? బోనసు క్రింద రూ. 240 కోట్లు మిల్లర్లకు చెల్లించిన మాట వాస్తవమా? రైతులకు చెల్లించకుండా మొత్తం మిల్లర్లే డ్రా చేసిన మాట వాస్తవమా? దీని మీద ప్రభుత్వ పరంగా విజిలెన్స్ కమిటీ గానీ, లేదా రెవెన్యూ వాళ్లతో ఎంక్వైరీ చేయించారా లేదా? చెప్పాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, ఈ సంవత్సరం రూ. 50 లు బోనసు పెంచిన మాట వాస్తవమే. రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని పోయిన సంవత్సరం ఈ ప్రభుత్వం రూ. 40 లు బోనసు ఇస్తే, ఈ సంవత్సరం దాన్ని కేంద్ర ప్రభుత్వం రూ 50 లకు పెంచడం జరిగింది. పోయిన సంవత్సరం ఎ గ్రేడుకు రూ. 610లుంటే మరో రూ. 40 లు పెంచి రూ. 650 లు, అదే విధంగా కామన్ వెరైటీకి రూ. 580లు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం ఎ గ్రేడుకు రూ. 725 లు, రూ. 695 లు బి గ్రేడుకు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో రైతాంగం ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. రైసు మిల్లర్స్ నుంచి సక్రమమైన రీతిలో బోనసు ప్రక్రియలో రైతాంగానికి న్యాయం జరిగిన మాట వాస్తవమే. గ్రామంలో వున్న గ్రామ సర్పంచ్, గ్రామ మెంబర్, అక్కడ వున్న అధికారుల సర్టిఫై చేసిన తర్వాత, ఆర్‌డిఓ ద్వారా యస్‌ఇ దృష్టికి వెళ్లిన తర్వాత ఈ బోనసు ప్రక్రి

యలో వారికి డబ్బు చెల్లించడం జరుగుతుంది. గౌరవ సభ్యులు చెప్పినటువంటి విషయం నాదృష్టికి ఎన్నడూ రాలేదు.
ఉ.9.00

మనందరం కూడా గ్రామీణ వాతావరణం నుండి వచ్చాము. కాబట్టి రైతు గురించి రైతు పక్షపాతంగా వ్యవహరించాలని మనం ఉన్నాము. కాబట్టి ఎక్కడైనా ఒక ప్రాంతంలో, జిల్లాలో ఒక మిల్లర్ ఆ విధమైన అన్యాయం రైతుకు చేస్తే తప్పకుండా వారి మీద చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ దేవినేని రాజశేఖర్ః విలేజి సెక్రటరీలు, పంచాయితీరాజ్ ప్రెసిడెంట్సు ఎఫ్‌సిఐకి పంపించాలని అన్నారు. అసలు కుంభకోణం అంతా అక్కడే జరుగుతుంది. వెస్ట్ గోదావరి, ఈస్ట్ గోదావరి రైతాంగం మొత్తం అంతా ఈ బోనస్ ఎవరూ అనుభవించడం లేదు. మిల్లర్స్ ద్వారానే సెక్రటరీల ద్వారా ఎఫ్‌సిఐ వారికి దొంగ సర్టిఫికెట్సుతో రైతాంగానికి తెలియకుండా బోనస్ మొత్తం కాజేసిన మాట వాస్తవమా, కాదా? మీరు దాని మీద విజిలెన్సు ఎంక్వైరీ చేసి దాని రిపోర్టు తెప్పించాలని కోరుతున్నాను.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డిః గౌరవ సభ్యులకు ముందే చెప్పాను. అటువంటివి ఎక్కడైనా రైతుకు జరిగి ఉంటే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఎంక్వైరీ కూడా చేయిస్తాము.

## ప్రపంచ బ్యాంకు రుణాలపై జి.ఓ.ఎం.ఎస్.నెం.634,638ల ప్రభావం

ప్రశ్న నెం . 33 (8556)

సర్వశ్రీ ఎం .ఎ. గపూర్(కర్నూల్), నోముల నర్సింహయ్య, టి. వీరభద్రం (ఖమ్మం), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), పాటూరు రామయ్య (నిడుమోలు) కె. లక్ష్మణ మూర్తి(నాగూరు) సున్నం రాజయ్య(భద్రాచలం) కె.వెంకట నర్సయ్య,(మధిర)ఎం . నరసింహ(ఇబ్రహీంపట్నం) - గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారాః

అ. ప్రభుత్వం ఏ పరిస్థితులలో జి.ఒ.ఎం .ఎస్. నెం . 634, 638లను జారీ చేసింది. ఆ జిఒల వల్ల రాష్ట్ర ప్రజలపై పడే ప్రభావమేమిటి?
ఆ. ప్రపంచ బ్యాంకు రుణాలను పొందడానికి వీలుగా ఆ జిఒలను జారీ చేశారా? ప్రపంచ బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందపు వివరాలేమిటి?
ఇ. రుణాన్ని పొందడానికి నెరవేర్చాల్సిన ఏవేని ఇతర షరతులు ఉన్నాయా?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ కోనేరు రంగారావు)**

అ. ఐదు సంవత్సరాలకు ఒకసారి ఆస్తి పన్నును సవరించడానికి తప్పనిసరి అయినందున 1965, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టానికి జత చేసిన రెండవ షెడ్యూల్‌లో వ్వు పన్ను విధింపు, ఆర్థిక నియమావళిలోని 8వ నియమానికి గల ఒకటవ ఉప నియమంతోపాటు, ఆ చట్టంలోని 387-ఎ విభాగం క్రింద జిఒ ఎం .ఎస్.నెం .634ను జారీ చేయడమయింది.

పట్టణ పేదలకు ప్రాథమిక సేవల పథకం (బిఎస్‌యుపి-జెఎన్ఎన్‌యుఆర్ఎం ) క్రింద గృహాలు నిర్మించి ఇవ్వడానికి వాస్తవ లబ్ధి దారులను గుర్తించేందుకు హైదరాబాదు, విజయవాడ, విశాఖపట్టణం మిషన్ నగరాలలో ఇళ్లు లేని పట్టణ పేదల గణనను చేపట్టడానికి జిఒఎమ్ఎస్ నెం .638ను జారీ చేయడమయింది. పేదలకు గృహాలు నిర్మించి ఇచ్చే విషయంలో బిఎస్‌యుపి-జెఎన్ఎన్‌యుఆర్ఎం పథకం క్రింద మంజూరు కోసం సవివరమైన ప్రాజెక్టు నివేదికలను రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడానికి ఈ గణన ఉపయోగపడుతుంది.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నుకున్న పద్ధతి ఏమిటంటే 73, 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు ఇవ్వకుండా, ప్రపంచ బ్యాంకు దగ్గర రు.1200కోట్లు అప్పుకోసం అప్లికేషన్ పెట్టారు. చర్చలు కూడా జరిగాయి. వారి సూచనలలో భాగంగా ఆస్థి పన్నును పెంచడం ద్వారా మున్సిపాలిటీలలో ప్రజలపై పన్నుల భారం వేశారు. ప్రపంచ బ్యాంకు షరతు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ. 634 జారీ చేసిందని మా ఆరోపణ. కాని అలా కాదని, ఐదు సంవత్సరాలకు ఒకసారి పెంచాలని మంత్రిగారు అన్నారు. ఎంత పెంచుతారు? ఆ జిఒ ప్రకారం నోటిఫికేషన్ వచ్చిన తరువాత ప్రజలు నిదురపోవడం లేదు. ఒక్కో ఇంటి మీద వెయ్యి శాతం పన్నులు పెంచుతూ నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రజలలో తీవ్రమైన ఆందోళన , నిరసన వ్యక్తమైందని పత్రికలలో కూడా వచ్చింది. ఆ జిఒ ఇచ్చిన తరువాత వాళ్ల ఛైర్మన్స్ టౌన్‌లో ఉండలేక హైదరాబాదుకు వచ్చి చెప్పిన తరువాత మీరు తాత్కాలికంగా నివాస భవనాల మీద ఆపారు. నివాసేతర భవనాల మీద పన్నులు పెంచుతున్నారు. దాని వల్ల పెద్దయెత్తున ఆందోళ వ్యక్తం అవుతుంది. 5 సంవత్సరాలకు ఒకసారి పెంచాలంటే ఎంత పెంచాలనేది మీ డిస్క్రిషన్ ఎలా అవుతుంది? హైదరాబాదులో కూర్చుని ఇష్టం వచ్చినట్లు జిఒలు జారీ చేయవచ్చా? స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులతో, మున్సిపాలిటీలతో, కార్పోరేషన్స్‌తో చర్చించారా? అన్ని మున్సిపాలిటీలు మాకు పన్నులు పెంచవలసిన అవసరం లేదని తీర్మానం చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసిన బకాయిలు ఇస్తే చాలని అంటున్నారు. పర్‌క్యాపిటా గ్రాంట్ ఇవ్వడం లేదు. 73, 74 రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఇవ్వవలసిన పన్నులు ఇవ్వడం లేదు. ఆస్థి పన్నులు మీ భవనాలకు మీరు ఎగవేస్తున్నారు. వందల కోట్ల రూపాయలు ప్రభుత్వ బకాయిలు మున్సిపాలిటీలకు ఉన్నాయి. ఆ డబ్బులు ఇవ్వమని అనండి. అది చేయకుండా ఆ జిఒ ఎలా జారీ చేస్తారు? మున్సిపాలిటీలకు డబ్బులు లేక సంక్షోభంలో ఉన్నాయి. ఆ డబ్బులు చెల్లించకుండా ప్రజల మీద భారం వేసే జిఒను తక్షణం ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. జిఒ 638 ను జెఎన్‌యుఆర్ఎమ్ క్రింద ఇళ్లు కట్టిస్తామని అన్నారు. దానికి ఒక మెలిక పెట్టారు. ఎక్కడైతే ఆథరైజ్డ్ స్లమ్స్ ఉంటాయో అక్కడ మాత్రమే పేదలను లెక్క పెడతారు. అనాథరైజ్డ్ స్లమ్స్‌లో ఉండే వారిని లెక్క వేయరు. వారికి ఇళ్లు ఇవ్వరు. వారికి సుమారు 20 కి. మీ దూరంలో ఇళ్లు కట్టిస్తామని అన్నారు. ఆజిఒని సవరించండి. ఎక్కడైతే పేదలు నివాసం ఉంటున్నారో అక్కడే వారికి ఇళ్లు కట్టించాలి. నగరాలు సుందరంగా ఉండాలంటే పేదలను తరిమి వేయాలని ప్రపంచ బ్యాంకు వారు చెబుతున్నారు, మీరు వింటున్నారు. అలా చెప్పినప్పుడు విన్న వారు పోయారు. ఇప్పుడు మీరు కూడా వింటే , మీరు కూడా వెళ్లడానికి సిద్ధపడితే మీ ఇష్టం . మీకు కూడా అదే గతి పడుతుంది. ప్రజలు మాత్రం ఊరుకోరు. దానిని తక్షణం సవరించండి. ప్రపంచ బ్యాంకుతో సంబంధం

లేదని , ఒప్పందం లేదని, షరతులు అందులో ఉత్పన్నం కావని అంటున్నారు. వారి షరతు ప్రకారం రెగ్యులేటరి అథారిటీ ఫార్మ్ చేయబోతున్నారా? లేదా? అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఎత్తి వేయాలని చూస్తున్నారా, లేదా? వాస్తవాలు చెప్పండి. వారి షరతులను బయట పెట్టండి. రు.1200 కోట్ల అప్పు కోసం చేసిన ఒప్పందాన్ని చర్చకు పెట్టండి. మీరు అంగీకరిస్తున్నారు కాబట్టి దానిని బయట పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు సమాధానంలో ప్రపంచ బ్యాంకుతో ఏమి ఒప్పందాలు లేవని అంటున్నారు. ఇది చాలా అన్యాయం . ఇది చాలా అసంబద్ధంగా ఉంది. స్థానిక సంస్థలకు 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా తప్పనిసరిగా అధికారాలు ఇస్తామని అన్నారు. దాని ప్రకారం మున్సిపాలిటీలకు , కార్పోరేషన్‌లకు 18 అంశాలు ఇవ్వాలి. వారే స్వపరిపాలన చేసుకోవాలి. మరల వీరి పెత్తనం ఏమిటి? రాష్ట్ర ప్రభుత్వం పెత్తనం చేయవలసిన అవసరం లేదు. ఇక్కడి నుండి జిఓ.634 జారీ చేసి కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని నడపదలచుకున్నారా? ప్రపంచబ్యాంకు ఒప్పందం ప్రకారం మున్సిపాలిటీలకు అధికారాలు ఇవ్వకపోవడం , జిఓలు చేయడం చాలా అన్యాయం . దాని గురించి నిరాహార దీక్షలు, ధర్నాలు చేస్తే దానిని అబయెన్స్‌లో పెట్టారు. దానిని ఉపసంహరించుకుంటారా? దానిపై ప్రభుత్వ వైఖరి ఏమిటి? ప్రపంచ బ్యాంకు షరతులకు సంబంధించి ఏమి సంబంధం లేకపోతే చెప్పండి. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అంటే ఎలా?

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు)ః రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలలో ఉన్న ప్రజల మీద తీవ్రమైన పన్నుల భారం పెంచింది. దీనిలో ఒక పద్ధతి ప్రకారం చేయాలి. పన్నులు పెంచేటప్పుడు గతంలో ప్రభుత్వం ప్రజలను, వివిధ సంఘాలను పిలిపించి వారితో మాట్లాడి ఏ విధంగా చేయాలని డిస్కషన్సు చేసేది. కాని ఈ రోజు హైదరాబాదు నుండి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి ఇంత పన్ను పెంచండని అంటే ఎలా? ఆదేశాలు ఇవ్వడం తప్పితే, స్థానికంగా ఉన్న ప్రజల మనోభావాలను గుర్తించకపోవడం చాలా దురదృష్టకరము.
ఉ 9.10

ఇంకొక విషయం ఒకవైపు స్థానిక సంస్థలకు అధికారాలు అంటున్నారు. వీళ్లు పన్నులు వేయాలంటే స్థానికంగా వుండే మునిసిపాలిటీలు గాని, కౌన్సిల్స్ గాని ఇంత శాతం కంటే పన్నులు పెంచవద్దు అని రిజల్యూషన్ చేసిన వారు వున్నారు. స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయింపు చేసినప్పుడు ఎంత పన్ను వుండాలి, ఎంత పన్ను నిర్ణయించుకోవాలనే హక్కు స్థానిక సంస్థలకు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందా, లేదా అని మేము అడుగుతున్నాము. ఇంకొక ముఖ్యమైన విషయం ఏమంటే వ్యాపారస్తుల మీద పన్నులు పెంచితే వ్యాపారస్తులు ఎవరూ కూడా వాళ్ల జేబుల నుండి డబ్బులు కట్టరు. అది సామాన్యుడి మీదే భారం పడుతుంది. నివాస గృహాల మీద పెంచలేదని అంటున్నారు. నివాస గృహాలకు కూడా కలిపి నోటిఫికేషన్ ఇచ్చారు కాని వాటిని తాత్కాలికంగా ఆపారు తప్పితే ప్రజల నుండి వ్యతిరేకత లేకపోలేదు. నివాస గృహాల మీద కూడా పెంచాలనే ఆలోచనతోనే కలిపి నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పి నేను తెలియజేస్తున్నాను. ఇవాళ వాళ్లు నిర్ణయించిన శాతం కాదు, ప్రతి చోటా రు. 500 నుండి రు. 1000 వరకూ కూడా భారం పడుతుంది. కాబట్టి ఈ పన్నులను విత్‌డ్రా చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అదే విధంగా ప్రధానంగా ఈ మిషన్స్ యొక్క కార్యక్రమాలను మిగతా వాళ్లు గుర్తిస్తున్నారు. ఇవాళ ప్రభుత్వం యొక్క రాబడి కోసం ఎక్కడైతే ప్రభుత్వ భూములు వున్నాయో, వాటిని వేలం వేస్తామని చెబుతున్నారు. ఈ యొక్క ప్రధానమైన పట్టణాలలో మీరు విలువైన భూములు, ప్రభుత్వ భూములు వేలం వేస్తే పేదవారికి ఏ విధంగా నివాస గృహాలు కల్పిస్తారని మేము అడుగుతున్నాము. కాబట్టి ఎక్కడైతే పేదవారు వున్నారో వారికి ఆ పట్టాల ఇళ్లు కేటాయించడం,

ప్రభుత్వ భూముల వేలాన్ని ఆపి పేద ప్రజలకు ఇళ్లు కేటాయించే కార్యక్రమాన్ని చేయాలని మేము కోరుతున్నాము.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గఫూర్ గారు లేరు, చాలా గంభీరంగా మాట్లాడారు. క్రిమినల్ లాయర్‌లాగా బోనులో వున్న నన్ను బెదిరించే విధంగా మాట్లాడారు. అవాస్తవాలను ఆయన చెప్పారు తప్ప నేను చెప్పడం లేదు. ప్రపంచ బ్యాంకుతో మాకు ఏ విధమైన ఒడంబడిక లేదు. ప్రపంచ బ్యాంకు షరతులు లేవు. మేము ఇప్పటి వరకూ ప్రపంచ బ్యాంకు నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. ఒక్క రూపాయి ఇవ్వాలనే ఆలోచన కూడా లేదు. రెండవదేమిటంటే 638 జీవో గురించి ఇందాకే చెప్పాను. స్లమ్ ఏరియాలలో వుండే పేదవారికి ఇళ్లు కట్టించే కార్యక్రమం గురించి చెప్పారు. ఎంత మంది పేదవారు ఈ మూడు పట్టణాలలో, ఈ మహా నగరాలలో వున్నారో వారి గణనను తీసుకోడానికి మాత్రమే 638 జీవో విడుదల చేయడం జరిగింది. అదే విధంగా వెయ్యి మంది వెయ్యి రూపాయలు వేస్తున్నారు, వెయ్యి శాతం కూడా వేస్తున్నారని కూడా చెప్పారు. ఇది అంతకంటే అవాస్తవం. మేము వంద నుండి నూట యాభై స్లాబ్ శాతం పెట్టి, అది కూడా వ్యాపారస్తుల మీద మాత్రమే వేయాలని అన్నాము. నివాస యోగ్యమైనటువంటి వారికి వేయాలి తప్ప ఏ విధమైన నివాస యోగ్యం లేనటువంటి వారికి ప్రాపర్టీ ట్యాక్స్ అనేది చట్ట ప్రకారం వేయరాదు. ఒక్క రూపాయి కూడా వసూలు చేయడానికి వీలులేదని మేము ఆదేశాలు ఇచ్చాము. అది కూడా కాకుండా ఈ వ్యాపారుస్తుల మీద వేసే పన్ను కూడా వారి భవనాలు 25 సంవత్సరాలు పైన వుండే వారికి వంద శాతం పైన కంటే ఎక్కువ వేయడానికి వీలులేదని చెప్పాము. 25 సంవత్సరాల ముందు కొత్తగా వున్న భవనాలు అయితే, వాటికి 150 శాతం స్లాబ్ పెట్టాము. ఖచ్చితంగా వేయాలని కాదు, ఒక స్లాబ్ పెట్టాము. దానిలో పరిస్థితులను బట్టి, అక్కడ వున్నటువంటి అవసరాలను బట్టి వారు పన్నులు వేసుకోవాలని మేము అధికారులను కోరాము తప్ప ఇంత కంపల్సరీగా వేయాలనేది కాదు. ఒక మాగ్జిమం మేము పెట్టాము. దానికి ఎంత అవసరమయితే అంత వారు లోకల్‌గా పన్ను వేసుకుంటారు. అది తప్ప వేరే ఉద్దేశ్యము కాదు. స్లమ్ ఏరియాలలో ఇళ్లు కట్టారని ఇంకొక గౌరవ సభ్యులు అడిగారు. స్లమ్ ఏరియాలలో ఇళ్లు వుండే వారు నివసిస్తూ వుంటే అక్కడే కడతాం. అక్కడ గణన తరువాత వారికి స్థలం చాలకపోతే పట్టణానికి బయట వున్నటువంటి అవసరమైన స్థలాన్ని సేకరించి దానిలో ఇళ్లు కట్టే కార్యక్రమం ఇప్పుడు ఏర్పాటు చేస్తున్నాము. ఇంతకు తప్ప వీటి మీద అపార్థం చేసుకోవలసిన అవసరం లేదు. వ్యాపారస్తుల మీద మనం పన్నులు వేయడానికి వీలులేదని అంటే దానికి ఇన్‌డైరెక్ట్‌గా ఏదో కారణం వుంటుందని అంటే మరి పరిపాలన ఎట్లా జరుగుతుంది అధ్యక్షా. వారికి ఇవ్వవలసిన నిధులు ఇవ్వాలి, ఇవ్వడం లేదని చెబుతున్నారు. నిధులు ఇస్తున్నాము. రెండవది జీతాలు లేక వాళ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తే గౌరవ ముఖ్యమంత్రి గారు 33 కోట్ల రూపాయలు వారికి ముందు జీతాలు ఇవ్వాలని చెప్పి ఈ మధ్యనే రిలీజ్ చేసి వారికి జీతాలు ఇచ్చిన సంఘటన కూడా మీకు తెలుసు. మీరు ఇవ్వవలసింది ఇవ్వలేదు అంటే స్పెసిఫిక్‌గా కొన్ని విషయాలు వస్తే వాటి మీద మేము పరిశీలన చేస్తాము తప్పకుండా.

( శ్రీ యం.ఏ. గఫూర్ నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఏమి సార్ అంత తొందర ఎందుకు, మీరు అడగండి. Anything else on this?

శ్రీ యం.ఏ. గఫూర్ : సార్, మంత్రిగారు వయసులో పెద్దవారు, నేను ఆయన మీదకు సవాళ్లకు పోను గాని, ఈ గౌరవ సభలో ఒక సీనియర్ మంత్రిగారు అన్నీ అవాస్తవాలు చెప్పి సభను పక్కదోవ పట్టిస్తున్నందుకు విచారిస్తున్నాను. ఇప్పుడు గౌరవ మంత్రిగారు అన్నారు మేము వంద శాతానికి మించి

పెంచకూడదని చెప్పామని. మేమడుగుతుంది 634 జీవో గురించి సార్. 634 తరువాత డెవలప్‌మెంట్స్ గురించి ఆయన చెబుతున్నారు. 634వ జీవో, 2002 సంవత్సరముది ఏదైతే కొంచెం అదుపు చేయండని చెప్పారో, ఆనాటి గవర్నమెంట్ రెస్ట్రిక్షన్స్ ఎత్తి వేశారు. దాని వల్ల రెండువేల పర్సెంటేజీ, మూడు వేల పర్సెంటేజీ, నేను ఏదో తీసుకువచ్చి, మోసుకొచ్చి చెప్పడం కాదు. పత్రికలలో అడ్వర్టయిజ్‌మెంట్ వుంది. నేను సవాలు చేస్తున్నాను మంత్రిగారిని. మీ దగ్గర పెట్టమనండి సార్. నేను పత్రికలలో కటింగ్స్ తీసుకువస్తాను. ఒక్కొక్క మునిసిపాలిటీలో రెండువేల పర్సెంటేజీ కూడా హౌస్ ట్యాక్స్ వసూలు చేశారు. పెద్ద ఆందోళన జరిగి ముఖ్యమంత్రి గారి దగ్గరకు వెళ్లి ఛైర్మన్‌లు అందరూ పరిగెత్తుకొచ్చి మేము వుండలేమని చెచితే ముఖ్యమంత్రి గారు ఆపారు, అది వాస్తవం. రెండవది ప్రపంచ బ్యాంకుకు అసలు సంబంధం లేదని అంటున్నారు. మీరు అప్లికేషన్ పెట్టింది వాస్తవం కాదా? మీరు రెగ్యులేటరీ అథారిటీని పెడతామని అంటుంది వాస్తవం కాదా? మీరు అర్బన్ ల్యాండ్ సీలింగ్‌ను ఎత్తివేయాలనే ఆలోచన వాస్తవం కాదా?

( అంతరాయం )

సార్, ఒక్క సూచన. 634వ జీవోకు సంబంధించి మేము ప్రభుత్వాన్ని స్పెసిఫిక్‌గా కోరుతుంది ఏమంటే మీకు మునిసిపాలిటీలలో దాదాపుగా వెయ్యి కోట్ల బకాయిలు వున్నాయి. ప్రాపర్టీ ట్యాక్స్ సార్. వేరే బకాయిల సంగతి నేను పోవడం లేదు. స్టాంప్ డ్యూటీ గాని, రిజిస్ట్రేషన్ ఛార్జ్‌స్ గాని, అడ్వర్టయిజ్‌మెంట్ ఛార్జ్‌స్ గాని అవి కాకుండా ఆస్తి పన్ను రూపంలో సుమారుగా వెయ్యి కోట్ల రూపాయలు బకాయి వుంది. అది రిలీజ్ చేయండి ముందు. అది రిలీజ్ చేస్తారా, లేదా అనేది నెంబర్ 1 సార్. నెంబర్ 2 సార్ 638 జీవోలో స్లమ్స్‌లో వుండే వారిని మేము డిస్టర్బ్ చేయడం లేదని అంటున్నారు. నేను కర్నూలు నగరానికి సంబంధించి చెబుతున్నాను. అక్కడ వుండే వారిని మీరు లెక్కలోనికి తీసుకోవడం లేదు. అనాథల సంగతి కూడా. కె.సి. కెనాల్ పొడవునా వేలాది మంది కాపరాలు వుంటున్నారు. అనాథల స్లమ్ కాబట్టి వాళ్లను లెక్కలోనికి తీసుకోవడం లేదు. దయచేసి మీ మాట మీద కట్టుబడి వుండి ఆ రకంగా గౌరవ ముఖ్యమంత్రి గారు అక్కడ వుండే వారందరికీ అక్కడే కట్టిస్తామని హామీ ఇస్తారా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు గఫూర్ గారు చెప్పింది.....

( అంతరాయం )

శ్రీ డి. నరేంద్ర కుమార్ : వాస్తవాలు చెప్పడం లేదు.

శ్రీ కోనేరు రంగారావు : నేను వాస్తవాలే చెప్పాను. ప్రపంచ బ్యాంకు నిధులు కావాలని అప్లికేషన్ పెడతాము. అసలు రాకుండానే షరతులు ఎక్కడ వుంటాయి. వారి షరతులూ లేవు, ఆ డబ్బు మేము తీసుకోలేదు. వారు మాకు ఇవ్వను కూడా లేదు. రెండవది గఫూర్ గారు చెబుతున్నారు వెయ్యి శాతం పెంచి రెండు వేలు పెంచారని చెబుతున్నారని. అది నూటికి నూరు పాళ్లూ అవాస్తవం. నిజానికి పెంచినది స్పెసిఫిక్‌గా వుంటే మేము ఇమ్మెడియట్‌గా వాళ్ల పైన యాక్షన్ తీసుకుంటాము. అందుచేత స్లమ్స్‌లో వుండే వారికి పట్టా భూములు వుంటే తప్పకుండా అక్కడి వారికి ఇళ్లు కడతాము గాని, అవి చాలకపోతే బయట సర్వే చేసి మిగతా వారికి కడతామని చెబుతున్నాము. దీనిని అవాస్తం అని, అదని, ఇదని అనడం న్యాయం కాదుకదా. వాస్తవంగా వారు వెయ్యి కోట్ల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఇవి మా ప్రభుత్వానివి కావు. సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించినటువంటి భవనాల మీద వేసినటువంటిపన్నులు కట్టాలి. అవి కట్టడానికి కొంత ఎగ్జెంప్షన్ వుంది.

సెంట్రల్ గవర్నమెంట్‌ని మేము వసూలు చేయడానికి చట్ట ప్రకారం అవకాశం లేదు. దానిని ఏదైనా రిలాక్స్ చేస్తే ఆ పన్నులు వసూలు చేస్తాము. అందుచేత ఏమంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్లు చూసుకోవాలి. ఇవన్నీ కూడా వాస్తవం కాదు.

( శ్రీ యం.ఏ. గఫూర్ నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః గఫూర్ సార్, మీరు వెయ్యి శాతం ట్యాక్స్ పెంచారని అన్నారు. Minister is denying it. ''అటువంటిది ఏమీ లేదు. స్పెసిఫిక్‌గా వుంటే నా నోటీసుకు తీసుకురండి, యాక్షన్ తీసుకుంటాము'' అని అన్నారు. The Government replied that there is no such increase in tax as pointed out by you. అటువంటి ఇన్‌స్టాన్‌సెస్ వుంటే, స్పెసిఫిక్‌గా మీ నోటీసులో వుంటే తీసుకురండి, యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నారు.

ఉ.9.20

శ్రీ ఎం.ఎ. గఫూర్: సార్, మంత్రి గారు వినడం లేదు. మీరైనా వినాలి. టెంపరరీగా జీవోను అబయెన్స్‌లో పెట్టారు అది వాస్తవమే. రెండువేల శాతం పెంచుతూ నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రెస్ ద్వారా వచ్చింది. గొడవ చేసిన తరువాత అబయెన్స్‌లో పెట్టారు అది రద్దు చేస్తారా? సెంట్రల్ గవర్నమెంట్ బిల్డింగ్స్ అంటున్నారు. స్టేట్ గవర్నమెంట్ బిల్డింగ్స్‌కి సంబంధించి ప్రాపర్టీ టాక్స్‌లో వెయ్యి కోట్ల రూపాయలు బకాయి ఉందని ఆరోపిస్తున్నాను. పోనీ ఎన్ని కోట్ల రూపాయలు ఉందో చెప్పమనండి.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, మేము ప్రాపర్టీ ట్యాక్స్, కమర్షియల్ ట్యాక్స్ రెండూ కలిపి అసెస్ చేస్తున్నాము. నివాసయోగ్యమైన వారి పైన నయాపైసా కూడా ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చెయ్యడం లేదు. వేసినా కూడా వసూలు చెయ్యము. దానికి సంబంధించి జీవో కూడా ఇష్యూ చెయ్యడం జరిగింది. వెయ్యి శాతం అని వారన్నారు. ఏదైనా అలాంటి కేసులుంటే తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. అలాంటి పన్నులు వేసిన మున్సిపాలిటీలుంటే స్పెసిఫిక్‌గా చెప్పమనండి. We will ask the municipal officers to submit the record. అంతేకాని vague గా మాట్లాడి నిందలు వెయ్యడం మంచిది కాదు. 2002లో వేసినటువంటి పన్నుల జీవోను తీసివేశాము. మళ్లీ 771 జీవో వచ్చింది. మేము పెంచలేదు. ప్రాపర్టీ ట్యాక్స్ గురించి సి.యం గారి దగ్గరకు వచ్చింది. అది ఆపేశారు. అయిదు సంవత్సరాలకు ఒకసారి పన్ను విధించాలని చట్టంలో ఉంది. ఆ అయిదు సంవత్సరాలు అయిపోయింది కనుక మేము అసెస్ చేసి పన్నులు వెయ్యాలి కనుక చేస్తున్నాము. అయిదు సంవత్సరాలకు ఒకసారి చెయ్యకపోతే చట్టం ఒప్పుకోదు. ప్రాపర్టీ ట్యాక్స్ ఉండదు, కమర్షియల్ ట్యాక్స్ మాత్రమే వసూలు చేస్తామని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. ఏదైనా ఉంటే స్పెసిఫిక్‌గా చెప్పమనండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారు ప్రపంచ బ్యాంక్ దాడికి తట్టుకోలేకపోతున్నారు. వ్యాపారస్తుల మీద పన్నులు వేసాము, అది వాస్తవం అంటున్నారు. పన్ను వేస్తే వాళ్ల జేబులో నుండి కడతారా? మనకు ఇవ్వవలసిన దాని గురించి కేంద్రప్రభుత్వాన్ని అడగము, మనము ఇవ్వవలసింది ఇవ్వము. ప్రజల కోసం ఉన్న ప్రభుత్వంగా మేము అడుగుతున్నాము. అయినా, ప్రభుత్వం వినడం లేదు. 12 వందల కోట్ల రూపాయల అప్పుకు దరఖాస్తు పెట్టిన మాట నిజమే అంటున్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ పెంచుతున్నారు. ప్రతి మున్సిపాలిటీని ప్రైవేటైజ్ చేసే ఆలోచనలో ఉన్నారు. విజయవాడ, కడపలో మేయర్స్ ఆందోళన చేస్తున్నారు.

నేను స్పెసిఫిక్‌గా చెప్పినా మంత్రి గారు వినడం లేదు. అప్పుకోసం వెళ్లిన మాట నిజమే అంటున్నారు. అరకేజీ మటన్ కోసం పెద్ద ఆంబోతును కోసే విధంగా తయారవుతుంది. ఇంతకంటే ప్రజావ్యతిరేకమైన చర్య ఇంకొకటి లేదు. 1982లో నే స్లమ్ ఏరియాస్‌లో ఉన్నటువంటి వారిని రెగ్యులరైజ్ చెయ్యమని జీవో ఇచ్చారు. వారిని దూరంగా పాడేసి మీ పని మీరు చేసుకోండి అంటే ఇందిరమ్మ రాజ్యం ఎట్లా అవుతుంది? రెగ్యులరైజ్ చెయ్యమన్నా చెయ్యడం లేదు. ఏరు దాటించిన తరువాత బోడి మల్లయ్య అన్నట్లు ఉంది. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు వ్యతిరేకంగా, ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గుతున్నారు. ఈ ప్రభుత్వ విధానానికి నిరసనగా, పట్టణ ప్రాంత ప్రజల మీద వేసినటువంటి పన్నులకు నిరసనగా సి.పి.ఐ(యం) పార్టీని వాకవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ(యం) పార్టీ సభ్యులు సభ నుండి వాకవుట్ చేశారు )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, పట్టణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు పెంచకుండా, పేద వర్గాలకు ఇచ్చే స్కీమ్స్‌ను రద్దు చేసి, ఏ మాత్రం మౌలిక సదుపాయాలు పెంచకుండా ఈ ప్రభుత్వం మొండి వైఖరితో వ్యవహరిస్తుంది. పన్నులను విపరీతంగా పెంచుతున్నారు. పెంచిన పన్నులకు సంబంధించిన జీవోను రద్దు చెయ్యమంటే అబయెన్స్‌లో పెట్టారు. ప్రభుత్వం ఈ జీవోను రద్దు చేసి, మున్సిపాలిటీలకు ఇవ్వవలసిన డబ్బులను, ప్రభుత్వ పరంగా రావలసిన డబ్బును వారికి సక్రమంగా ఇచ్చి, మౌలిక సదుపాయాలను పెంచాలని చెప్పినా ఈ ప్రభుత్వం వినిపించుకోవడం లేదు, జీవోను రద్దు చేయని కారణంగా, మౌలిక సదుపాయాలను పెంచకపోవడానికి ఏ మాత్రం ప్రయత్నం చెయ్యనందుకు నిరసన తెలుపుతున్నాము.

శ్రీ చాడా వెంకట్‌రెడ్డి : అధ్యక్షా, స్థానిక సంస్థలకు రాజ్యాంగ బద్ధంగా ఏవైతే అధికారాలు ఉన్నాయో, అవి వారికి ఇచ్చి ఉంటే వాళ్లు స్వయంగా పరిపాలన చేసుకునేవారు. అధికారాలు ఇవ్వనందు వల్ల స్వయం పరిపాలన చెయ్యలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. అలాగే 634 జీవో జారీ చేసి ఒకేసారి, వెయ్యి శాతం, రెండు వేల శాతం పెనుభారం మోపారు. ఆ జీవోను అబయెన్స్‌లో పెట్టారు. దానిని రద్దు చేస్తామనే మాట మీ ద్వారా మంత్రి గారిని ఎంత అడిగినా వారి నుండి సరైన సమాధానం రాలేదు. 638 జీవోకు సంబంధించి స్లమ్ ఏరియాస్‌లో కూడా వీళ్లందరినీ అక్కడే ఉంచుతామని చెబుతున్నప్పటికీ, అమలులో మాత్రం నిర్లక్ష్యం జరుగుతుంది. రెగ్యులరైజ్ చెయ్యడం లేదు ఈ ప్రభుత్వం. అందుకు నిరసనగా సి.పి.ఐ పార్టీ నిరసన తెలుపుతున్నాము.

SRI AKBARUDDIN OWAISI (Chandrayangutta) : Hon'ble Speaker Sir, on behalf of my party I would like to protest on the enhancement of taxes in all the municipalities. Sir, in this question they have given reference to two G.Os. I would like to remind this House that in the last session also I had mentioned about the G.O.No.738, issued in June, 2006, which clearly says that all the property taxes have been enhanced. The reason for me to protest here is that it has become a habit for the Government to enhance the taxes frequently. They say something out and they say some other thing in the House. I would like to recall and remind the Hon'ble Minister that when the Government had completed three years of rule, they celebrated the completion of three years. The Hon'ble Chief Minister gave a statement in public stating that no new taxes would be levied and no property tax would be enhanced. After giving the said promise to the people the taxes have been increased. If the Hon'ble Minister says 'no', I will give the copy of the G.O. You can yourself see and say what I am saying is right or wrong. G.O.No.738 clearly says that all the property taxes have been increased. It is said that the G.O. for property tax for residential areas was kept in abeyance.

Please do not keep it in abeyance. I request the Government to please withdraw the G.O., and the taxes, which have been enhanced should be taken back immediately. But the Government has not accepted this demand, for which I lodge strong protest on behalf of my party. Further, the Government has come on record that houses will be constructed in the slum areas of Old City but the Government has not taken it up so far. On this also, I want to register strong protest on behalf of my party.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాదు) : అధ్యక్షా, ప్రభుత్వం ఆస్థి పన్ను పెంచాలని నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్రంలో మున్సిపల్ ఛైర్మన్‌లు అందరూ వచ్చి ముఖ్యమంత్రిని కలిసి విన్నవించిన తరువాత ముఖ్యమంత్రిగారు జీవోను పెండింగ్‌లో పెట్టమని చెప్పారు. అప్పుడు జీవోను అబేయన్స్‌లో పెట్టారు. కాని దానిని విత్‌డ్రా చేయాలని మేం డిమాండ్ చేస్తున్నాము. ప్రభుత్వం ఈ విషయంలో మొండిగా వ్యవహరిస్తున్నది. ప్రభుత్వం ఈ విషయంలో శ్రీరంగ నీతులు చెబుతున్నది. అధికారంలోకి రాకముందు చెప్పి, అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం ప్రజలపై ఎక్కువ పన్నుల భారం వేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆస్తి పన్ను పెంచుతూ విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వులను ఉపసంహరించుకోమని కోరుతుంటే ఉపసంహరించడంలేదు. మురికివాడల్లో ఉన్న నిరుపేదలకు ఇండ్లు కట్టించమంటే కట్టించకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరపున సీరియస్‌గా ప్రొటెస్ట్ చేస్తున్నాం.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు విడుదలచేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ రకమైన ఉత్తర్వులు తీసుకవచ్చే ముందు కనీసం శాసన సభాపక్ష నాయకులతో గానీ, ప్రధాన ప్రతిపక్ష నాయకులతో కలసి కూర్చొని చర్చించాల్సిన అవసముంది. కానీ ఈ ఉత్తర్వులను ఏకపక్షంగా తీసుకొచ్చారు. మునిసిపల్ ఛైర్మన్‌లను, కమీషనర్లను పెంచిన ఉత్తర్వులకు అనుగుణంగా ఆస్తి పన్ను వసూలు చేయమని ఆఅదేశాలిచ్చారు. దానితో ప్రజలలో పెద్ద ఎత్తున నిరసన రావడంతో అబేయన్స్‌లో పెట్టారు. మున్సిపాలిటీల్లో ఎన్నో విధాలుగా ఆదాయం వచ్చే మార్గాలు, అవకాశాలున్నాయి. రెగ్యులరైజేషన్ లాంటి వాటిని చేపట్టినచో వందల, వేల కోట్ల రూపాయలు గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్‌కు వచ్చే అవకాశాలున్నాయి. వాటినన్నింటినీ వదలివేసి, ఆ దిశలో ప్రభుత్వం ప్రయత్నాలు చేయకుండా అన్ని పక్షాలతో చర్చించకుండా ఏకపక్షంగా జీవోలను విడుదలచేసి ప్రజలపైన అదనపు భారం మోపడానికి ప్రయత్నం చేస్తున్నారు. కావున ప్రభుత్వం ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున తెలుపుతూ, ఈ విషయంలో పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య ( ఎల్లందు): అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో అవాస్తవం ఉందని తోటి గౌరవసభ్యులు అంటున్నారు. నేను కూడా అంటున్నాను. ఇప్పటికే పెంచిన ఛార్జీలు నా నియోజకవర్గంలోని ఇల్లెందు మున్సిపాలిటీలో అమలుచేస్తున్నాను. మున్సిపాలిటీలోని ప్రజలు నా వద్దకు వచ్చి వినతిపత్రాలు ఇచ్చి ఉత్తర్వులు ఆపు చేయించండని, అబేయన్స్‌లో పెట్టించండని కోరడం జరిగింది. ఇల్లెందులో పెంచిన ఆస్తిపన్ను ప్రకారం ఆస్తి పన్ను వసూలు చేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజల్లో పెద్ద ఎత్తున ఆందోళన ఉన్న కార్యక్రమాన్ని అనగా జీవోను ఉపసంహరించుకోమని

కోరుతుంటే ప్రభుత్వం ఎందుకింత మొండిగా వ్యవహరిస్తుందో నాకు అర్థం కావడంలేదు. ఇప్పటికైనా ఆ జీవోను విత్‌డ్రా చేసుకోమని నేను మరోసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అధ్యక్షా, అందరూ కూడా ముఖ్యమంత్రిగారు జీవో అమలును నిలిపివేశారని అంటున్నారు. నిలుపుదలచేసినది కమర్షియల్ ట్యాక్స్ కాదు. ఆస్తి పన్ను విషయంలో అదనపు భారం వేయకుండా ఆపుచేయాలని మున్సిపల్ ఛైర్మన్‌ల ఛాంబర్ రిప్రజెంట్ చేస్తే ముఖ్యమంత్రిగారు ఆలోచించి ఆస్తిపన్ను వేయడానికి వీలు లేకుండా వారు అంగీకరించారు. ఆ విషయమై మాకు కూడా ఆదేశాలిచ్చారు. అయితే ఇప్పుడు చర్చిస్తున్నట్లు పన్ను వేసింది ప్రజలపైన కాదు. నాన్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ మీద, బిల్డింగ్‌లమీద పన్నులు వేస్తున్నామన్నది గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. గౌరవసభ్యులు శ్రీ దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ రూపాయి ఖర్చు పెట్టకుండా ఈ విధంగా పన్నులు వేయడం ఏమిటని అడిగారు.

గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పోరేషన్‌లోని ఎల్బీ నగర్ లో 1799 పనులకు 124 కోట్ల రూపాయలు విడుదల చేయడంతో పనులు జరుగుతున్నాయి. సర్కిల్ నంబరు మూడులోని ఉప్పల్‌కలాన్‌లో 374 పనులకు గాను 24 కోట్ల రూపాయలు విడుదల చేయడంతో పనులు జరుగుతున్నాయి. కాప్రాలో 635 పనులు 31 కోట్ల రూపాయలతో జరుగుతున్నాయి. కుత్బుల్లాపూర్ లో 322 పనులకు గాను 25 కోట్ల రూపాయలు విడుదల చేయడంతో పనులు జరుగుతున్నాయి. గౌరవసభ్యులు చెబుతున్నట్లు పనులు చేయకుండా పన్నులు చేయడంలేదు. పనులు ముమ్మరంగా జరుగుతున్నాను. నోముల నర్సింహ్మయ్యగారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం అన్నారు. అవును, నూటికి నూరు పాళ్లు మాది ఇందిరమ్మ రాజ్యమే. మునుపెన్నడూ లేనటువంటి, ఇంతకు ముందువారు చేయలేనటువంటి అనేకమైన బహుళార్థసాధక ప్రయోజనాలు కలిగించే కార్యక్రమాలు, పేద ప్రజలందరికీ ముఖ్యంగా కిందిస్థాయి వర్గాలవారికి ప్రయోజనం కలిగించే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆ విషయాలను వారు గుర్తిస్తే మంచిది. దేవేందర్‌గౌడ్‌గారి నియోజకవర్గంలో ఏమి పనులు జరుగుతున్నాయో వారిని చెప్పమనండి.

ఇందిరమ్మ కార్యక్రమంలో భాగంగా వారి నియోజకవర్గంలో కూడా పనులు జరుగుతున్నాయా? లేదా? అనేకమైన పథకాలు అమలుజరుగుతున్నాయి. ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తున్నాం. మైక్రో ఫైనాన్స్ ద్వారా స్వయం సహాయక బృందాలకు పావలా వడ్డీకి రుణాలిస్తున్నాం. ఇటువంటి కార్యక్రమాలు భారతదేశంలో ఎప్పుడూ, ఎక్కడా జరగనటువంటివి మేం ఈ రాష్ట్రంలో అమలుచేస్తున్నాం.

(అంతరాయం)

సందర్భం కాకపోయినా కిషన్‌రెడ్డిగారికి ఒక విషయం గుర్తుచేస్తున్నాను. మేం రైతులకు ఉచిత విద్యుత్ అంటే వారు నవ్వారు. రైతుల విద్యుత్ బకాయిలు పన్నెండు వందల కోట్ల రూపాయలు మాఫీ చేస్తాము అంటే నవ్వారు. పేద ప్రజలకు పావలా వడ్డీకి రుణాలంటే నవ్వారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తున్నామంటే నవ్వారు. ఇది నవ్వులాట కాదు. సీరియస్‌గా తీసుకోండి. కళ్లు మూసుకొని ఏదో ఒక విధంగా ఆలోచన చేస్తే కాదు. ఈ రాష్ట్రం భారతదేశంలో ఆదర్శ రాష్ట్రంగా ఉంది. ఎక్కడా జరగనటువంటి మహోన్నత కార్యక్రమాలు పేదల సంక్షేమానికి, వారి భవిష్యత్తుకు అమలవుతున్నాయి. రైతులు, రైతు కూలీల సంక్షేమానికి పనులు జరుగుతున్నాయి. ఇది ఎవరూ కాదనలేని సత్యం . దీనిమీద బురదజల్లి, దుమారం లేపి, ప్రచారం చేసి లబ్ధి

పొందాలనే ప్రయత్నం చేస్తే దానివల్ల జరిగేదేమీ ఉండదని మనవి చేస్తున్నాను. పేద ప్రజలపైన ఒక్క పైసా కూడా భారం మోపమని, అది పూర్తిగా కమర్షియల్ కాంప్లెక్స్‌ల మీద పన్ను పెంచితే ఇన్‌డైరక్ట్‌గా ప్రజలే చెల్లించాలి కదా అంటే పన్నులు వేయకుండా ప్రభుత్వాలు నడుస్తాయా? ఆ విషయం వారిని చెప్పమనండి ఏ పద్ధతిలో పన్నులు వేయాలో? మున్సిపాలిటీలకు స్తోమతు ఉండాలంటే ఆదాయం కావాలి. అతి దారుణంగా పన్నులు వేస్తే చూస్తూ ఊరుకోం . కమర్షియల్ కాంప్లెక్స్‌లమీద పన్ను పెంచితే ఇన్‌డైరక్ట్‌గా ప్రజలపై భారం పడుతుందంటున్నారు. ఆ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆయన ధ్యేయం, ఆశయం ఈ రాష్ట్రాన్ని భారతదేశంలో ఉన్నతమైన రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే వారు నిర్విరామంగా, అవిశ్రాంతిగా పని చేస్తున్నారు. ఇది ఎవరూ కాదనలేని సత్యం .

## జి.హెచ్.ఎం.సి. పరిధిలో పార్కింగ్ కేంద్రాల నిర్మాణం

ప్రశ్న నెం . 34 (8423)

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి, (మలక్‌పేట) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదులోని పలు రద్దీ కూడళ్లలో యజమానులు వాహనాలను పార్కు చేస్తున్నందున అధిక ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలో, అలాగే సైబరాబాద్ పరిధిలో పార్కింగ్ సెంటర్లను నిర్మించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, జిహెచ్ఎంసి సైబరాబాద్ పరిధిలో నిర్మిస్తున్న అట్టి పార్కింగ్ సెంటర్ల సంఖ్య ఎంత;

ఈ) అబిడ్స్‌లొని పార్కింగ్ సెంటర్ పూర్తి స్థాయి నిర్వహణలో లేదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఉ) అయితే, ఈ విషయరలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ) అవునండీ.

ఆ) అవునుండీ.

ఇ) గ్రేటర్ హైదరాబాద్ మునిసిపలు కార్పొరేషన్ పరిధిలో పార్కింగ్ కాంప్లెక్సులను నిర్మించడానికి 11 పార్కింగ్ ప్రదేశాలను గుర్తించడమయింది. మరో 20 ప్రదేశాలను గుర్తించి, సాధ్యాసాధ్యత నివేదికకోసం పోలీసు అధికారులకు పంపడమయింది. ఇది ప్రాసెస్‌లో వుంది. సైబరాబాద్ పరిధిలో ఆటోమేటిక్ పార్కింగ్ సిస్టంకోసం 45 ప్రదేశాలను ప్రతిపాదించడమైంది.

ఈ) లేదండీ. జిహెచ్ఎంసి, అబిడ్స్ మున్సిపలు కాంప్లెక్స్ వద్ద అంటే సెల్లార్, 1,2,3వ అంతస్తులలో పార్కింగ్ సెంటర్‌ను కలిగివుంది. ఇది పార్కింగ్ ప్రదేశాన్ని సమకూర్చుతూ వాహన యజమానుల అవసరాలను తీరుస్తుంది. అంతేకాకుండా, దీనికి అదనంగా, పార్కింగ్ ఫీజును వసూలు చేయడానికి మొబైల్ రీడర్ మిషన్ల ద్వారా జీఎస్ఎం టెక్నాలజీ సౌకర్యంతో ఎఫ్.డి.ఖాన్ రోడ్ నుండి మీనా బజార్‌వరకు అంటే దాదాపుగా 3 పార్కింగ్ ప్రదేశాల వర్తింపుతో రోడ్ సైడ్ పార్కింగ్ లాట్లను జిహెచ్ఎంసి కలిగివుంది. ఇది వాహన యజమానులు, వారి వాహనాలను అట్టి రద్దీ సెంటర్ రోడ్‌లో పార్కు చేయడానికి కూడా దోహదపడుతుంది.

ఉ)	అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్ దాని గరిష్ట స్థాయి వరకు చక్కగా పనిచేస్తున్నది. అబిడ్స్ సెంటర్‌లో రోడ్ మార్జిన్‌లో గల 3 పార్కింగ్ ప్రదేశాలు కూడా వ్యాపార రద్దీ సమయాలలో వాటి గరిష్ట సామర్థ్యమేరకు వాహనాలతో నిండి ఉంటున్నాయి. పోలీసు అధికారులు జరిమానాను విధించడానికి అవకాశం వున్న 'నో పార్కింగ్ జోన్'లో ఎట్టి వాహనాలను పార్కు చేయడంలేదు.

ఉ.9.40

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు వివరణ చాలా బాగా ఇచ్చారు. కానీ ప్రస్తుతం మీరు అంతా ప్రత్యక్షంగా చూస్తున్నారు. హైదరాబాదు నగరములో ఏ మూలకు వెళ్లినా హైదరాబాదు లో గానీ సైబరాబాదు లోగానీ ఎక్కడకు వెళ్లినా అసలు కదలలేని పరిస్థితి ఉంది. దానికి ఒకవైపు మునిసిపల్ శాఖ మరొక వైపు పోలీసు శాఖ రెండు కలిసి సమన్వయంతో వ్యవహరించి ఏదైనా చర్య తీసుకుంటే తప్ప సమస్య పరిష్కారం కాదు. అసలు మంత్రి గారి డిపార్టుమెంటులోనే ఈ పార్కింగ్‌కు సంబంధించి టౌను ప్లానింగులో గానీ, పార్కింగుకు సంబంధించి హెల్తు డిపార్టుమెంటులో గానీ కోఆర్డినేషను లేదు. మొదలే రోడ్లు సన్నగా ఉన్నాయి. రోడ్లు తక్కువ ఉన్నాయి. రద్దీగా ఉన్నాయి. కొత్త కొత్త మాల్స్ గానీ షాపింగులు గానీ వస్తే వాళ్లకు అసలు ఎంత పార్కింగు ఉండాలి అనే నిబంధన కూడా వీళ్లు పాటించలేని పరిస్థితి ఈ రోజు మునిసిపల్ శాఖలో ఉంది అనే విషయంలో ఏ మాత్రం అనుమానం లేదు. మీరొకటి ఆలోచించండి అధ్యక్షా, ఈ రోజు మునిసిపల్ శాఖలో ఉన్న ఇబ్బందుల వల్ల ప్రజల నెత్తి మీద రుద్దుతున్నారు అనే విషయం మనము అర్థం చేసుకోవాలి. ఇది పూర్తిగా అధికార్ల యొక్క నిర్లక్ష ధోరణి మరియు వారి సమన్వయ లోపం వల్ల ఇదంతా జరుగుతుంది అనడంలో ఏ మాత్రం అనుమానం లేదని మీ ద్వారా మంత్రిగారికి తెలియపరుస్తున్నాను. ఇప్పటికి ఎన్ని సార్లు హైదరబాదులో ఉన్న ఈ ట్రాఫిక్ సమస్య మీద చెప్పినది వినకుండా ఇంకా రాబోయే రోజుల కోసం ప్రభుత్వం ప్రణాళిక సిద్ధము చేసామని చెబుతున్నారు. ఆ ప్రణాళిక ఎలా జరుగుతుందో కూడా దాని మీద పకడ్బందీ వ్యూహం కూడా లేదని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అందుకే ఈ రోజు హైదరాబాదులో ఉన్న షాపింగు మాల్స్, బిజినెస్ సెంటర్లు ఏవి అయితే ఉన్నాయో వాటికి పకడ్బందీగా, పేపరు మీద బ్రహ్మాండముగా ఇస్తున్నారు. అధ్యక్షా మీరు కుడా ట్రాఫిక్ లో ఇరుక్కుపోతున్నారు, మీ ద్వారా మంత్రిగారిని అడిగేది ఏమిటంటే పేపరు మీద ఇచ్చిన ట్రాఫిక్ నిబంధనలు ఏవి ఉన్నాయే అక్కడ సైటులో అమలు కావడము లేదు. దానికి కారకులు ఎవరు? మంత్రిగారు దాని మీద ఏమి చర్య తీసుకుంటున్నారు? పేపరు మీద ఉన్న నిబంధనలు ఒకటి జరుగుతున్నది ఒకటి. దాని మీద రివ్యూ చేసి ప్రభుత్వం ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. పార్కింగు స్థలాలు పూర్తిగా వ్యాపార కేంద్రాలుగా మారినాయి. దానికి కారణం ఎవరు? కారకుల మీద ప్రభుత్వం చర్య ఏమి తీసుకుంది అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఒక వేళ ప్రభుత్వం వీటి మీద చర్య తీసుకోకుండా కేవలం పేపరు మీద ఉన్నది చాలా బ్రహ్మాండంగా ఉంది అనుకొని ఫీల్డులో ఏమి జరుగుతున్నది అర్థం చేసుకోకపోతే హైదరాబాదు లో నడవడానికి వీలు లేని పరిస్థితి దాపురిస్తుందని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి గారు చెప్పినట్లుగా ట్రాఫిక్ ఇబ్బందులు ఈ మహా నగరంలో ఉన్నమాట వాస్తవం. దాన్ని గుర్తించి ఇంకా కొత్తగా కొన్ని పార్కింగు సెంటర్లు, బహుళ అంతస్తుల్లో కూడా ఏర్పాటు చేయాలనే ఒక నూతన విధానం కొన్ని చోట్ల ఉంది. ఇంకా కొన్ని చోట్ల ఏర్పాటు చేస్తాము. కోఆర్డినేషను అన్నారు. కోఆర్డినేషను కోసం ఒక కమిటీని కూడా వేయడం జరిగింది. పోలీసు, ట్రాన్సుపోర్టు, రైల్వే , అర్బను డెవలప్‌మెంటు మొదలైన శాఖల నుండి సభ్యులతో కమిటీని వేయడం

జరిగింది. కోఆర్డినేషన్‌లో కొంత లోపం జరిగి వుండి వుండవచ్చు వారి ఆవేదనను మేము గుర్తించాము. తప్పకుండా ఈ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఈ ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేపడుతుంది. పార్కింగు సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాము. ప్లాంట్లు తయారు చేస్తున్నాము. వాటి పర్మిషన్ పొందడానికి ప్రయత్నం చేస్తున్నాము. కావలసిన నిధులు కూడా ఉన్నాయి. తప్పకుండా ట్రాఫిక్ సమస్య తగ్గించటానికి తొందరలో ప్రభుత్వ అనుమతితో చర్యలు తీసుకొంటాము. అట్లాగే కొన్ని వ్యాపార సంస్థల ద్వారా ట్రాఫిక్ జాము అవుతోంది. పర్మిషను లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా జరిగి వుంటే వారి మీద కూడా చర్యలు తీసుకుంటున్నాము. సెల్లార్లు ఉన్నచోట పార్కింగ్ కి కాకుండా వేరే విధంగా వాడుకోకుండా దాని మీద కూడా చర్యలు తీసుకొన్నాము. పార్కింగు సమస్యను తొలగించటానికి చాలా చర్యలు తీసుకొన్నాము.

MR.SPEAKER : After 9.30 a.m., I will allow only single supplimentaries. Now Minister for Forest & Environment.

## బాలానగర్ వద్ద గల జీడిమెట్ల నాలా కాలుష్యం

ప్రశ్న నెం. 35 (8267 )

శ్రీ గుమ్మడి నర్సయ్య – గౌరవనీయులైన అడవులు, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయ చేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) బాలా నగర్ ప్రాంతాల గుండా వెళ్లిన జీడిమెట్ల నాలా బాగా కాలుష్యమై, సామాజిక, గృహ బోరు బావుల నీటిని చాలా ప్రబవితిం చేస్తున్న విషయం వాస్తవమేనా ?

(ఆ) బేస్ క్యాషన్స్, మొబైల్ యానియన్స్, యాక్టీవ్ ఎసిడిటి, బఫరింగ్ కెపాసిటీ మొదలయిన వాటి గురించి వివరాలు ప్రభుత్వం వద్ద వున్నాయా ?

( ఇ) అయితే, నాలా జలాలు కలుషితం కాకుండా నివారించేందుకు ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలేమిటి ?

**అడవులు, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ యస్. విజయరామరాజు )ః**

(అ) అవునండి. అప్‌స్ట్రీమ్ రెసిడెన్షియల్ కాలనీల నుండి శుద్ధి చేయని గృహ మురుగు నీరు, చెత్త నీటిని వదలడం వల్ల, ఉమ్మడి వ్యర్థ పదార్థాల శుద్ధి ప్లాంటు నుండి కె అండ్ ఎస్ డూప్లికేటు మెయిన్ ద్వారా అంబర్‌పేట సీవేజ్ ట్రీట్మెంటు ప్లాంటు (ఎస్‌టిపి) కి శుద్ధి చేసిన వ్యర్థపదార్థాలను విడుదల చేయడానికి హైదరాబాదు మెట్రో వాటర్ సప్లై అండ్ సివిరేజ్ బోర్డు (హెచ్.ఎమ్.డబ్ల్యు.ఎస్.అండ్.ఎస్.బి) వేసిన కన్వేయన్స్ పైపు లైను నుండి వ్యర్థ పదార్థాలు లీక్ అవడం వల్ల జీడిమెట్ల నాలా కలుషితమయింది. అప్‌స్ట్రీమ్ రెసిడెన్షియల్ కాలనీల నుండి మురుగు నీరు నిరంతరం ప్రవహిస్తున్నందువల్ల, అంతేగాక 1989 సంవత్సరంలో ఉమ్మడి, వ్యర్థ పదార్థాల శుద్ధి ప్లాంటు (సిఇటిపి) ప్రారంభం కావడానికి పూర్వం పారిశ్రామిక వ్యర్థపదార్థాలను ఓపెన్ నాలాల్లోకి లోగడ వదలడం మూలంగా నాలాకు సమీపంలో వున్న కొన్ని ప్రదేశాలలో భూగర్భ జలాలు కలుషితమయ్యాయి.

(ఆ) అవునండి. జీడిమెట్ల నాలాకు, వివిధ ప్రదేశాలలో భూగర్భ జలాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వివరాలు లభ్యంగా వున్నాయి.

(ఇ) నాలా కలుషితం కాకుండా నివారించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈ క్రింది చర్యలను తీసుకొంటున్నాయిః-

(1) జీడిమెట్ల ఐడిఎ లోని పారిశ్రామిక వ్యర్థ పదార్థాలను సేకరించి, శుద్ధి చేయడానికి 1989 సంవత్సరంలో మెసర్స్ జీడిమెట్ల ఎఫ్లుయంట్ ట్రీట్మెంటు లిమిటెడు (జె ఇ టి ఎల్) అను పేరుతో ఒక ఉమ్మడి వ్యర్థ పదార్థాల శుద్ధి ప్లాంటును ఏర్పాటు చేయడమయింది.

(2) కలుషితమైన నీరు భూగర్భ జలాలలోకి ఇంకి పోకుండా నివారించేందుకు గాను, శుద్ధి చేసిన జీడిమెట్ల వ్యర్థ పదార్థాలను బాలానగర్‌వద్ద డూప్లికేటు కె అండఅ ఎస్ మెయిన్ సివర్‌లోకి వదిలేందు కోసం హైదరాబాదు మెట్రోవాటర్ సప్లై అండ్ సివిరేజ్ బోర్డు (హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.బి) ఒక కన్వేయన్స్ పైపులైనును వేసింది.

(3) నాలాల్లోకి వ్యర్థ పదార్థాలను అక్రమంగా డంప్ చేయడాన్ని నిరోధించడానికి వ్యర్థపదార్థాల ట్యాంకర్ల కదలికలపై నిఘా వుంచవలసిందని, అక్రమంగా తీసుకెళ్తున్న వ్యర్థ పదార్థాల ట్యాంకర్లను జప్తు చేయవలసిందని హైదరాబాదు, రంగారెడ్డి, మెదక్ జిల్లాల కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు, ప్రాంతీయ రవాణా అధికార్లను ఆదేశిస్తూ ప్రభుత్వం ఆర్.టి.నెం. 286 జి.ఓ. ను జారీ చేసింది.

(4) ఎ.పి.పి.సి.బి, స్థానిక పారిశ్రామిక మునిసిపాలటీ సహకారంతో, ఇతర ప్రాంతాల నుండి వ్యర్థ పదార్థాల ట్యాంకర్లను అక్రమంగా తరలించడాన్ని నిరోధించేందుకోసం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని వివిధ ఎంట్రీ పాయింట్ల వద్ద 14 గేట్లను ఏర్పాటు చేసింది.
ఉ9.50

5. నాలాల్లోకి వ్యర్థ పదార్థాలను అక్రమంగా వదలడాన్ని నిరోధించేందుకోసం ఎపిపిసిబి నైట్ పెట్రోలింగ్‌ను చేపట్టింది.

6. 2007, మే నుండి జూలై వరకు గల కాలంలో జీడిమెట్ల పారిశ్రామిక ఎస్టేట్‌లోని బహిరంగ నాలాలోకి వ్యర్థ పదార్థాలను అక్రమంగా వదులుతున్న మూడు ట్యాంకర్లను కాలుష్య నియంత్రణ మండలి పట్టుకుని, దర్యాప్తు కోసం స్థానిక పోలీసు స్టేషనులో కేసులను పెట్టడం జరిగింది.

7. మండలి ఆ ప్రదేశంలో నెలకొన్న పరిశ్రమలను నిశితంగా పర్యవేక్షించి అవసరమైనపుడు తగు చర్య తీసుకొంటుంది.

శ్రీ గుమ్మడి నర్సయ్య ః అధ్యక్షా, మంత్రిగారు ఈ విషయాన్ని అంగీకరిస్తూ నిజమే అని చెప్పి ఒప్పుకున్నదానికి నేను అభినందనలు తెలియజేస్తున్నాను. కానీ చర్యలు చేపట్టామనేటటువంటి విషయం మాత్రం అవాస్తమని తెలిసింది. ఎందుకంటే 7 వ తేదీన నేను ఆ ప్రాంతానికి వెళ్లాను. నేను ఖమ్మం పోయినా, మా ఇల్లెందు పోయినా పల్లెటూరు ప్రాంతం కాబట్టి ఎప్పుడైనా ఆ ప్రాంతానికి పోతే ఆ గాలికి, ఆ వాతావరణానికి, ఆ దుర్గంధానికి అసలు ఒక అర్థ గంట పాటు అక్కడ తిరగడానికి సాధ్య పడడలేదు. చివరకు

పోలీస్ స్టేషన్లో కేసులు కూడా పెట్టామని అంటున్నారు. నేను ఈ కాలుష్య నివారణకి సంబంధించిన అధికారులతో మాట్లాడాను. వారేమి చెబుతున్నారంటే మేమేం చేయాలి – దీన్ని నివారించడానికి మా పద్ధతిలో మేము చర్యలు తీసుకుంటున్నాము, కానీ అటువంటి చర్యలు తీసుకుంటున్నపుడు మంత్రి గారి చాంబర్ నుంచి, సి.ఎం. గారి చాంబర్ నుంచి మాకు ఫోన్లు వస్తున్నాయి. కేసులు ఎత్తేయండి, కేసులు విత్‌డ్రా చేసుకోండి అని చెబుతున్నారు. కాబట్టి ఈ పద్ధతిలో చర్యలు తీసుకుంటున్నామంటే నమ్మశక్యంగా లేదు, అది కరెక్టు కాదని చెబుతున్నాను. ఈ ప్రాంతం మొత్తం 8 లక్షల మంది ప్రజానీకానికి సంబంధించింది. ఈ ప్రాంతంలో కాలువ పక్కన ఇళ్లు కట్టుకున్నటువంటి ప్రజానీకం మొత్తం 8 లక్షల మంది . ఈ ప్రాంతానికి సంబంధించి నీరు కలుషితం కావడం వల్ల ఆ ప్రాంత వాతావరణానికి ప్రజలు చర్మ వ్యాధులు, అల్సర్లు వంటి వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ విధంగా జరుగుతున్నటువంటి దాని మీద మంత్రిగారు మేము చెప్పిన దానికి, నిజమే అని ఒప్పుకున్నందుకు అభినందనలు తెలియజేస్తూ, చర్యలు చేపట్టాము అనే విషయానికి వస్తే ఎటువంటి చర్యలూ చేపట్టలేదు అని మనవి చేస్తున్నాను. ఆ ప్రాంతమంతా చాలా ఇబ్బందికరంగా వుంది. దాని మీద తీసుకున్నటుంటి చర్యలు చాలా అసంబద్ధంగా వున్నాయని నేను తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ ప్రాంతంలో మొత్తం సుభాష్ నగర్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ ఏరియాల నుండి కొంతమంది కంపెనీల వారు తీసుకున్నటువంటి ఇల్లీగల్ ఫ్యాక్టరీలు వున్నాయి. మరి వాటి మీద ఏం చర్యలు తీసుకున్నారు? వాటికి పర్మిషన్ ఎట్లా ఇచ్చారు? అవి ఎట్లా నడుస్తున్నాయి? ఇక్కడ వారిని అడిగినప్పుడు ఈ పొల్యూషన్ కంట్రోలు వాళ్లు ఎవరన్నా కేసులు పెట్టినపుడు ఎందుకు కేసులు పెడుతున్నారు అని అడిగితే, మేము డబ్బులు ఇవ్వడం లేదు కాబట్టి మా మీద కేసులు పెడుతున్నారు అని చెబుతున్నారు. మా పద్ధతిలో మేము నివారణ చేస్తున్నాము, చాలా జాగ్రత్తగా వుంటున్నాము అని చెప్పి మంత్రిగారి చాంబర్‌కి, సి.ఎం గారి చాంబరుకి, ఇక్కడ వున్నటువంటి ఇతర అధికారులకి చెబితే, ఇదంతా ఎందుకు విడిచిపెట్టండి, కేసులు పెట్టకండి, విత్‌డ్రా చేసుకోండి అని చెబుతున్నటువంటి పరిస్థితి చూస్తే ఆ ప్రాంత ప్రజల గోడు ఎవరు పట్టించుకోవాలి? దీన్ని బట్టి చూస్తే ఈ ఒక్క ప్రాంతమే కాకుండా, ఇటువంటి పట్టణాలే కాకుండా మీరు విజయవాడ చూసినా, ఖమ్మం చూసినా, విశాఖపట్టణం చూసినా ఇదే పరిస్థితిలో వున్నాయి. వీటిని బాగు చేయడం కోసం, ఆదుకోవడం కోసం ఎటువంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి అనే దాన్ని పరిశీలిస్తే, ఎక్కడ కూడా కనుచూపు మేరలో కనపడటంలేదు. ఇంతకు ముందు మున్సిపల్ మినిస్టరు గారు చెప్పినట్లుగా, మేము అందరికీ పనులు చేసి పెడుతున్నాము కాబట్టి ఆ మేరకే పన్నులు వేస్తున్నామని అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ ః నర్సయ్య గారు, దీనిపైన ఏదైనా ప్రత్యేకమైన స్పెసిఫిక్ సూచన గాని, సలహాగాని వుంటే చెప్పండి.

శ్రీ గుమ్మడి నర్సయ్య ః అధ్యక్షా, తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఈ ప్రాంతంలో మంత్రి గారు చెప్పినట్లుగా చర్యలు చేపట్టామనేటువంటి చర్యలు ఎక్కడా కనపడడం లేదు. నేను స్వయంగా చూశాను. మాకు సంబంధం లేకపోయినా ఆ ప్రాంత ప్రజలు వచ్చి నాకు చెబితే నేను ఈ ప్రశ్న వేశాను. ఈ ప్రశ్న వేసిన తరువాత మొన్న 8 వ తేదీన సభ ముందుకు వస్తుందంటే 7 వ తేదీన అక్కడకి వెళ్లాను, కానీ 8 వ తేదీన అసెంబ్లీ సమావేశం లేనందువల్ల ఈ రోజున సభ ముందుకు వస్తుందని దృష్టిలో వుంచుకుని, మొత్తం పరిశీలనలో పెట్టుకుని మీ ద్వారా చెబుతున్నాను. అక్కడ జరుగుతున్నటువంటి చర్యలు ఏ మాత్రం జరగడం లేదు. ఆ విధంగా చర్యలు విస్తృతంగా, వేగంగా జరిగి వాళ్లందరిని ఆదుకోవలసిన అవసం ఎంతైనా వుంది ఎందుకంటే ఇది 8 లక్షల మంది ప్రజానీకానికి సంబంధించిన అంశము.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : అధ్యక్షా, వారు వేసిన ప్రశ్నను అంగీకరించడం కూడ జరిగింది. అక్కడ కాలుష్యం అవ్వడానికి కారణం సివరేజ్ వాటర్. ఎందుకంటే ఈ జీడిమెట్లలో 1979 లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ వచ్చిన తరువాత పరిశ్రమలు విరివిగా వచ్చాయి. అంతవరకు అది నిర్మానుష్యమైనటువంటి ప్రాంతం. ఈ పరిశ్రమలు 1979 లో వచ్చిన తరువాత పరిశ్రమల నుంచి కాలుష్యం రావడం లేదు. అక్కడ వుండేటువంటి జనావాసాల వల్ల, వాళ్లు విడిచి పెట్టే మురుగునీరు వల్ల వస్తున్నది. కాబట్టి ఆ మురుగునీరు బాగుచేయడానికి 400 కోట్ల రూపాయలతో జపనీస్ ఇండస్ట్రీస్ ఫండ్స్‌తో హుడా వాళ్లు బ్రహ్మాండమైనటువంటి సివరేజ్ ప్లాంటును హుస్సేన్ సాగరు దగ్గర నిర్మించడం జరిగింది.

(అంతరాయం)

శ్రీ శత్రుచర్ల విజయ రామరాజు : సార్ మీరు విన్లేదు. నేను చాలా విపులంగా చెప్పాను. 1989 దాకా వుండేది. 1989 లోనే మేము అక్కడ కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటును నిర్మించడం జరిగింది. కాబట్టి ఇండస్ట్రీస్‌కు సంబంధించి హైదరాబాదు మెట్రోవాటర్ సప్లైస్ వారు కూడా ఒక స్పెషల్ కెనాల్‌ని అక్కడ వేయడం జరిగింది. ఈ మురుగునీరు బాగు చేయడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నాము, అంతేగాక మా డిపార్టుమెంటు ద్వారా ప్రత్యేకంగా రిక్రూట్ చేసి 63 మంది ఇంజనీర్లను, సైంటిస్టులను కూడా అపాయింట్ చేశాము. ఇది కూడ మేము త్వరలోనే చేస్తాము.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఇండస్ట్రీస్ నుంచి కాలుష్యం రావడం లేదా? ఒక్కసారి మినిష్టరు గారిని తీసుకువెళ్లి అక్కడ పడుకోబెడితే తెలుస్తుంది.

శ్రీ జి. విజయరామారావు : అధ్యక్షా, మినిష్టరు గారు తప్పు దారి పట్టిస్తున్నారు. అది ప్రభుత్వ నిర్మాణములో లేదు. ప్రైవేటు వారు పెట్టుకున్నటు వంటి ట్రీట్‌మెంట్ ప్లాంట్ అది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, మినిష్టరు గారు ఒకసారి తిరిగి చూస్తే తెలుస్తుంది.

MR.SPEAKER: I have a suggestion for this Janardhan Reddy Garu. దీనిపైన ఎందుకంటే we have certain regulations. After 9.30 single supplementary. As far as this aspect is concerned, Minister Garu will you make a visit.

శ్రీ శత్రుచర్ల విజయ రామారావు : సెషన్సు అయిపోయిన వెంటనే తప్పకుండా అధికారులతో కలసి గౌరవ శాసన సభ్యులను తీసుకుని పర్యటిస్తాము.

## కోనసీమ ప్రాంతంలో దెబ్బతిన్న వంతెనలు

ప్రశ్న నెం. 36 (8451 )

శ్రీ పి. విశ్వరూపు(ముమ్మిడివరం), శ్రీ కె. చిట్టబారం(అమలాపురం) - గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) ఒఎన్‌జిసి భారీ వాహనాల రాక పోకల కారణంగా, కోనసీమ ప్రాంతంలోని కొన్ని బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, సదరు బ్రిడ్జిలు, కల్వర్టులను పటిష్టపరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**గౌరవ రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి )ః**

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

అధ్యక్షా, ఒఎన్‌జిసి వెహికల్స్ ప్రధానంగా అల్లవరం, రాజోలు, నగరం, అమలాపురం మరియు ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలో ప్రయాణించడం జరుగుతుంది. దీనికి సంబంధించి గత సంవత్సరం 90 కిలోమీటర్ల రోడ్డు ఏదైతే చెడిపోవడం జరిగిందో దానికి సంబంధించిన మరమ్మతుల కోసం 13.72 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల మరమ్మత్తు చేసే కార్యక్రమం చేపట్టబడటం జరిగింది. నిర్మాణం దాదాపు పూర్తి కావస్తున్నది. దీనికి తోడు ఈ పరిధిలో 5 మైనరు బ్రిడ్జెస్, 95 కల్వర్టులు ఏవైతే వున్నాయో, వాటి విడిది తక్కువగా వుండటం వల్ల కొంత అసౌకర్యం ఏర్పడుతున్నది. కాబట్టి రోడ్డు సేఫ్టీ నిధులతో కల్వర్ట్స్ మరియు బ్రిడ్జెస్‌ను వెడల్పు చేయడానికి కూడా తగు చర్యలు చేపట్టబడడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(No supplementaries)

ఉ. 10.00

## సాంఘిక సంక్షేమ వసతిగృహాలలో సౌకర్యాలు

ప్రశ్న నెం.37 (8609)

సర్వశ్రీ / శ్రీమతి టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్), పడాల అరుణ (గజపతినగరం) జీ. సాయన్న(సికింద్రాబాదు కంటోన్మెంట్) పి. సుజాత, బి.సి. గోవిందప్ప, యల్. లితకుమారి, కె. జోగులు, వంశీకృష్ణ, సి. రామమోహన్ రెడ్డి, వై. కృష్ణారావు – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాష్ట్రంలోలి సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో వుంటున్న నిదాయర్థులు హాస్టళ్లలో కనీస వసతులు లేనందువల్ల అనేక ఇబ్బందులను ఎదుర్కోంటున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

(ఆ) అంటు రోగాల కారణంగా సదరు హాస్టళ్ల అనేక మంది విద్యార్థులు మరణిస్తున్న విషయం వాస్తవమేనా?

(ఇ) అయితే, గత నాలుగు సంవత్సరాలలో ంత మంది విద్యార్థులు మరణించారు?

(ఈ) సదరు హాస్టళ్లలో వసతులను మెరుగు వరచాడానిరి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (పిల్లి సుభాస్ చంద్రబోస్)** :స్పీకర్ సర్,

(అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) సభా సమక్షంలో ఉంచడం జరిగింది. 2004-05 లో 41 మంది, 2005-06 లో 39 మంది, 2006-07 లో 16 మంది 2007-08 లో 7 గురు విద్యార్థులు మరణించడం జరిగింది.

(ఈ) సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో అంటువ్యాధులు నివారించడానికి ముందు జాగ్రత్త చర్యలు తీసురోవలసిందిగా హాస్టళ్ల సంక్షేమ అధికారులందరికి అనేక ఆదేశాలను జారీచేయడం జరిగింది. విద్యార్థులు అస్వస్థతకు గురైనప్పుడు, హాస్టళ్ల విద్యార్థులకు చికిత్సను అందించడానికి జిలాల పరిపాలనా యంత్రాంగం కూడా చర్యలను తీసుకున్నది. యస్.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌: అధ్యక్షా, ఇది ఎస్‌సి, ఎస్‌టి, బిసి , మైనారిటీలకు సంబంధించిన 8.5 లక్షల మంది విద్యార్థులకు చెందిన ప్రశ్న. కనుక గౌరవ ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టరుగారు సభలో ఉండి జవాబు చెబితే బాగుంటుంది. ఇది ఒక మినిస్ట్రీకి సంబంధించింది కాదు. వెల్ఫేర్ హాస్టల్సులో ఉన్నటువంటి పరిస్థితి ఎంతో దారుణంగా ఉంది. మేము దీనిని రాజకీయం కోసం మాట్లాడడం లేదు. మానవీయ కోణంలో ఆలోచన చేసి ఆ సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రశ్న ఉపయోగపడాలని మేము రెక్వెస్ట్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో ఉండి దీనికి జవాబు చెబితే బాగుంటుంది. కాబట్టి మీ ద్వారా కోరుతున్నాను. 5300 హాస్టల్సులో 2000 హాస్టల్సులో త్రాగడానికి నీరు లేదు. మంచినీరు లేకుండా హాస్టల్సు ఏ విధంగా ఉంటాయో మీరొకసారి చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. 1700 బిల్డింగ్సు అద్దె భవనాలలో ఉన్నాయి. మేము కొన్ని హాస్టల్సు తిరిగి వచ్చాము. ఒక రూమ్‌లో 60 మంది పిల్లలు పడుకొని ఉన్నారు. గొర్రెల మందలోని గొర్రెలు కూడా ఆ విధంగా ఉండవు. 200 మంది పిల్లలున్న హాస్టల్‌లో మేము నైట్ హాల్ట్ చేస్తే రెండే బాత్‌రూమ్‌లున్నాయి. అటువంటి దారుణమైన పరిస్థితులున్నాయి. ఒక్కొక్క పిల్లవాడికి మూడు పూటల భోజనం కోసం రు.11 లు ఇస్తున్నారు. కనీసం ఖైదీలకైనా రోజుకు రు.35 లు ఇస్తారు. 3 సంవత్సరాలలో ధరలు విపరీతంగా పెరిగి, రేట్లు మొత్తం 300 శాతం పెరిగినా కాని వాళ్లకు మాత్రం హాస్టల్ యొక్క మెస్ ఛార్జీలు పెంచలేదు. అది ఎంత దౌర్భాగ్యకరమైన పరిస్థితి చెప్పండి. హాస్టల్‌లో ఉండే వారికి రోగాలు వచ్చి కనీసం 310 మంది పిల్లలు చనిపోయిన చరిత్ర ఎక్కడైనా ఉందా? అది ఎంతటి ఘోరం . అనేక మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు. వాళ్లను చూసిన నాధుడు లేడు. ఏ ఒక్క డాక్టరు విద్యార్థులను చెక్ చేసిన సంధర్భాలు లేవు. వాళ్లకు పెడుతున్న తిండి ఎంత ఘోరమైనదో ఆలోచన చేయాలి. ముఖ్యమంత్రిగారు రెవ్యూ చేస్తూ , వారు బాధను వ్యక్తం చేసిన విషయం పేపర్ ద్వారా తెలిసింది. పది బాత్‌రూమ్‌లు పది మంది పిల్లలకు ఒక్కొక్కటి చొప్పున కట్టిస్తున్నామని చెప్పారు. వారికి ఫెసిలిటీస్ పెంచుతామని చెప్పారు. సమాజంలో మంచిగా బ్రతకాలనే ఆశతో వారు హాస్టల్‌లో చేరుతున్నారు. కొద్దిమందికే హాస్టల్‌లో సీట్లు దొరుకుతున్నాయి. ఈ దేశంలో 40 శాతం ప్రజానీకం అసలు స్కూలుకు వెళ్లడం లేదు. మిగతా వారు చదువుకుంటామని వెళితే వాళ్ల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుంది. బడ్జెట్ వనరులు లేవా? ఈ ప్రభుత్వం వనరులు ఖర్చు పెట్టలేదా? ఈనాడు రు.84వేల కోట్ల బడ్జెట్‌లో మూడు శాతం కూడా ఖర్చు పెట్టడం లేదు. ప్రణాళిక బడ్జెట్ ఈ సంవత్సరం రు.10వేల కోట్లకు పెంచినా రు.84 కోట్లు తగ్గించి వేశారు. ఇటువంటి పరిస్థితులలో హాస్టల్‌లో ఎలా ఉంటారో ఆలోచన చేయాలి. మేము దేవరకొండలో ఒక నైట్‌హాల్ట్ చేసి ఒక రెసిడెన్షియల్ స్కూల్‌లో పిల్లల

వెంబడి పడుకుంటే ఆ గిరిజన హాస్టల్ లోపల మూడు రోజుల పాటు కరెంటు లేదని తెలిసింది. మేము వస్తున్నామని తెలిసి ఏదో వైరు గుంజి పెట్టారు. చిన్న పిల్లలు ఎక్కడకు పోతారు. తల్లిదండ్రులను వదలి ఎక్కడో అడవిలో ఉంటే ఇలా ఉంటే ఎలాగో మీరే చెప్పండి. ఒక వంట రూమ్ , ఒక బాత్ రూమ్ లేదు . ముక్కిపోయిన బియ్యంతో భోజనం పెడుతున్నారు. ఈ విధంగా వెల్ఫేర్ హాస్టల్సును తయారు చేశారు. ఇంత దుర్మార్గమైతే ఎలా? బయట ఉన్న పిల్లలకు స్కాలర్‌షిప్స్ లేవు. వారు చదువుకోడానికి చాలా ఇబ్బందిగా ఉంది. అన్ని ప్రయివేటు స్కూల్సు ఉన్నాయి. 1060 స్కూల్స్ మూసి వేశారు. 6600 స్కూల్సు మూసివేయడానికి రంగం సిద్ధం చేశారు. దీనికి ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పాలి. వారు ఏ దిశలో ఆలోచన చేస్తున్నారు. మాది ఇందిరమ్మ రాజ్యం అంటారు. ఏదో వెల్ఫేర్ స్టేట్ అంటారు. మంత్రిగారు మాట్లాడుతూ భూమండలంలో ఎక్కడా లేని అభివృద్ధి సాధిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఒక్కొక్క జిల్లాకు హెలికాప్టర్‌లో 20 , 30 సార్లు తిరుగుతున్నారు. అంబర్‌పేటలో ఒక హాస్టల్ ఉన్నది. అక్కడ మెడికల్ స్టూడెంట్సు, పి.జి. గ్రాడ్యుయేట్స్ , 400 మంది పిల్లలున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఇది పెద్ద హాస్టల్. వారు ఎక్కడికీ వెళ్లనవసరం లేదు. వారిని ఒకసారి అక్కడ నైట్ హాల్ట్ చేయమని చెప్పండి. కనీసం ఒక 10/10 రూమ్‌లో 12, 20 మంది పిజి స్టూడెంట్సు పడుకుంటున్నారు. వాళ్లు ఆస్థితలో ఎలా చదువుకుంటారు? కాంపిటీటివ్ వరల్డ్‌లో వారు ఎలా బ్రతకాలి? బాత్‌రూమ్స్ లేవు, నీళ్లు లేవు. హాస్టల్సు చాలా దుర్మార్గంగా ఉన్నాయని, రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నదా? సంక్షేమాన్ని పట్టించుకుంటున్నారా? హాస్టల్‌లో ఏ విధమైన పరిస్థితులున్నాయో సమగ్రమైన రిపోర్టు ఇవ్వాలని ఈనాడు రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సీరియస్‌గా మిమ్మల్ని మందలించింది. అదేవిధంగా లోకాయుక్త కూడా హాస్టల్‌లో పేద విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తి చూపి, మీ దుర్మార్గమైన పరిపాలన బాగలేదని సరిచేసుకోమని చెప్పింది వాస్తవమా, కాదా? ఎన్‌హెచ్‌ఆర్‌సి వారు మీ ఛీఫ్ సెక్రటరికి ఒక నోటీసు పంపారు. ఆ నోటీసులో 864/1/23.7. 2007 /8 ప్రకారం ఎన్‌హెచ్‌ఆర్‌సి వారు మీకు నోటీసు పంపించారు. స్టేట్ గవర్నమెంట్‌కు, సిఎస్‌కు హాస్టల్సులో మానవ హక్కుల ఉల్లంఘున జరుగుతుందని, ప్రభుత్వం మానవులను మానవులుగా చూడడం లేదని వారు నోటీసు పంపించారు. అయినా , ప్రభుత్వంలో ఎటువంటి కదలిక లేదు. పేద పిల్లలు చనిపోతుంటే వారి గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇది వాస్తవమా, కాదా? ఎన్‌హెచ్‌ఆర్‌సి, హైకోర్టు, లోకాయుక్త వంటి రాజ్యాంగ బద్ధంగా ఉన్న సంస్థలు ఏమి చెప్పినా వినకుండా , ఏ ఒక్క చర్య చేపట్టకుండా మానవ హక్కుల ఉల్లంఘున చేస్తున్నారు.

శ్రీ పి. సుబాస్ చంద్ర బోస్ః అధ్యక్షా, దేవేందర్‌గౌడ్‌గారు ఈ మధ్య సాంఘిక సంక్షేమ హాస్టల్సును పరిశీలన చేయడాన్ని మేము నిజంగా ఆహ్వానిస్తున్నాము. కాని వారు చేసిన ఆరోపణలు మాత్రం ఒకసారి పరిశీలించుకోవలసిన అవసరం ఉంది. ఆనాడు వారు కూడా ప్రభుత్వంలో ఉన్నారు. ఇంత సుదీర్ఘమైన , తీవ్రమైన ఆరోపణలు మా మీద చేశారు. వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన ఎలకేషన్సు ఎంత? వారు విద్యార్థులకు చేసిన సౌకర్యాలు ఏమిటి? మా ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత మేము చేసిన ఎలకేషన్స్ ఏమిటో సభకు తెలియచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వారు ఏమి చేయలేదు కాబట్టి, మేము ఏమి చేయడం లేదు అని అంటున్నారు. వారు అంత సుధీర్ఘమైన ఆరోపణలు చేసినప్పుడు ఖచ్చితంగా ఆనాటికి, ఈనాటికి పోలిక చెప్పవలసిన అవసరం ఉందని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

ఉ.10.10

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : నేను పోలిక గురించి కాదు సార్ అడిగింది......

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : నేను చెప్పేది ముందు వినండి. ఆ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడా గురించి చెప్పాలి కదా !

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఎస్ ........మినిస్టర్‌గారూ ....

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, తమరు ఒకసారి బడ్జెట్ అలొకేషన్స్ పరిశీలన చేస్తే, 2001-04 అంటే మూడు సంవత్సరాల కాలంలో వారు రూ. 1997.98 కోట్లు మంజూరు చేస్తే, 2004-07 అంటే ఈ మూడు సంవత్సరాల కాలంలో మేము రూ. 2979.45 కోట్లు, ఈ సంవత్సరం రూ. 1719.10 కోట్లు మంజూరు చేశాము. This is almost equal to three years' total budget for the years 2001-04. అదే విధంగా పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ చూస్తే, 2001-04 సంవత్సరాల్లో రూ. 462.60 కోట్లు వారు ఖర్చు పెడితే, 2004-07 సంవత్సరాల్లో మేము రూ. 578.99 కోట్లు ఖర్చు పెట్టాము, ఈ సంవత్సరం, రూ.459.02 కోట్లు. This is also equal to three years' total expenditure of 2001-04.

అదే విధంగా అధ్యక్షా, 2006-07 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుండి తగిన నిధులు రాకపోయినప్పటికీ కూడా మన గౌ.ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లగానే, వారు అదనంగా రూ. 100 కోట్లు ఇచ్చారు. ఆ విధంగా, స్కాలర్‌షిప్పుల విషయంలో ఏ మాత్రం ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయలేదనే విషయాన్ని ఈ సందర్భంగా వారికి తెలియచేస్తున్నాను. ఈ సంవత్సరం అంటే 2007-08 లో కేంద్ర ప్రభుత్వం కేవలం రూ. 68.82 కోట్లు ఇచ్చినప్పటికీ, షెడ్యూల్డు కులాల విద్యార్థులకు ప్రయోజనం కల్గించాలనే ఉద్దేశ్యంతో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 225 కోట్లు ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా, ఒకసారి హాస్టల్స్ మేయిన్‌టెనెన్స్ చూసినట్లయితే, 2001-04 సంవత్సరాల్లో రూ. 495.80 కోట్లు వారు మంజూరు చేస్తే, 2004-07 సంవత్సరాల్లో మేము రూ. 558.14 కోట్లు, ఈ సంవత్సరం రూ. 262.30 కోట్లు మొత్తం రూ. 825.44అంటే it is almost double the three years' allotment from 2001 to 2004.

అదే విధంగా హాస్టల్స్ కన్‌స్ట్రక్షన్ విషయాన్ని ఒకసారి చూసినట్లయితే, 2001-04 సంవత్సరాల్లో వాళ్లు కేవలం రూ. 20 కోట్లు 78 లక్షలు ఖర్చు పెడితే, 2004-07 సంవత్సరాల్లో రూ. 50.75 కోట్లు, ఈ సంవత్సరం అదనంగా హాస్టల్స్ కన్‌స్ట్రక్షన్ కొరకు రూ. 30 కోట్లు, అదే విధంగా పాత భవనాలకు మరమ్మతులు చేయడానికి గాను రూ. 4 కోట్లు, 12వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఒక కోటి రూ.లు, 811 వసతి గృహాల్లో అదనపు నీటి వసతి కల్పించడం కొరకు రూ. 4.5 కోట్లు, 335 వసతి గృహాల్లో టాయిలెట్స్ నిర్మాణం కొరకు రూ. 4.88 కోట్లు ఖర్చు పెట్టడమయింది. హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవమే. హైకోర్టు ఆదేశాలిచ్చిన తరువాత, జాయింట్ కలెక్టర్లను రిపోర్టులు పంపించమని అడిగాము. వారు రూ. 16 కోట్లు అవసరముందని నివేదికలు ఇస్తే, గౌ.ముఖ్యమంత్రిగారు 15 రోజుల క్రితమే ఫైనాన్స్ డిపార్టుమెంట్ వాళ్లతో ఒక మీటింగ్ పెట్టి, ఆ రూ.16 కోట్లు రిలీజ్ చేసిన విషయం గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను. అంతేకాకుండా, రిమోట్ ఏరియా

డెవలప్‌మెంట్ స్కీమ్ కింద హాస్టల్ మేయిన్‌టెనెన్స్ కొరకు రూ. 4.2 కోట్లు, నూతన భవనాల నిర్మాణం కొరకు రూ. 3 కోట్లు మొత్తం రూ. 64.17 కోట్లతో ఈ సంవత్సరం హాస్టల్స్ బిల్డింగ్స్ మేయిన్‌టెనెన్స్ కొరకు ఖర్చు చేయడమే కాకుండా, ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్ నిర్మాణం కొరకు దాదాపు రూ. 236 కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఆ విధంగా హాస్టల్స్ విద్యార్థులకు కల్పించే వసతి సౌకర్యాలను మెరుగుపరిచే విషయంలో ఏ మాత్రం ఈ ప్రభుత్వం వెనుకంజ వేయడం లేదు. అదే విధంగా డైట్ ఛార్జీల విషయమై వారు ఆరోపించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు డైట్ ఛార్జీలు పెంచేందుకు ఏ మాత్రం ముందుకు రాలేదు. అటువంటి సందర్భంలో, మేము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగానే వారు అదనంగా 25 శాతం డైట్ ఛార్జీలు పెంచడం జరిగిందని వారికి మనవి చేస్తున్నాను. అయితే అది సరిపోదు. ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. నేను కాదనడం లేదు. పెరిగిన ధరలు చూసినపుడు డైట్ ఛార్జీలు పెంచవలసిన అవసరం ఉంది. దీన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లినపుడు, రేపు వచ్చే బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేయండి, ఖచ్చితంగా నేను ఆమోదిస్తాను అని వారు ఒక మంచి మాట చెప్పారు. ఒకసారి బడ్జెట్ అలొకేషన్ చూసినట్లయితే, వారు మూడు సంవత్సరాల్లో ఖర్చు పెట్టిన డబ్బును మేము ఒకే ఒక సంవత్సరంలో అలొకేట్ చేసి ఖర్చు పెట్టడం జరిగిందని గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. ఆ విధంగా వారి కంటే చాలా మెరుగైన రీతిలో హాస్టల్స్‌ను నిర్వహించడం జరుగుతుందనే విషయాన్ని మరోసారి గౌ.సభ్యుల దృష్టికి తీసుకుని వస్తున్నాను. వారు విజ్ఞులు. వారు చాలా సంవత్సరాలు మంత్రిగా పనిచేశారు. వారూ, నేను కూడా వెనుకబడిన వర్గాలకు చెందిన వాళ్లమే. దళిత, వెనుకబడిన వర్గాల విద్యార్థుల సంక్షేమ విషయంలో ఏ మాత్రం రాజీ పడే ప్రశ్నే తలెత్తదు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాకపోయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నది. ఎప్పటికప్పుడు సమస్యల్ని పరిష్కరిస్తున్నామని తమరి ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: These are all single supplementaries.

SRI KOMIREDDY RAMLU(Metpalli): It is an important question Sir.

MR.SPEAKER: I am not disputing the importance of this question. I have a suggestion on this.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR.SPEAKER: If you want, you can take it up under rule 304. You can have elaborate discussion. Question Hour has got its own limitations. You can take it up under 304 if you want and have elaborate discussion. You have to understand that there is a procedure to be followed in the House.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న ...

మిస్టర్ స్పీకర్ : అవునండీ ! తొమ్మిదన్నర తర్వాత సింగిల్ సప్లిమెంటరీ. అయితే ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న కాబట్టి there is only option available for the Honourable Members.

(అంతరాయం)

You can avail option of rule 304 and take it up reasonably elaborate discussion. That is the option available. You kindly avail it. మీ పార్టీ అని కాదు, మిగతా పార్టీ వాళ్లు కూడా మాట్లాడాలి కాబట్టి That is the suggestion on that.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మనకేమో క్వశ్చన్స్ చాలా తక్కువుగా అడ్మిట్ అవుతున్నాయి. పరిస్థితులు ఆ విధంగా ఉన్నాయి. ముఖ్యమైన క్వశ్చన్ వచ్చినపుడు తమరు చాలా సందర్భాల్లో మాకు సరైన సమయం ఇచ్చిన సందర్భాలున్నాయి. సింగిల్ సప్లిమెంటరీ అయినప్పటికీ, సింగిల్ పర్సన్ 10,15 సప్లిమెంటర్సీ అడిగిన సందర్భాలు చాలా ఉన్నాయి. మీరు సమయం ఇచ్చారు. దయచేసి ఈ ప్రత్యేకమైన ప్రశ్నను అర్థం చేసుకోండి. హాస్టల్స్ చాలా దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయని లోకం కోడై కూస్తోంది. హైకోర్టు, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమీషన్ వంటి రాజ్యాంగ సంస్థలు చెప్పినా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కనీసం ఈ చట్ట సభలో అయినా.............

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నలు అడగండి.....

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఒక్క విషయం సార్. మంత్రిగారు మా ప్రభుత్వాన్ని విమర్శించి, మేము ఆయన ప్రభుత్వాన్ని విమర్శించడానికి మేము ఇక్కడకు రాలేదు. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. బయట విద్యార్థులకు కనీసం జవాబు చెప్పుకోవాలి కదా ! తెలుగుదేశం వాళ్లు సక్రమంగా చేయలేదు అన్నారు. అవన్నీ మీరు నమ్మించబట్టే ప్రజలు మమ్మల్ని ఓడించారు, మిమ్మల్ని గెలిపించారు. మీరు గెలిచిన తర్వాత మీరేమి చేస్తున్నారో చెప్పాలి కదా ! అదంతా విడిచిపెట్టి మమ్మల్ని విమర్శించడం, మమ్మల్ని తిట్టడానికా మనం ఇక్కడకు వచ్చింది? ప్రశ్నను సమస్య కోణం నుండి ఆలోచించమని కోరుతున్నాను.

రెండవది అధ్యక్షా, ఆ మంత్రికి తెలుసు, మిగిలిన ముగ్గురు మంత్రులకు తెలుసు. వాళ్లకు నిద్ర ఎట్లా పడుతున్నదో వారిని గుండెల మీద చేయి వేసుకుని చెప్పమనండి. వారికి పరిస్థితి అర్థం కాక కాదు. అయితే వాళ్లు నిస్సహాయులు. వాళ్లు ఏమీ చేయజాలరు. కాబట్టి ముఖ్యమంత్రి, ఫైనాన్స్ మినిస్టర్ జవాబు చెప్పాలి. వాళ్ల మీద బాధ్యత ఉంది. ఈనాడు రాష్ట్రంలో 80 శాతం ప్రజానీకానికి సంబంధించిన సమస్యపైన, పేద వర్గాలకు సంబంధించిన ప్రశ్న పైన జవాబు చెప్పడానికి .........

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్న అడగండి. ప్రభుత్వం జవాబు చెపుతుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు ఇచ్చిన విషయం అవునా, కాదా అని అడిగాను. ఈ రాష్ట్రంలో మానవ హక్కు ల ఉల్లంఘన జరుగుతోందని ఎన్‌హెచ్‌ఆర్‌సి చెప్పిన విషయాన్ని నేను డేట్‌తో సహా, నంబరుతో సహా ఇచ్చాను. మీ ఛీఫ్ సెక్రటరీకి నోటీసు ఇచ్చారు. సిగ్గుతో తల వంచుకోవాలి ప్రభుత్వం ఈనాడు.....

(అధికారపక్షం నుండి అంతరాయం)

జాతీయ మానవ హక్కుల సంస్థ ప్రభుత్వ బాధ్యతను గుర్తు చేస్తూ నోటీసు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం కనీసం దానిపై మాట్లాడేందుకు సిద్ధంగా లేకపోతే, ఇంతకంటే దౌర్భాగ్యమైన ప్రభుత్వం దేశంలో ఎక్కడా ఉండకూడదు, సంక్షేమ విషయాన్ని నెగ్లెక్ట్ చేస్తున్న ప్రభుత్వం.

ఉ.10.20

అసలు ఈ రాష్ట్రంలో ప్రభుత్వం వున్నదా, వున్నట్లయితే కళ్లు తెరవాలని మన రాష్ట్ర హై కోర్టు చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది. వారు ఎంతసేపు చెప్పినా మమ్మల్ని విమర్శించడానికే వున్నట్లుగా వుంది తప్ప మరొకటి కనిపించడం లేదు. మంత్రిగారు ఏమి చేసారు మరి ? సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు మంత్రిగారి సంతకంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. మాకు ఇన్ని నిధులు కావాలి, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు, నీళ్లు లేవు, పడుకోవడానికి అకామడేషన్ లేదు, ఆడపిల్లలకు మరుగు దొడ్లు లేక చెట్లు, పుట్టలు పట్టుకుని పోతూ వుంటే మాన భంగాలకు గురవుతున్నారు అని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వారు ప్రభుత్వానికి మంత్రి గారి సంతకంతో ప్రపోజల్స్ పంపించారు.

శ్రీ పి.సుభాష్‌చంద్రబోస్ : అధ్యక్షా, వారు ఏమీ చేయలేదు కాబట్టి మేము ఏమీ చేయడం లేదని చెబుతున్నారు. ఈ రోజున లోకం కోడై కూసిందని చెబుతున్నారు. ఆ కోడి కూత వారికి ఆ రోజు వినిపించలేదా ? ఈ రోజు వున్న పరిస్థితి కంటే చాలా దారుణంగా ఆ రోజున పరిస్థితి వుంది. మరి ఆ కోడి కూత ఈ రోజునే వారికి వినిపించడం చాలా దారుణం.

వారు 3 సంవత్సరాల కాలంలో చేసిన అలొకేషన్స్‌ను మేము ఒక్క సంవత్సరంలో చేస్తే, ఇంకా లోకం కోడై కూసిందని అసందర్భపు వ్యాఖ్యానాలు చేయడం చాలా దురదృష్టకరం. వారు లోకాయుక్త గురించి మాట్లాడుతున్నారు. లోకాయుక్త వివరాలు పంపించండని మాత్రమే చెప్పింది తప్ప, ఎటువంటి కామెంట్లూ చేయలేదు. అదే విధంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ నుంచి కూడా ఏ విధమైన ఆదేశాలూ ఇంత వరకూ మాకు అందలేదు. కేవలం హైకోర్టు వారు మాత్రం హాస్టల్స్ యొక్క పని తీరు మీదా, మెరుగు పరచవలసిన సౌకర్యాల మీదా వివరాలు అడిగినపుడు, జాయింట్ కలెక్టర్లు అందరూ ఆ వివరాలు అందిస్తూ, రు.16 కోట్ల మేరకు నిధులను వారి నివేదికలో కావాలని కోరినపుడు ఆ రు.16 కోట్లనూ మంజూరు చేయడం జరిగింది.

ఆ నాటికీ, ఈనాటికీ నిధులు కేటాయింపులు, విడుదల చేయబడ్డవి, ఖర్చు చేసినవీ మొదలైన వివరాలను పోల్చి చూసుకుంటే వారికే తెలుస్తుంది. విద్యార్థుల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం ఏ మాత్రమూ నిర్లక్ష్యం చేయడం లేదు. ఖచ్చితంగా దళితుల సంక్షేమం, అభివృద్ధి కోసం వారి కాలంలో వారు చేసిన దాని కంటే, వారు ఆశించిన దాని కంటే ఎక్కువగానే చేస్తున్నామని, అలొకేషన్లను పరిశీలించి మాట్లాడమని తమరి ద్వారా వారిని కోరుకుంటున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: That is enough. Nothing more on this. I am sorry. We will leave it here. మీరు స్పెసిఫిక్‌గా అడిగారు, వారు దానికి రిప్లయ్స్ చెప్పారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ గురించి, లోకాయుక్త గురించి, హైకోర్టు చెప్పిన దాని గురించీ అడిగారు. అలొకేషన్ గురించి అడిగారు. He has replied to what you have raised. Now that is enough. You are a senior legislator. క్వశ్చన్ అవర్‌లో ఇంతకంటే స్కోప్ వుండదు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఈ క్వశ్చన్ అవర్‌కు వున్న స్కోప్ గురించి మీకు తెలుసు. In fact we have gone beyond the scope. మీరు ఇంకా డిటెయిల్డ్‌గా చర్చ జరపాలంటే,I will give you an opportunity under different rule. Now we will leave it here. మీరు అడిగిన ప్రతి ప్రశ్నకూ వారు సమాధానం చెప్పారు. If you are not satisfied and if you want an elaborate discussion, yes, you can avail that opportunity under a different rule. If you want to register protest on this, I will give you.

( తిరిగి అంతరాయం )

( తెలుగుదేశం సభ్యులు తమ స్థానాలలో లేచి నిలుచున్నారు )

నేను వున్న ఆప్షన్స్‌ను అన్నిటినీ మీకు చదివి వినిపించాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ, 2001వ సంవత్సరంలో మేము చేసిన కేటాయింపులతో 2007-08 సంవత్సరంలో చేసిన కేటాయింపులను పోల్చుతున్నారు. బడ్జెట్ ఈ 7 సంవత్సరాల కాలంలో 150 శాతం పెరిగింది వాస్తవమా, కాదా ? ఆ బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా వెల్ఫేర్‌ను కూడా పెంచాలి కదా. బడ్జెట్ వనరులు విపరీతంగా పెరిగాయి. మన రాష్ట్ర బడ్జెట్ రు.80 వేల కోట్లకు చేరుకుంది.

అదే విధంగా రాష్ట్ర ప్రజల ఆస్థులను అమ్మేస్తున్నారు. ఈ సంవత్సరం రు.8600 కోట్ల మేరకు ఆస్థులను అమ్మి ఆర్థిక వనరులను సమకూర్చుకుంటున్నారు. అటువంటి పరిస్థితులలో పేద వర్గాల వారికి నిధులను మీరు ఎందుకు కేటాయించరు ?

MR.SPEAKER: I have a suggestion. Can you listen to me now? Please listen to me. We are in Question Hour. మీరు రెండు సార్లు సప్లిమెంటరీ అడిగారు. ప్రభుత్వం ఇచ్చే సమాధానం ఇచ్చింది. దాని మీద if you have anything specific, please put your demand and close the issue.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, బడ్జెట్‌లో వనరులు లేవని చెప్పడం మాత్రం చాలా పొరబాటు. ఈ రోజు నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇక్కడ మంత్రులు వున్నారు, మనం శాసన సభ్యులం అందరం ఆలోచన చేయాలి. 70,000 ఇళ్లు కడుతున్నామని అంటున్నారు. మేము అందరినీ ఒప్పిస్తాము, 10 లక్షలు అందులో తగ్గించుకుని, ఆ డబ్బుతో హాస్టల్స్ ఇస్యూ పరిష్కరించవచ్చును. అక్కడ వున్న వారు పేదవారు కాదా ? రు.1.36 లక్షల కోట్లు ఇరిగేషన్‌కు ఖర్చు పెడుతున్నామని అన్నారు. అందులో రు.700 కోట్లు కాని, రు.800 కోట్లు కాని తక్కువ ఖర్చు పెడితే, ఆ డబ్బుతో హాస్టల్ స్టూడెంట్స్‌కు వనరులు సమకూరుతాయి. డబ్బు లేదని చెప్పడం కుంటి సాకు. వేలాది కోట్ల రూపాయలు మీరు అవసరమనుకున్న చోట్ల ఖర్చు చేస్తున్నారు. మీ యొక్క పెత్తందారీ మనస్తత్వం మారాలి.

( ఈ దశలో మైక్ కట్ చేయబడింది )

MR.SPEAKER: Minister Garu, he wants budget increase. Do you have any proposal for that? గౌరవ సభ్యులు అడుగుతున్నది, బడ్జెట్‌ను పెంచి హాస్టల్ బిల్డింగ్స్ అన్నీ కంప్లీట్ చేయడానికి ప్రపోజల్ వుందా ?

శ్రీ పి.సుభాష్ చంద్రబోస్ : సర్, ఈ హాస్టల్ బిల్డింగ్స్ అన్నిటినీ ఆ రోజు వారు ఊరికే గాలికి వదిలిపెట్టారు. కనీసం డైట్ ఛార్జెసు పెంచమని అడిగితే వారి 9 సంవత్సరాల కాలంలో పూర్తిగా నిద్ర పోయారు. మరి మా ప్రభుత్వం వచ్చిన తరువాత మా ముఖ్యమంత్రి గారు పెంచారు. కేవలం వారు 3 సంవత్సరాల కాలంలో రు.20 కోట్లు మాత్రమే హాస్టల్ డవలప్‌మెంట్‌కు ఖర్చు పెడితే మేము రు.120 కోట్లు ఖర్చు పెట్టాము. ఏదో కావాలని, దళితుల సానుభూతి పొందాలని మాట్లాడుతున్నారు తప్ప, ఈ ఫిగర్స్ చూస్తే రాష్ట్ర ప్రజానీకం వారిని ఛీ కొడతారు.

ఈ బడ్జెట్‌ను ఇంకా పెంచడానికి ప్రయత్నిస్తాము. నేను కూడా బలహీన వర్గాలకు చెందిన వాడినే. ఏ సమస్య వున్నా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. ఆ నాడు వారికి ఈ సమస్యలేవీ కనపడలేదు, వినపడలేదు. ఇప్పుడు మాట్లాడుతున్నారు. ఇంకా దళిత విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన నిధులను పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము తప్ప ఒక్క రూపాయి కూడా తగ్గించే ప్రసక్తే లేదు.

ఆ నాటికీ, ఈనాటికీ నిధుల కేటాయింపులను పోల్చి చూసుకోమని చెబుతున్నాను. 120 ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌ను సకల సౌకర్యాలతో నిర్మించబోతున్నాము. ఇంకా అవసరమైతే ముఖ్యమంత్రి గారు రు.1400 కోట్లు వచ్చే సంవత్సరం మంజూరు చేయబోతున్నారు. తగిన విధంగా సౌకర్యాలను వారికి కల్పించాలని చూస్తున్నాము. కేవలం రు.20 కోట్లను వారు 3 సంవత్సరాల కాలంలో ఖర్చు పెడితే, వందలాది కోట్ల రూపాయలను ఖర్చు పెటి ్టమేము అభివృద్ధి చేస్తూ వుంటే, లేని పోని ఆరోపణలు చేసి రాజకీయ లబ్దిని పొందే ప్రయత్నం చేయవద్దని వారిని కోరుతున్నాను. ఆనాడు మీరు ఏ విధంగా చేసారో చూడండి. మీరు చేసిన దానికి దళితులకు మీరు క్షమాపణ చెప్పండి, అప్పుడే మిమ్మల్ని ప్రజలు మన్నిస్తారు తప్ప ఈ విధంగా మాట్లాడడం చాలా అన్యాయమని మనవి చేస్తున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

MR.SPEAKER: You have asked three times. They have replied. The matter is closed.

( అంతరాయం )

మీరందరూ మాట్లాడాలి అనుకుంటే, ఉదయం 9.30 తరువాత మీకు వీలుండదు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి, You come under a different rule. I will permit. We have to close it here. ఇంకా ఫర్దర్‌గా అభిప్రాయాలూ, ఒపీనియన్స్ కావాలంటే తీసుకోండి. This is Question Hour. Now single supplementaries. You cannot go beyond that. Do you want to register protest? Yes, Devender Goud Garu, you register your protest.

ఉ.10.30

Let him register his protest.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, తమరు సహకరించాలి. దీని కంటే ప్రధానమైన సమస్య చర్చించడానికి ఏమి ఉంది. శాసన సభా వ్యవహారాల మంత్రి మన సభ ఒక చేపల మార్కెట్ అయిందని బయట సెలవిచ్చారు. చేపల మార్కెట్‌లో మీరు ఉండి కనీసం ప్రజా సమస్యలపై చర్చ జరగకపోతే, ఎట్లా. హాస్టల్ విద్యార్థులు ఓటులేని నోటు లేని పిల్లలు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరు వినండి. నేను చెప్పేదేమంటే, దీని విషయంలో తీవ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందని భావించుతున్నారు. మీరు ప్రశ్నోత్తరాల సమయంలో కాకుండా, వేరే నిబంధన ప్రకారం వస్తే సమయాన్ని కేటాయిస్తాను. ఆ అవకాశం అయిన ఉపయోగించుకోండి. ఈ విధంగానే మీరు కంటిన్యూ చేస్తానంటే ఎట్లా. మీకు మూడు పర్యాయాలు మాట్లాడడానికి అవకాశం ఇచాను. మీరు ఇప్పుడు నిరసనతెలియజేస్తానంటేనే మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : అధ్యక్షా, మన సభ జరుగుతున్న తీరు మీకు తెలుసు. నిబంధన 304, షార్ట్ డిస్కషన్స్ అసలు ఒక్కటైనా చర్చకు వస్తున్నాయా. సంక్షేమ హాస్టల్ పిల్లల అంశం సభలో ప్రశ్న రూపంలో వచ్చినప్పుడైనా ప్రభుత్వం స్పందించి, జరుగుతున్న పరిస్థితుల్లో మేము అంటున్నామని కాక, కనీసం రాజ్యాంగ సంస్థలు చెప్పిన మాటనైనా పట్టించుకొని రాజ్యాంగ బద్ధంగా నడిపిస్తామని, నిధులు కేటాయించే పరిస్థితిని మెరుగుపరుస్తున్నామని ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పకుండా, బలహీన వర్గాల మంత్రులు ఏమి చెపుతారు. నిధులు కావాలని వారి శాఖల వారు ఘోషిస్తున్నా వారు పట్టించుకోవడం లేదు. వారు ఇక్కడ మమ్మల్ని తిడతారు. మమ్మల్ని తిడితే తిట్టమనండి. లేకపోతే, ఈ సభ నుండి పంపించమనండి. ఈ శాసనసభ నుండి రద్దు చేసి పంపండి. I am prepared to go out of this House if they want. But we want solution to this problem.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడ్ గారు, మీ కేమి కావాలో ప్రశ్న రూపంలో అడగండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : కనీసం ప్రభుత్వంచే జవాబు చెప్పించండి. ముఖ్యమంత్రిగారిచే ఖచ్చితంగా దీనిపైన జవాబు చెప్పించండి. ప్రభుత్వం దగ్గర వనరులు ఉన్నాయి. పేద ప్రజలకు సంబంధించి రూ.700 కోట్లు ఖర్చు చేసి హాస్టల్ బిల్డింగ్స్ పూర్తి అవుతాయి. విద్యార్థులకు తిండి లేక పంస్థితులు దారుణంగా ఉంటే, డైట్ ఛార్జీలు పెంచాలి. ఉల్లిపాయలు దొరకడం లేదు. దారుణంగా ధరలు పెరిగాయి. నేరస్థులకు డైట్ చార్జీల క్రింద రూ.35లు ఇస్తున్నాము. పిల్లలకు 11 రూపయలు ఇస్తున్నాము. డైట్ ఛార్జీలు పెంచాలి. ఆడపిల్లల కొరకు కనీసం బాత్రూమ్స్ లేవు. వారు చెట్లు, పుట్టల్లో వెళుతున్నారు. అంత దుర్మార్గమైన పరిస్థితి పిల్లలకు ఉంది. పనులను వెంటనే టేకప్ చేయండి. హై కోర్టు చెపితే తప్ప మీరు రూ.16 కోట్లు రిలీజ్ చేయలేదు. ఎందుకంటే, జనవరి లోపు మీరు చేయకపోతే, మీకు నోటీస్ ఇచ్చి మీ సి.ఎస్. గారిని పిలుస్తారని చెప్పి మీరు సొమ్ము రిలీజ్ చేశారు. ఇంత దుర్మార్గమా? మొత్తం సంక్షేమాన్ని అడుగంటించేశారు. బి.సి. కార్పోరేషన్‌కి పనిలేదు. నోడల్ ఏజన్సీ పెట్టమంటే అదీ చేయరు.

MR.SPEAKER: Now you are generalizing. That is enough. You are a senior member. This is not the way. How can you generalize the matters? If you want to register your protest, you protest. What is this?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ఈ సభలో చర్చించడానికి ఇంత కంటే గొప్ప సిస్టమ్ ఏమి ఉంటుంది చర్చించడానికి. You call the Chief Minister. Let him tell what he is going to do? పేద వర్గాలకు చెందిన చిన్న పిల్లల వారి పరిస్థితి గురించి చెప్పాలని కోరుతున్నాను.

డా. జి. విజయరామారావు : అధ్యక్షా, శాసనసభలో అన్ని పక్షాలు, గతంలో పాలకపక్షంలో ఉన్న వారు, ఇప్పుడు పాలక పక్షంలో ఉన్న వారు దళితుల సమస్యలు చెప్పి, దళితులకు అందరికంటే మేము దగ్గర, మాకు ఎక్కువ కమిట్‌మెంట్ ఉందిఅని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రోజు ప్రభుత్వ హాస్టళ్లలో ప్రాథమిక వసతులు లేకపోవడం వల్ల ఎంత మంది పిల్లలు చనిపోయారన్న ప్రశ్న అడిగాము. ఈ రోజే, ఈ మూడు సంవత్సరాల్లోనే ప్రభుత్వ హాస్టళ్లలో ప్రాథమిక సదుపాయాలు లేకుండా పోయాయా? వారు అధికారంలో ఉన్నప్పుడు వారు ఏర్పాటు చేసిన ప్రాథమిక సౌకర్యాలు ఏమి. మూడు సంవత్సరాల్లోనే కనుమరుగయ్యాయా. మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని హాస్టళ్లను బాగుచేశారు.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు(వర్ధన్నపేట) : డప్పు కొట్టు. వారికి డప్పు కొట్టు.

(అంతరాయం)

డా. జి. విజయరామారావు : తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో రూ.40 కోట్లు ఖర్చు చేస్తే, మీరు రూ.140 కోట్లు ఖర్చు చేసిప్రాథమిక వసతులు కల్పిస్తే ఈమూడు సంవత్సరాల్లో 105 మంది ఎందుకు చనిపోయారు. దళితుల సంక్షేమం పట్ల అటు తెలుగుదేశం పార్టీ, ఇటు కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం చేసిందనడానికి ఇదే నిదర్శనం. నోడల్ ఏజన్సీ విషయమై గత మూడు నాలుగు రోజులుగా వాయిదా తీర్మానం అడుగుతున్నాము. ఈ రోజు ప్రభుత్వం నోడల్ ఏజన్సీని ఏర్పాటు చేసి, అన్ని శాఖల్లో ఉన్న స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ నిధులను ఈ నోడల్ ఏజన్సీ పరిధిలో సమకూర్చి ఖర్చు చేయాలంటే, ఈ నాడు ప్రభుత్వం మీన మేషాలు లెక్కపెడుతోంది. వారి హయాంలో స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ క్రింద ఎస్.సి. ఎస్.టి.లకు సంబంధించి ఆరు వేల కోట్ల రూపాయలకు గాను తెలుగుదేశం పార్టీ డైవర్ట్ చేసింది. ఆ కాలంలో ఇష్యూ చేశారు. కాంగ్రెస్ పార్టీ, వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు తెల్లారి లేస్తే ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ నామ జపం చేస్తారు. దళితులకు మేము తప్ప ఇంకెవరు ఆదుకోలేమనే వారు నోడల్ ఏజన్సీ ఏర్పాటు చేసి అనేక శాఖల్లో నిదులను......

MR.SPEAKER: Yes, Nodal agency పైన Statement is coming now. ఈ ప్రశ్న పైన మీరు నిరసన తెలియజేస్తే తెలియజేయండి.

డా. జి. విజయరామారావు : సాంఘీక సంక్షేమం, దళితుల సంక్షేమం పేరుతో కేటాయింపులు చేస్తున్నారు. మంత్రి గారు మూడు సంవత్సరాల కేటాయింపుల గురించి చెప్పారు. అవి ఖర్చు అయ్యాయా అని అడుగుతున్నాను. ఖర్చు చేయలేదు. వారు హాస్టళ్లు కడితే, వీరు రిపేర్స్ చేయించామని అంటున్నారు. మంత్రి గారి సమాధానంలో మేము రిపేర్స్‌కి రూ. 40 కోట్లు కేటాయించాము, వారు కట్టిన హాస్టళ్లు నాలుగు సంవత్సరాల్లోనే రిపేర్స్‌కి వచ్చాయి, మీరు రిపేర్స్ చేస్తే, ....

మిస్టర్ స్పీకర్ : ముగించండి.

డా. జి. విజయరామారాజు : ప్రభుత్వం దళితుల పట్ల  స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్, ట్రైబల్ సబ్ ప్లాన్ క్రింద అందుబాటులో ఉన్న నిధులను సమీకరించి నోడల్ ఏజన్సీ  పరిధిలో లేనంత వరకు  దళితులకు పూలింగ్ చేయక, ఖర్చు పెట్టనంతవరకు, ఈ హాస్టళ్లలో కానీ, లేదా దళిత సంక్షేమ కోసం ....

మిస్టర్ స్పీకర్ : విజయరామారాజు గారు.  Please complete.  Now you are on a protest.

డా. జి. విజయరామారాజు :  దళితుల సంక్షేమం, పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం వహిస్తున్నందుకు మా టి.ఆర్.ఎస్. పక్షం నిరసన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నది.

(టి.ఆర్.ఎస్. శాసనసభ్యులు వాకౌట్ చేసి సభ నుండి వెళ్లి పోయారు.)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, సంక్షేమ హాస్టళ్లలో 80 శాతం ప్రజలకు సంబంధించి మానవ వనరులు వెలికి తీయాల్సినటువంటి స్థానాలు హాస్టల్స్ అంటే. వాటికి సంబంధించి, అనేక రకాలైన నష్టాలు జరుగుతున్నాయి. ఏ రకంగా కూడా మానవ వనరులు ఉపయోగంలోకి రాకుండా,80 శాతం ప్రజల మనో భావాలు దెబ్బతింటున్నాయి.  ఇవి నిరుపయోగమవడం, పాలకుల నిర్లక్ష్యం కారణమని పదే పదే చెపుంతూ, హాస్టల్ విద్యార్థులు ప్రత్యేకంగాఎస్.ఎఫ్.ఐ. విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే తలలు పగుల గొట్టారు. మెస్ ఛార్జీలు రూ.11లకు పెంచారు.  దీనితో మూడు పూటల భోజనమా.  పెద్ద వారి పిల్లలకు ఒక్క కాఫీ ఖరీదు రూ.15 లు అవుతుంది. వారి కాఫీ ఖర్చు కంటే వీరు చెడిపోయారా. ఎస్.సి. ఎస్.టి.  బి.సి మరియు మైనారిటీ లకు చెందిన పేద పిల్లలు వీరు.  డబ్బు రెండేళ్లది, మూడేళ్లది ఒక్క సంవత్సరానిదని అంటున్నారు.  ఇది చాలా నిసిగ్గు అయిన మాట.  గతంలో రూ.20వేల కోట్ల బడ్జెటును ఇక్కడే పాస్ చేశాము. ఈ రోజు రూ.80 వేల కోట్లు.  ఎంత బడ్జెటు పెరిగింది.

**ఉ.10.40**

దానిలో కనీసం రెండు శాతమైనా ఖర్చు పెట్టలేదు. 80 శాతమున్న ప్రజల కోసం రెండు శాతం ఖర్చు పెట్టడానికి కూడా  చేతులు రావడం లేదు.  అందుకే నేననేదేమంటే   జిల్లా స్థాయిలో ఆల్ పార్టీ మీటింగ్‌కు పిలవండి. విద్యార్థి సంఘాలను పిలవండి. ఒక మీటింగ్ పెట్టి అధ్యయనం చేయండి.  హైకోర్టు విడుదల చేయమని చెప్తే కాని నిధులు  విడుదల చేయరా? హైకోర్టు పొడిస్తేనే కాని లేవని విధంగా తయారైందా ఈ ప్రభుత్వం. మెస్‌చార్జీలు 20 శాతం పెంచితే నిత్యావసరవస్తువుల ధరలు ముడువందల రెట్లు పెరిగాయి. అందువల్ల పిల్లలు అర్థాకలితో గడుపుతున్నారు.  ఈ పరిస్థితులను సమీక్షించడానికి  కూడా మీకు చేతకాకపోతే ఇకం మేం చేసేది ఏమీ లేదు. ఇంతకుముందు ఆ పార్టీ ఇప్పుడు ఈ పార్టీ అనే విషయాలు అక్కరలేదు. హాస్టళ్లలో పిల్లలకు కనీసం ప్రొటెక్టెడ్ వాటర్‌లేదు.  లెట్రిన్స్ లేవు. బాత్‌రూమ్స్ లేవు. హాస్టళ్లలో సదుపాయాలు మెరుగుపరచమని చెబుతుంటే మంత్రి గారు అటుది ఇటు,  ఇటుది అటు పొర్లిస్తున్నారు.  ఆర్థిక మంత్రి గారు సభకు వచ్చారు.  మీకు కమిట్‌మెంట్‌వుండాలి. 80 శాతమున్న ప్రజలకు చేయాల్సిన దానికిసంబంధించి మీరు 20 శాతం ప్రజలకు చేయడం అత్యంత ప్రజా వ్యతిరేకం. హాస్టళ్లలో కొరవడిన వసతులను మెరుగుపరచడానికిచర్యలు తీసుకోమంటే నిస్సిగ్గుగా దాటవేసే పరిస్థితిలోఈ ప్రభుత్వం  వుంది. కనీస వసతులు కల్పించమంటే మీరు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు.   ఏదో కొంత కాలం మోసం చేయవచ్చు. కాని ఎవరూ ఎవరిని ఎల్లకాలం మోసం చేయజాలరు.  ఈ 80 శాతానికి సంబంధించిన వర్గాల పిల్లలు మానవ వనరుల

లాంటి వారు. వారికి అన్ని సదుపాయాలు కల్పిస్తేనే భారత దేశం అన్ని రకాలుగా సుసంపన్నం అవుతుంది. వాటిని మెరుగుపరచకపోవడం అత్యంత ప్రజా వ్యతిరేకం. అప్రజాస్వామికం. కాబట్టి పిల్లల హాస్టళ్లలోకల్పించాల్సిన కనీస వసతులగురించి ఆలోచించకుండా మేం వాళ్ల కంటే ఎక్కువ ఖర్చు పెట్టామని చెప్తున్నందుకు నిరసిస్తూ సిపిఎం పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాం (అంటూసభలో వున్న సిపిఎం పార్టీ సభ్యులు బయటికి వెళ్లిపోయారు)

శ్రీ చాడా వెంకట రెడ్డి(ఇందుర్తి)ః అధ్యక్షా, వసతిగృహాల సంక్షేమానికి సంబంధించి జరుగుతున్న చర్చలో దాదాపు 70, 80 శాతంగా వున్న ప్రజలకు సంబంధించిన విద్యార్థులు ముఖ్యంగా దళితులు,గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు హాస్టళ్లలో మెరుగైన వసతులు, ఆహారం కల్పించాల్సిన విషయంలో గత తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో ఏమి జరిగింది, ఇప్పుడు ఏమి జరుగుతున్నది అనే దాని కంటే ఇంకా మెరుగైన పద్ధతుల్లో సదుపాయాలు కల్పించే విషయంపై దృష్టి కేంద్రీకరించాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ల పేరుతో కొత్త భవనాలు నిర్మించడంలో నిర్లక్ష్యం వహించిన పరిస్థితి వుంది. కిరాయి భవనాల్లో హాస్టళ్లు నిర్వహించడం వలన సరియైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులపాలై అంటు రోగాల బారిన పడడం, అదే విధంగా పాము కాట్లకు గురై మరణాలు కూడా సంభవించడం జరిగింది. ఇదే హౌస్‌లో గతంలో చర్చ జరిగినప్పుడు హాస్టళ్లకు సంబంధించిన ఎ.ఎస్.డబ్ల్యు.ఓలపైన, వార్డెన్ల పైన సరియైన నిఘా కొరవడిందని చెప్పినా పట్టించుకున్న పాపాన పోలేదు. మెస్ చార్జీలను 20 శాతం పెంచామని చెప్పుకుంటున్నా నిత్యావసర వస్తువుల ధరలు వంద, వందా యాభై శాతం పెరిగినందువల్ల పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెరగలేదు. వాటిని బేరీజు వేసుకొని పెంచాల్సిన అవసరమున్నది. నూతన భవనాలు కట్టించకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించకుండా మా ప్రభుత్వం సంక్షేమ రాజ్యమని, ఇందిరమ్మ రాజ్యమని, పేదల రాజ్యమని మాటల్లో చెబుతున్నది చేతల్లో కనపడడం లేదు. వాటికి సంబంధించి మా విద్యార్థి సంఘమైన AISF అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసినా నామమాత్రంగాచర్యలు తీసుకోవడం వల్ల దాని ఫలితాలు ఎలా వున్నాయో గమనించి చిత్తశుద్ధితో ఒక కార్యాచరణ ప్రణాళికతో వాటి అమలుకు సీరియస్‌గా ఆలోచన చేయకపోతే దాని అమలులో జరిగే నిర్లక్ష్యం వల్ల పేద వారి జీవితాలతో చెలగాటమాడినట్లు అవుతుంది. వాటి దుష్ఫలితాలు మనం ఎదుర్కోవలసివుంటుంది. హాస్టళ్లలో వున్న వసతుల గురించి వాటిని మెరుగుపరచాల్సిన ఆవశ్యకత గురించి హైకోర్టు ప్రభుత్వానికి మందలించిందంటే వ్యవస్థ ఎంత అప్రజాస్వామికంగా వుందో అర్థం చేసుకోవచ్చు.

ఈ వ్యవస్థలో నలిగిపోతున్న విద్యార్థులు భావి భారత పౌరులుగా తయారు కావాలంటే వారికి మెరుగైన వసతులు, ఆహార పదార్థాలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద వుందని , అలా జరిగినప్పుడే వాళ్లు ఈ సమాజంలో నిలదొక్కుకుంటారని మా అభిప్రాయం. వీటికి సంబంధించి మేం ఒక్కటే చెప్పదలచుకున్నాం. బడ్జెట్ కేటాయింపుల్లో వెనక్కు పోయే పరిస్థితి ఈ రాష్ట్రంలో వుంది కాబట్టి మేం ఆవేదన చెందుతున్నాం. ఈ విషయానికి సంబంధించి ఇంత చర్చ జరిగే సమయంలో ముఖ్యమంత్రి గారు వుంటే బాగుండేది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సంబంధించిన బర్నింగ్ ఇష్యూ కాబట్టి దీనికి అత్యంత ప్రాముఖ్యత వుంది. ఈ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమవుతున్నందుకు నిరసనగా మా సిపిఐ పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాం(అంటూసభలో వున్న సిపిఐ పార్టీ సభ్యులు సభ నుండి బయటికి వెళ్లిపోయారు)

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు నోముల నర్సింహయ్య గారు, చాడా వెంకట రెడ్డి గారూ అంతకు ముందు విజయరామారావు గారూ హాస్టళ్లలో కల్పించాల్సిన వసతుల గురించి మాట్లాడారు చాలా సంతోషం. కాని గతంలో అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం దొందూ దొందే. అంతే కాకుండా చంద్రబాబు నాయుడు గారు హాస్టళ్లలో కట్టించిన బాత్ రూములు అట్లాగేవున్నాయి కాని వాటిని రాజశేఖర రెడ్డి గారేమీ ఎత్తుకుపోలేదు. మరి విద్యార్థులు చెట్లమ్మట, పుట్లమ్మట ఎందుకు వెళుతున్నారు? గత తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రంలో అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వం ఈ సంక్షేమం పట్ల సరియైన పద్ధతిలో స్పందించలేదు. దానిని అందరూ ఆలోచన చేయాలి. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో నిత్యావసరవస్తువుల ధరలు 200 శాతం వరకు పెరిగితే మెస్ చార్జీలు కేవలం 20 శాతం మాత్రం పెంచినంతమాత్రాన ఏమి సరిపోతుంది. బెడ్‌షీట్స్ లేవు. టాయ్‌లెట్స్ లేవు. బాత్‌రూమ్స్ లేవు. బాత్ రూములుంటే డోర్స్ వుండవు. డోర్స్, బాత్ రూమ్స్ వుంటే వాటిలో నీళ్లుండవు. ఈ విధమైన పరిస్థితులలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నేను ఇంతకుముందు పాదయాత్ర చేసినప్పుడు నా నియోజకవర్గంలోని అంధుల, బధిరుల హాస్టళ్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లు, బాల సదనాలు అన్నీ చూశాను. పాద యాత్ర సందర్భంగా ఒక రోజు ఎస్సీ బాలికల హాస్టల్లో ఒక రాత్రి వుండడం జరిగింది. ఆ హాస్టల్లోని అమ్మాయిలు అంతా చిన్న పిల్లలు, మూడు నాలుగు సంవత్సరాల పిల్లలు. అప్పుడు ఆ బాలికలు ఏమన్నారంటే ఆ హాస్టల్లో తిరుగుతూవున్న పందికొక్కులు, ఎలుకలు తమకు నిత్యం అలవాటేనని, వాటితో తాము సహజీవనం చేస్తున్నామని, అందువల్ల ఆ నాడు వారి అతిథిగా వచ్చిన నన్ను ఒక టేబుల్‌పైన పడుకోమన్నారు. అందువల్ల హాస్టళ్లలో ప్రస్తుతం కొనసాగుతున్న పరిస్థితులకు రెండు ప్రభుత్వాలూ కారణం కనుక వారిటి మెరుగుపరచడంలో రాజకీయ దృక్పథంతో కాకుండా మనవతా దృక్పథంతో ఆలోచించి పరిష్కరించాలని కోరుతూ ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాం(అంటూ బిజెపి పార్టీ సభ్యులు సభ నుండి వెళ్లిపోయారు.)

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, ఈ అంశాల మీద కనీసం ఫీడ్‌బ్యాక్ తీసుకొని వాటిని కరెక్ట్ చేసుకుంటారని ఆశించాం. కాని ముఖ్యమంత్రిగారైతే వెళ్లిపోయారు కాని మంత్రి గారు ఎదురుదాడి చేస్తున్నారు. మొన్న నేను నంద్యాలకు వెళ్లినప్పుడు అక్కడ ఒక స్టూడెంట్స్ మేనేజ్డ్ హాస్టల్‌కు వెళ్లాను. అక్కడ అది అత్యంత దారుణంగా వుంది. మంత్రి గారూ, మీరు ఒకసారి వెరిఫై చేసుకోండి. నేను బ్లైండ్‌గా చెప్పడం లేదు. మమ్మల్ని మీరు ఏ దో ఎదురుదాడి చేయాలనే ఆలోచనతో వున్నారు. ఇప్పటికి మీరొచ్చి మూడున్నర సంవత్సరాలైపోయింది. ఇక అది వదిలిపెట్టి అసలు పని మీద పడండి. నేను అక్కడి వార్డెన్ మరియు విద్యార్థులందరితో కూర్చోబెట్టి మాట్లాడాను. అది ఎస్సి హాస్టల్. పిల్లల నంబర్ ఎక్కువగా వుంది. కాని అడ్మిషన్లు మాత్రం తక్కువగా వున్నాయి. అదే హాస్లళ్లో ఎస్సీ విద్యార్థుల దగ్గర నెలకు నాలుగు వందల రూపాయల చొప్పున కలెక్ట్ చేస్తున్నారు.

ఉ. 10.50

60 మంది వద్ద రు.400ల చొప్పున ప్రతి నెల కలెక్ట్ చేసే పరిస్థితి వచ్చింది. ఈ విషయం స్టూడెంట్సు చెప్పారు. అప్పుడు పత్రికల వారున్నారు. అక్కడ స్టోర్స్ చూస్తే చాలా అధ్వాన్నంగా ఉంది. బాత్‌రూమ్స్ క్లీన్ చేయడానికి మనుష్యులు లేరు. కరెంటు ఛార్జెస్ కట్టకపోవడం వల్ల వారికి కరెంటు లేదు. గ్యాస్ లేక కట్టెల పొయ్యి వాడుతున్నారు. మున్సిపల్ నీళ్లు లేక సాల్ట్ వాటర్ ఇస్తే త్రాగేనీటి కోసం బయటకు వెళ్లే పరిస్థితి వచ్చింది. 20 హాస్టల్సు చూశాను. రాష్ట్రం అంతా ఆందోళనతో ఉంది. మీరు ఫిగర్సు మాట్లాడుతున్నారు.

2003–4లో మేము రు.167 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే రు.179 కోట్లు ఖర్చు పెట్టాము. మీరు బడ్జెట్‌లోని ఫిగర్సు చెప్పారు . కాని ఎంత ఖర్చు పెట్టారో చెప్ప లేదు. 2004–5లో రు.186 కోట్లు బడ్జెట్‌లో కేటాయించి రు.177 కోట్లు అంటే పది శాతం తక్కువగా ఖర్చు పెట్టారు. 2005–6లో రు.199 కోట్లు కేటాయించి రు.182 కోట్లు అంటే 17 శాతం తక్కువ ఖర్చు పెట్టారు. 2006–7లో రు.242 కోట్లు బడ్జెట్‌లో చూపించి రు.219 కోట్లు ఖర్చు పెట్టారు. అంటే 23 శాతం తగ్గించారు. బడ్జెట్‌లో చూపించిన దానికి ఖర్చు పెట్టిన దానికి చాలా తేడా ఉంది. 2004–5లో 41 మంది, 2005–6లో 39 మంది, 2006–7లో 16 మంది, 2007–8లో 7 మంది సోషల్‌వెల్ఫేర్ అని చెప్పారు. మొత్తం ఎస్‌సి హాస్టల్సులో 310 మంది పేర్లతో సహా ఉన్నాయి. మంత్రిగారికి పంపిస్తాను. వసతులు సరిగా లేక 340 మంది చనిపోయారు. నేను వేగ్‌గా మాట్లాడడం లేదు. ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ మండలంలో లెఫ్ట్ పోచంపాడులో ని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చుట్టూ ప్రహరీ గోడ లేదు, గదులకు తలుపులు లేవు. అక్కడకు ఒక విషపు పాము వచ్చి పదవ తరగతి చదువుతున్న దివ్య, గంగమ్మలను కాటు వేస్తే సెప్టెంబర్ 19, 2007న వారు చనిపోవడం జరిగింది. నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం, ఐతుపాములలో ఎస్‌సి హాస్టల్‌లో భాగ్య అనే గిరిజన అమ్మాయి చనిపోయింది. దానికి నిరసనగా, ఖమ్మం జిల్లాలోని రామవరంలో ఎస్‌టి బాలికల పాఠశాలలో పాము కాటుకు ఇద్దరు విద్యార్థుల ఆగస్టు 19, 2007న మృతి చెందారు. దానికి నిరసనగా, వెస్ట్ గోదావరిలో ఏటూరులోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో ......

(అంతరాయం)

తెల్లవారు జామున ఐదు గంటలకు లేస్తే 988 మంది 8 బాత్‌రూమ్స్‌లో స్నానాలు చేయాలంటే ఎన్ని గంటలు స్నానాలు చేయవలసి ఉంటుంది. దానికి నిరసనగా ......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఒక్కో హాస్టల్ గురించి చెప్పనవసరం లేదు. ప్రతి దానికి నిరసన తెలపనక్కరలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః వారికి సరైన ఎమినిటీస్ లేకుండా, సంక్షేమ హాస్టల్సులో విద్యుత్ బకాయిలు కట్టనందుకు, త్రాగునీటి బకాయిలు పూర్తిగా చెల్లించకుండా మంచినీరు సరఫరా చేయనందుకు నిరసనగా, హాస్టల్ విద్యార్థులకు ప్రతి సంవత్సరం 20 నోట్ పుస్తకాలు ఇవ్వాలంటే పది నోట్ పుస్తకాలు ఇచ్చినందుకు నిరసనగా , పిల్లలు చదువు కోవడానికి ట్యూషన్ పెడితే దానిని నిలిపివేశారు , డైట్ ఛార్జెస్ సరిగా లేవు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ పిల్లలు, పేద పిల్లలు వారికి రాబోయే రోజులలో మానవ వనరుల అభివృద్ధిలో ముఖ్యమైనది. హాస్టల్సు పరిస్థితి ఇలా ఉంటే ముఖ్యమంత్రిగారు కాన్‌సెప్ట్ స్కూల్సు పెడతామన్నారు. హాస్టల్సులో కొన్ని వేల మంది టీచర్సును రిక్రూట్ చేయలేదు. సరైన వసతులు లేకుండా జిల్లాకు ఒకటి చొప్పున ప్రయివేటు వారితో కాన్‌సెప్ట్ స్కూల్సు పెడతామని అన్నారు. అది కరెక్ట్ కాదు. బడ్జెట్ పెరిగింది. ఆ రోజు బడ్జెట్‌కు, ఈ బడ్జెట్‌కు పోలిక లేదు. నాలుగైదు రెట్లు పెరిగింది. దానికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. హ్యూమన్ రైట్స్ కమీషన్, లోకాయుక్త, హైకోర్టు కూడా తప్పు పట్టింది. అయినా మీరు ఏమి చేయడం లేదు. పిల్లలు రక్తం అమ్ముకుని పరీక్షల ఫీజులు కట్టే పరిస్థితి వచ్చింది. పై వాటన్నిటికి స్పందించనందుకు నిరసనగా టిడిపి పార్టీ వాకౌట్ చేస్తుంది.

(టిడిపి సభ్యులు సభ నుండి బయటకు వెళ్లిపోయారు. )

శ్రీ గుమ్మడి నర్సయ్య: అధ్యక్షా, మంత్రిగారు నాకు చాలా మంచి మిత్రుడు. బోసుగారు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అంటే చాలా అభినందించాను. హాస్టల్సుకు సంబంధించి పేద పిల్లలు అక్కడ చేరుతారు. అక్కడ ఏమి జరుగుతుందో పరిశీలన చేయకుండా అంతా బాగుందని చెప్పడం కరెక్ట్ కాదు. దానిని నిరశిస్తున్నాను. అటువంటి పరిస్థితులు అక్కడ నెలకొని ఉంటే వారు చూడాలి. వారు చెప్పిన ఆరోపణలు నిజమని బలపరుస్తున్నాను. మా ఖమ్మం జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు సంబంధించి మేము వెళ్లినప్పుడు వారి గోడు చెప్పుకుంటున్నారు. అంతా బాగుందని చెప్పడం కరెక్ట్ కాదు. దానిని నిరశిస్తున్నాను.

శ్రీ పి. సుభాస్ చంద్ర బోస్: ప్రతిపక్ష గౌరవ సభ్యులకు ఇప్పటికైనా దళిత విద్యార్థుల సంక్షేమం గురించి ఆలోచించడం మొదలు పెట్టినందుకు నా ధన్యవాదాలు. ఏడు సంవత్సరాలు దళిత విద్యార్థులు పోరాడి మాకు తిండి సరిపోవడం లేదు, ఫెసిలిటీస్ ఇంక్రీజ్ చేయమంటే కనీసం డైట్ ఛార్జెస్ పెంచడానికి కూడా ముందుకు రాలేదు. ఏడు సంవత్సరాలు ధరలు నిలకడగా ఉన్నాయి. ఏడు సంవత్సరాలు కళ్లు మూసుకుని కూర్చున్నారు. వారు తింటున్నారో, త్రాగుతున్నారో ఏ మాత్రం పట్టించుకోకుండా పూర్తిగా గాలికి వదలి పెట్టారు. మా రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి కాగానే 12.2.2006నాడు 25 శాతం డైట్ ఛార్జెస్ పెంచారు. అది సరిపోతుందని అనడ ం లేదు. ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. ఏడు సంవత్సరాలు పూర్తిగా నిద్రపోయి పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ముఖ్యమంత్రిగారు రాగనే దయార్థ హృదయంతో చేస్తే దేవేందర్ గౌడ్‌గారు చెబుతున్నారూ, సాంఘిక సంక్షేమ శాఖలో ముగ్గురు మంత్రులకు నోరు లేదు, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాలని అన్నారు . ఆరోజు వారు పవర్‌ఫుల్ మంత్రిగా, పెద్ద నోరున్న మంత్రిగా ఉన్నారు. షెడ్యూల్డ్ కాస్ట్సుకు, వెనుక బడిన తరగతులకు డైట్ ఛార్జెస్ పెంచడానికి ప్రయత్నం చేయలేదు. ఆరోజు ఆ నోరు ఏమై పోయింది వారికి?
ఉ. 11.00

ఆరోజు పూర్తిగా ఏ.సి రూమ్స్‌లో నిద్రపోయి, ఈరోజు హాస్టల్స్‌లో నిద్రపోతున్నారు. ఇప్పటికైనా ఏ.సి రూమ్స్ వదిలిపెట్టి హాస్టల్స్‌లో నిద్రపోతున్నందుకు చాలా సంతోషం. అంత నోరున్న మంత్రిగారు, అంత పవర్ ఉన్న మంత్రి గారు దళిత విద్యార్థులకు, ఎస్.టి, బి.సి విద్యార్థులకు అన్యాయం జరుగుతుంటే, డైట్ ఛార్జెస్ పెంచకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. పేద విద్యార్థుల మీద ఎంత అభిలాష ఉందో ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇంకా మేము చెయ్యవలసింది చాలా ఉంది. చేసింది సరిపోతుందని మేము అనుకోవడం లేదు. ఇంకా మెస్ ఛార్జెస్ పెంచవలసిన అవసరం ఉంది. హైకోర్ట్ మొట్టికాయ వేస్తే 16 కోట్ల రూపాయలు విడుదల చేశారని వారంటున్నారు. 16 కోట్ల రూపాయలు కాదు, 295 కోట్ల రూపాయలు రిలీజ్ చేసాము. ఇంకా హాస్టల్ బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ చెయ్యవలసిన అవసరం ఉంది. ఇంకా ఫెసిలిటీస్ అవసరం ఉంది కాబట్టి 1400 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు చేస్తున్నాము. ముఖ్యమంత్రి గారు రెండు విడతలలో తీసుకోమని ఆదేశాలు ఇచ్చారు. మేము ఏమాత్రం వెనుకాడడం లేదు. పిల్లలు అస్వస్థతకు గురైతే ప్రతి మూడు నెలలకు స్థానికంగా ఒకసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్స్‌ని పంపించడం జరుగుతోంది. అయిదు వేల రూపాయలకు పర్మిషన్ ఇస్తూ, పిల్లల ఆరోగ్యానికి ఖర్చుపెట్టమని జిల్లా కలెక్టర్‌కు, డిప్యూటి కలెక్టర్లకు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అవి సరిపోకపోతే కమీషనర్ గారిని కాంటాక్ట్ చేస్తే ఎంత అవసరం ఉంటే అంతమేరకు నిధుల విడుదల చెయ్యమని చెబుతున్నాము. పిల్లల ఆరోగ్యం ప్రధానమని వారికి ఆదేశాలు

ఇవ్వడం జరిగింది. సంక్షేమ హాస్టల్స్ అంటే కేవలం ధర్మసత్రం కాదు. వారికి భోజనం పెట్టడమే కాదు, వారి చదువులకు సకల చర్యలు తీసుకుంటున్నాము. హాస్టల్స్ అన్నిటినీ స్పెషల్ స్కూల్స్‌గా ట్రీట్ చేస్తున్నాము. ట్యూటర్స్‌ని, విద్యా వాలంటర్లీను ఎంత మంది అవసరం అయితే అంత మందిని నియమిస్తున్నాము. ఒకప్పుడు పాస్ పర్సెంటేజ్ గురించి స్కూల్ హెడ్‌మాస్టార్‌ని అడిగితే హాస్టల్‌లో విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారు అందువల్ల పాస్‌పర్సెంటేజ్ తక్కువగా వచ్చిందని చెబుతున్నారు. ఈరోజేమో హాస్టల్ విద్యార్థుల వల్ల ఆయా స్కూల్స్‌కి పాస్ పర్సెంటేజ్ ఎక్కువగా వచ్చిందని చెబుతున్నారు. 2005తో 74.33%, 2006 లో 75.90%, 2007 లో 77.69% విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత పొందారు. ప్రతిసంవత్సరం కూడా పాస్ పర్సెంటేజ్ ఇంక్రీజ్ అవడం తోబాటు ఖచ్చితంగా వారికి ఏమాత్రం అలక్ష్యం వహించడం లేదని చెబుతున్నాను. కేంద్రం నుండి నిధులు రాకపోయినా, ముఖ్యమంత్రి గారు 2006లో వంద కోట్ల రూపాయలు అదనంగా మంజూరు చేశారు. అప్పుడు వారి ప్రభుత్వం ఉన్నప్పుడు వారికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఒక్క పైసా కూడా పెంచలేదు. ముఖ్యమంత్రి గారు దయార్థహృదయంతో పేద పిల్లల సంక్షేమం కోసం, దళితుల అభివృద్ధి విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం వహించకూడదనే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. ఇందాక విజయరామారావు గారు మాట్లాడారు. పెన్షన్స్ విషయంలో, హౌస్ కన్‌స్ట్రక్షన్ విషయంలో హయ్యస్ట్‌ప్రయారిటీ ఇవ్వాలని, సాచురేషన్ పాయింట్‌కి తీసుకెళ్తున్నాము.

అధ్యక్షా, హౌస్‌సైట్స్‌కి బడ్జెట్‌లో పెద్దఎత్తున అయిదు వందల కోట్ల రూపాయలు మంజూరు చెయ్యడం ఇటీవల ఎప్పుడూ జరగలేదు. ముఖ్యమంత్రి గారు ఇందిరమ్మ గ్రామాలు తీసుకొచ్చిన తరుణంలో పెద్ద ఎత్తున నిధులు మంజూరయ్యాయి. హాస్టల్స్ అన్నీ తనిఖీ చెయ్యమని, ఎక్కడైనా లోటుపాట్లుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురమ్మని గౌరవశాసనసభ్యులందరినీ కోరుతున్నాను. తప్పకుండా అవసరమైన నిధులు మంజూరు చెయ్యడానికి ఎప్పటికీ వెనుకాడబోమని గౌరవసభ్యులందరికీ మనవిచేస్తున్నాను. ఆరోపణ చేసే ముందు మనం ఏమి చేసామని ఒకసారి వారు ఆలోచించుకోవాలి. వారు కూడా అధికారంలో ఉన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మీద గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్య మీద మాట్లాడడానికి ప్రతిపక్ష నాయకునికి నైతిక హక్కు ఏ మాత్రం లేదు. దళితులంటే నిర్లక్ష్య వైఖరి అని నోటికి వచ్చినట్లు మాట్లాడడం, తప్పుడు ఆరోపణలు మా మీద చెయ్యడం న్యాయం కాదు. ఇలా చెయ్యడం వల్ల సానుభూతి రాదు. ప్రజలందరూ చాలా తెలివైన వారు. ఆనాడు ఏమి జరిగింది, ఈనాడు ఏమి జరుగుతుందని వారు కంపేర్ చేసుకుంటారు. తప్పుడు ఆరోపణలు చేసి సానుభూతిని పొందాలని ప్రయత్నం చెయ్యడంలో విజయం సాధించలేరు. వారిని సలహాలు ఇవ్వమని కోరుతున్నాము. దళితుల అభివృద్ధిని పెంచడానికి అనుకూలంగా ఉంటే వారిచ్చిన సలహాలను తప్పకుండా తీసుకుంటాము, అమలుచేస్తాము. మెరుగైన రీతిలో హాస్టల్స్ నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తమ ద్వారా వారికి తెలియజేస్తూ, వారి ఆరోపణలను ఒకసారి పు న : పరిశీలించుకోవాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు వాకవుట్ చేసే ముందు ప్రొటెస్ట్ చెయ్యడానికి తమరు అవకాశం ఇచ్చారు. హాస్టల్స్ సవ్యంగా లేవు, గతంలో బాగుండేవి అని చెప్పినా అర్థం ఉంటుంది. గతంలో ఉన్న సౌకర్యాలు తగ్గాయని వాకవుట్ చేసినా అర్థం ఉంటుంది. కాన్సెప్ట్ స్కూల్స్‌కి వ్యతిరేకంగా, రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండడానికి వ్యతిరేకంగా అంటే ఏమిటి అధ్యక్షా ఇది? తమరిని నేను ప్రార్థించేది ఒక్కటే. ఇలా ఇర్రెలెవెంట్‌గా ఉంటే మాటలు మేము మాట్లాడినా, వారు మాట్లాడినా రికార్డ్స్ నుండి తొలగించడానికి ఒక నిర్ణయం చెయ్యండి. ఏ విషయానికి వ్యతిరేకంగా వాకవుట్ చెయ్యాలో చెప్పడానికి అరగంట ఉపన్యాసమా?

ఆయన ఏమైనా కొత్తవారా ? తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వారు. దేశ రాజకీయాలను ఒక్క వేలి మీద తిప్పినటువంటి వారాయన. అంత అనుభవం ఉన్న వ్యక్తి. మీరు అనుమతిస్తే ప్రొటెస్ట్‌కి అరగంట ఉపన్యాసమా? సార్, ఇది మార్చాలని కోరుతున్నాను.

MR. SPEAKER: Rest of the questions are deemed to have been answered (అనుబంధము -1). Short Notice Questions are postponed. Now, tea break for ten minutes.

(Then the House adjourned for a tea break at 11.07 a.m.)

(విరామానంతరం సభ తిరిగి ఉదయం 11.35 గంటలకు ప్రారంభమైనది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు

31st, 32nd, 33rd, 34th and 35th Annual Report and Accounts of the Non-Conventional Energy Development Corporation of A.P Ltd., for 1999-2000, 2000-2001, 2001-2002, 2002-2003 and 2003-2004:

" A copy in each of the 31st, 32nd, 33rd, 24th and 35th Annul Report and Accounts of the Non-Conventional Energy Deveopment Corporation of Andhra Pradesh Limited for the years 1999-2000, 2000-2001, 2001-2002, 2002-2003 and 2003-2004, in compliance with Section 619-A (3) of the Companies Act, ;1956 along with reasons for delay."

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2007, ఆంధ్రప్రదేశ్ చిట్ ఫండ్‌ల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI K. ROSAIAH (ON BEHALF OF SRI J. RATNAKAR RAO): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Chit Funds (Amendment) Bill, 2007."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Chit Funds (Amendment) Bill, 2007."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( ఐదవ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI K. ROSAIAH (ON BEHALF OF SRI KONATHALA RAMAKRISHNA): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Fifth Amendment) Bill, 2007."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Fifth Amendment) Bill, 2007."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 3. 2007, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ( ఆరవ సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI K. ROSHAIAH (ON BEHALF OF SRI KONATHALA RAMAKRISHNA): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Sixth Amendment) Bill, 2007."

MR. SPEAKER:Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Sixth Amendment) Bill, 2007."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## జీరో అవర్

శ్రీ కె.అచ్చన్నాయుడు : అధ్యక్షా, నేను గత మూడు శాసనసభలలోను సభ్యునిగా ఉన్నాను. ఎందుకో గానీ 2004 లో రాష్ట్రంలో కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి శాసనసభలో కూడా పత్రికల మీద దాడి గురించి మాట్లాడటం చాలా దురదృష్టకరం. ఒకసారి మనం ఆలోచన చేయాలి. రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పత్రికలు స్వేచ్ఛగా, నిర్భయంగా వారి పాత్రను వారు పోషిస్తారని అనుకున్నాము. ఈ రాష్ట్రంలో జరిగినటువంటి అవినీతిని, అక్రమాలను ప్రభుత్వం చేస్తున్నటువంటి ఈ పాలనను ప్రతి రోజు పత్రికల ద్వారా, మీడియా ద్వారా ప్రజలకు తెలియ చెప్పడం జరుగుతున్నది. గత మూడు రోజుల ముందు కర్నూలు జిల్లా, కొడుమూరు లో ఇద్దరు విలేఖరుల పైన అక్రమంగా దాడి జరిగింది. ఇది ప్రజాస్వామ్యానికే చాలా

సిగ్గు చేటు. ఒకసారి ఆలోచన చేయాలి. ఈ రోజు అను కున్నాము ఇంత జరిగినపుడు ఈరోజు శాసనసభ జరుగుతున్నది. మొట్టమొదట ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వమే తీసుకొని ఈ విషయాన్ని ఖండిస్తారని అనుకొన్నాను. కానీ ఈ ప్రభుత్వంలో అటువంటి పరిస్థితి ఎక్కడ కూడా కనిపించడం లేదు. మూడు రోజుల ముందు ఈ రాష్ట్రంలో "ఇందిరమ్మ" కార్యక్రమంలో చాలా అవినీతి జరుగుతున్నది, కాంగ్రెసు వారు దోచుకుంటున్నారు అని ప్రతి పక్షాలన్ని చెప్పినా కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. పత్రికల వాళ్లు, మీడియా వారు ఇందిరమ్మ కార్యక్రమంలో గానీ, భూదానంలో గానీ, భూములు ఆక్రమించుకునే విషయంలోగానీ కళ్లకు కట్టినట్లు ఈ ప్రభుత్వం యొక్క అవినీతిని బట్టబయలు చేస్తున్నా సరే ఈప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పత్రికలలో రాస్తున్న వారి మీద దాడి చేస్తున్నారు. ఇది ఈ ప్రభుత్వం యొక్క నిరంకుశత్వానికి నిదర్శనం. చాలామంది పెద్దలు ఇక్కడ ఉన్నారు. అందరు ఆలోచించండి. పత్రికలకు స్వేచ్ఛ ఇవ్వాలి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాము. పత్రికలన్నా, పత్రికా విలేఖరులన్నా ఈ ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉంది. ఈ రోజు సాయంత్రం 5.30 గంటలకు పత్రికల విలేఖర్లకు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రెస్ వాళ్లకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఈ విషయం మీద మాట్లాడతారు. విషయం సార్ట్ అవుట్ అవుతుంది.

MR. SPEAKER: This matter is raised in Zero-Hour. Government has taken note. It is not compelling for them to react during Zero-Hour. But the Minister has given certain reply. On my behalf also I have allowed. పత్రికల వాళ్లు కూడా వచ్చి నాకు రిప్రజెంట్ సారు. సాయంత్రం 5.00 గంటలకు సమావేశం జరుగుతుందని వారు చెప్పారు.

(అంతరాయం)

Please resume your seat. That is enough. What did he say? ఒక్క నిముషం కూర్చోండి.

(Interruptions)

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : స్పీకర్ సర్, ఇప్పుడే జర్నలిస్టులు, యూనియన్ లీడర్లతో బయట హోమ్ మినిష్టరు గారు, నేను మాట్లాడటం జరిగింది. కొన్ని పక్షాల నాయకులు కూడా అక్కడనే ఉన్నారు. సాయంత్రం 5.30 గంటలకు ముఖ్యమంత్రి గారు తమ క్యాంపు ఆఫీసులో వాళ్లతో మాట్లాడటానికి వాళ్లకు అప్పాయింట్‌మెంటు కూడా ఇవ్వడం జరిగింది. వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అసోసియేషన్ గానీ, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ గానీ అందరు సమ్మతపడి ముఖ్యమంత్రి గారిని సాయంత్రం 5.30 గంటలకు కలవడానికి వారు నిర్ణయించుకొని ఇక్కడ నుంచి వెళ్లిపోవడం జరిగింది. కాబట్టి వారందరు సాయంత్రం సమావేశమవుతున్నారు. దాని విషయాలను గురించి తెలుసుకోవాలంటే రేపు సభా సమయంలో చర్చించడానికి తమరు అనుమతిస్తే అన్ని విషయాలు వివరించడం జరుగుతుంది.

MR.SPEAKER : Please sit down,that's enough, what did you say? వారు ఏమి చెప్పారు ఇప్పుడు? ఇప్పుడు యూనియన్లు, ప్రభుత్వం కలిసి మాట్లాడతారు. మాట్లాడిన వివరణ రేపు సభలో చెబుతామని చెప్పారు. Now please sit down. ఒక్క నిముషం మీరు కూరోండి దయచేసి మీరు కూర్చోండి. Please go back to your seats. Do you want the House to run or not? జరిగేది

ఏమిటి? జీరో అవర్‌లో ప్రశ్న లేవనెత్తారు. దానికి మినిస్టరు గారు బదులు చెప్పారు. సాయంత్రం 5.00 గంటలకు సమావేశం ఉంది. ఆ మీటింగులో జరిగిన విషయాలన్నీ కూడా రేపు ఏదన్నా సమయంలో హౌస్‌లో చెబుతామని చెప్పారు. The Government said that they would come to the House. Obviously it has come through certain procedure. హౌస్‌లో రావటానికి ఒక ప్రొసీజర్ ఉంటుంది. ఆ ప్రొసీజర్ ప్రకారం వస్తుంది. మీకు కావలసినది ఆ చర్చలో జరిగిని విషయాలను తెలుసుకొనటమే కదా. Please sit down now.
ఉ.11.40

శ్రీ కె.ఈశ్వర్ (మేడారం) :అధ్యక్షా, రామగుండం పవర్ స్టేషన్ రాష్ట్రంలోనే మొట్టమొదట ప్రారంభించిన పవర్ స్టేషన్. అది మూత పడ్డ తరువాత దాని స్థానంలో మళ్లీ ఒక పవర్ స్టేషన్ నిర్మించాలనే ఉద్దేశంతో 1997-98 వ సంవత్సరంలో బిపియల్ సంస్థ ద్వారా 520 మెగావాట్ల పవర్ స్టేషన్‌ను అక్కడ నిర్మాణం చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ పవర్ స్టేషన్‌కు సంబంధించి బిపియల్ వారు ముందుకు వచ్చిన తరువాత వారి నివేదికను సమర్పించమని Andhra Pradesh Electrical Regulatory Commission ఆదేశించిన మేరకు వారు రెండు వేల కోట్ల రూపాయలతో ఆ పవర్ స్టేషన్ నిర్మాణం చేస్తామని చెప్పడం జరిగింది. తరువాత వాళ్లకు సంబంధించిన రేటు కూడా ఒక యూనిట్‌కు 183 పైసలకు సరఫరా చేస్తామని చెప్పిన తరువాత ఆరోజు ప్రభుత్వం ఇది కాదు 179 పైసలకు సరఫరా చేయాలని కోరడం జరిగింది. ఆ ప్రాజెక్టుకు వ్యయం తగ్గించుకోవాలని ఆ రోజు చెప్పిన విషయం ఇప్పటి వరకు కూడా ఇంకా పరిశీలనలో ఉంది. 9 సంవత్సరములు అయినప్పటికి కూడా వారికి చేసిన అగ్రిమెంటు రద్దుచేయక పోగా మరి రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ ప్రాజెక్టు APGENCO ద్వారా నిర్మించకుండా అదే విధంగా ఉంది. మరి దానికి కావలసిన అన్ని హంగులు ఉన్నప్పటికి కూడా ఆ ప్రాజెక్టు నిర్మాణం జరగడం లేదు. తెలంగాణా ప్రాంతములో ఉన్నటువంటి ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేయబడుతున్నాయనడానికి ఇదొక సజీవ సాక్ష్యంగా మనం చెప్పుకోవచు. ఎందుకంటే అక్కడ పక్కనే గోదావరి ఉంది. కోల్ మైన్సు ఉన్నాయి.

శ్రీ యన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, విషయం నోటు చేసుకున్నాము. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇది రహదార్లకు సంబంధించిన అంశం. రహదార్ల శాఖ మంత్రిగారు లేనట్లున్నారు. జాతీయ రహదారి అటు క్రిష్ణా జిల్లా బోర్డరు వరకు, ఇటు రంగారెడ్డి జిల్లా బోర్డరు వరకు నాలుగు లైన్ల రోడ్డు అయిపోయింది. నల్గొండ జిల్లా విషయంలో పక్షపాతం కానివ్వండి, మరేదైనా కానివ్వండి. అది ఇంత వరకు పూర్తి కాలేదు. ఇది నరకానికి దారి అని పత్రికలలో హెడ్ లైన్లలో వచ్చింది. ఈ బాధలు పడలేక అనేక సార్లు మా ఉత్తమ పార్లమెంటేరియన్, మా కేంద్రమంత్రి గారికి పలు మార్లు చెప్పినా సరే చెవి మీద పేనుబారినటువంటి పరిస్థితి. ఈ రోజు ఉన్న పరిస్థితులలో జాతీయ రహదారి నుంచి రావాలంటే కనీసం రోగులు కూడా రాలేని పరిస్థితుల్లో మార్గమధ్యంలో చనిపోతున్నారు. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం, పాపం అధికార పక్షానికి చెందిన వారు మేము పాదయాత్ర చేస్తామని చెప్పి శాసనసభ్యులు కూడా వస్తున్న పరిస్థితి. ఇంతకంటే సిగ్గుచేటయిన విషయం మరొకటి ఉందా? పలుమార్లుచెబుతున్నాం ఈ రోజు జాతీయ రహదారిలో అనేకమంది మేధావులు చనిపోతున్నారు. డాక్టర్లు చనిపోతున్నారు. పసికందులు చనిపోతే దేశ భవిష్యత్తు నాశనమవుతుంది. కానీ పనిచేసే వాళ్లు జాతీయ సంపద సృష్టించే వాళ్లు చనిపోతుంటే రోజుకు కనీసం ఇద్దరికి తగ్గకుండా చనిపోతున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదు.

మిష్టరు స్పీకరు : నర్సియాయ్య గారు, మినిష్టరు ఫర్ ఆర్ అండ్ బి చెబుతున్నారు. మినిష్టరు గారు ఒక్క నిముషము. నర్సింహయ్య గారు ఫ్లోలో ఉంటే వారిని ఆపడానికి వీలు కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను అనేది ఈ నెల 14 న అఖిల పక్షం జాతీయ రహదారి దిగ్భంధం చేయబోతున్నది. ఈ ప్రభుత్వానికి ఇది పరువు నష్టమా? కాదా? అందుకే మేము అంటున్నాము జాతీయ రహదారి నరకానికి దారిలా తయారు అయింది. ఇది అన్ని రకాలుగా సిగ్గుచేటయింది. నల్గొండ జిల్లా మీద వివక్ష ఉందా? ఉత్తమ పార్లమెంటేరియన్స్ అయిన కేంద్రమంత్రులు ఉన్నారు. రాష్ట్ర మంత్రులు ఉన్నారు. ఎందుకు ఈ ప్రభుత్వం వారి సాయం తీసుకోవడం లేదు? మద్రాసు వారు డబ్బు తీసుకుపోతున్నారు. వారికి ఈ రాష్ట్రం మీద ప్రేమ లేదా? నల్గొండ జిల్లా మీద వివక్ష ఎందుకో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి : అధ్యక్షా, గౌరవసభ్యులు చేసిన సూచనను నోటు చేసుకోవడం జరిగింది. ఈ రోడ్డు కేవలం నల్గొండ జిల్లాకు మాత్రమే పరిమితం కాదు. మన ఆంధ్ర రాష్ట్రంలో దాదాపు యాభైశాతం జిల్లాలను లింకు చేసేటట్టుగా ఉందీ రోడ్డు. ఈ రోడ్డు ప్రాధాన్యతను గుర్తించడం జరిగింది. దానికి కావలసిన మరమ్మత్తులు వెను వెంటనేచేపడుతూ దాన్ని NHAI క్రింద మార్చడానికి తగు విధమైన చర్యలు కూడా చేపట్టబడటం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, సముద్ర తీర ప్రాంత ఉప్పు భుములను పేదలకు కేటాయించాలనే అంశం. క్రిష్ణా జిల్లా మచిలీపట్నం సముద్ర తీర ప్రాంతంలో ఉప్పు భూములు ఉన్నాయి. అనేక సంవత్సరాలుగా ఈ భూముల్ని అక్కడ 1500 మంది సభ్యులు కలిసి సముద్ర వేణి సహకార సంఘాన్ని స్థాపించుకొని వాళ్లక్కడ ఉప్పు పండిస్తున్నారు. వాళ్లకు ఈభూముల్ని కేటాయించాలని గత 10, 15 సంవత్సరముల నుంచి ఆందోళన చేయడం జరుగుతూ ఉన్నది. క్రిష్ణా జిల్లాకు వచ్చినపుడు ముఖ్య మంత్రిగారు కూడా హామీ ఇచ్చారు. ప్రభుత్వ యంత్రాంగానికి కూడా చెప్పారు. అయినా దాని మీద స్పందన లేదు. గాంధీ గారు పుట్టిన రోజు నేను కూడా స్వయముగా బందరుకు వెళ్లి గాంధీగారి విగ్రహం వద్ద ప్రభుత్వానికి విన్నవించుకోవడం జరిగింది. ధర్నా కూడా చేయడం జరిగింది. తిరిగి ముఖ్యమంత్రి గారిని కలిసి తిరిగి విజ్ఞాపన చేసాము. ఈ రోజున సముద్ర ప్రాంత భూముల్ని కూడా పెద్ద పెద్ద వ్యాపారవేత్తలకు ధారాదత్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది.
ఉ.11.50

ముఖ్యమంత్రి గారు కృష్ణా జిల్లాకు వచ్చినపుడు ప్రభుత్వ యంత్రాంగానికి చెప్పారు. అయినా దాని పైన స్పందన రాలేదు. గాంధీ పుట్టిన రోజున నేను స్వయంగా బందరు వెళ్లి, ధర్నా చేయడం కూడా జరిగింది. ముఖ్యమంత్రి గారిని కలిసి విజ్ఞప్తి చేశాము. సముద్ర తీర ప్రాంత భూములన్ని బడా బడా వ్యాపారవేత్తలకు, ప్రైవేట్ కంపెనీలకు కేటాయిస్తున్నారు. ఈరోజు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ గారు, రైతు సంఘం జాతీయ నాయకులు నాగేశ్వర రావు గారు, జిల్లా సిపిఐ నాయకులు గోపాలరావు గారు తదితరులు ఆ భూములను స్వయంగా ఆక్రమించడానికి వెళ్లి, శాంతియుతంగా చేస్తున్నపుడు వారిని అరెస్టు చేసి, పోలీసు స్టేషనుకు తీసుకువెళ్లిన పరిస్థితి ఉంది. ప్రభుత్వ భూములను కేటాయిస్తామని అంటారు. కేటాయించరు. అమ్మ పెట్టదు, అడుక్కు తిననివ్వదనన్నట్లు, మేము ఆక్రమిస్తే తప్పు అవుతుంది. వాటిని పెద్దలకు ధారాదత్తం

చేస్తున్నారు.  పేదలను బజారు పాలు చేస్తున్నారు.  కాబట్టి తక్షణమే ముఖ్యమంత్రి గారిచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :  గౌరవ సభ్యులు చేసిన సూచనలను నోట్ చేసుకోవడం జరిగింది.  తగు విధంగా చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

جناب ممتاز احمد خاں: جناب اسپیکر صاحب! میں آپ کے ذریعہ ہوم منسٹر کوتوجہ دلانا چاہتاہوں کہ پرانے شہر کے اندر جوسٹہ کی لعنت ہے، پرانے شہر کے غریب علاقوں میں جگہ جگہ پر سٹہ کا کاروبار چل رہا ہے۔ متعلقہ پولیس کو کہنے کے باوجود بھی برابر صبح سے شام تک سٹہ کا business چل رہاہے، اور gambling کے سنٹرس چل رہے ہیں،جس سے غریب عوام تباہ ہورہے ہیں۔ پرانے شہر میں تھوڑے تھوڑے فاصلے پر مسجدوں اوراسکولوں کے قریب شراب کی دوکانوں کے لئے permission دیا جارہا ہے۔ حکومت نے سیندی کمپاؤنڈس کوتو برخواست کیا لیکن جوشراب کی دوکانیں ہیں،وہ High Tech Compounds کی طرح چل رہے ہیں۔ ہرشراب کی دوکان کے پاس اوراس کے باہر سوسو،دودوسو آدمی کھڑے ہوکرشراب پی رہے ہیں۔ پولیس رات میں 10:30 بجے سے، جوغریب عوام اورغریب کاروباری لوگ ہیں،ان کو بند کروانے کے لئے غریبوں پرظلم کررہے ہیں،اور چیکنگ کے نام پرغریبوں کوستایا جارہا ہے،لیکن شراب کی دوکانیں جوآدھی رات تک کھلی رہتی ہیں،ان پر کسی قسم کی کوئی سختی نہیں کی جارہی ہے۔ میں آپ کے ذریعہ حکومت کوتوجہ دلانا چاہتاہوں کہ یہ جوسٹہ کی لعنت ہے،جو gambling اور carrom board centres ہیں،انکوفوراً بند کیا جائے،اور شراب کی دوکانوں پرسختی سے پابندی لاگوکی جائے۔ پرانے شہر میں شراب کی دوکانوں کے پاس ایک میلہ لگا ہوا ہے۔ ایسا معلوم ہورہا ہے کہ جس زمانے میں سیندی کمپاؤنڈ چلتے تھے،اسی طریقہ سے شراب کی دوکانوں کے پاس ایک ہجوم جمع ہے۔

MR.SPEAKER:  Whatever the Hon'ble Members has mentioned, same has been taken note of by the Government and as assured by the Government, action would be initiated.

శ్రీ పి. శశిధర రెడ్డి (మెదక్):  స్పీకర్ సార్, తెలంగాణా ప్రాంతంలో 3 జిల్లాలలో ప్రధానంగా మెదక్, కరీంనగర్, మరీ ముఖ్యంగా మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న నిజామాబాదు జిల్లాలలో రైతుల జీవనాధారం చెరుకు. ఈ చెరుకు ఉత్పత్తిదారులు ప్రధానంగా ఈ 3 జిల్లాలలో అధికంగా ఉన్నారు.  గత సంవత్సరం ..

మిస్టర్ స్పీకర్ :  శశిధర రెడ్డి గారూ, మీరు అడిగేది గిట్టుబాటు ధర .  ఈ జీరో అవర్ తర్వాత చర్చ జరుగుతుంది దాని మీద.  దానిలో మాట్లాడండి.

శ్రీ పి. శశిధర రెడ్డి : గతంలో ధర రూ.1170 ఇచ్చిన విషయం మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తూ, ఈ సారి ట్రాన్స్‌పోర్టేషనుకు, కటింగుకు పెరిగిన ధరల వల్ల చెరుకు రైతులకు ఇబ్బంది కలుగుతోంది. కాబట్టి కనీసం రూ.1500 ధర వచ్చేట్లు, ఈ సభలో ఫైనాన్సు మినిస్టరు గారున్నారు కాబట్టి, వారి ద్వారా సరైన జవాబు వచ్చేలా ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మద్యం ఈ రోజు చాలా ప్రమాదకర పరిస్థితులలో విక్రయాలు కొనసాగుతున్నాయి. మద్యం విక్రయాలు వీలైనంతవరకూ నిరుత్సాహ పరచి, స్వచ్ఛందంగా వారు మానివేసే విధంగా చైతన్యం తీసుకువస్తామని కాంగ్రెసు పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పేరు. దానికి విరుద్ధంగా ఈ రాష్ట్రంలో ప్రతి బస్తీలో మద్యానికి బానిసలై అనేక కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఎంతో నష్టపోతున్నారు. నా నియోజకవర్గంలో అనేక బస్తీలలో చాలా మంది చనిపోతున్నారు.

ఎయిడ్స్ వ్యాధిని అరికట్టడానికి ప్రపంచవ్యాప్తంగా ఆ ఉద్దేశ్యంతో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాము. కాని రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానాను నింపు కోవడం కోసం లక్షలాది మంది అనారోగ్యం పాలవుతున్నారు. చాల మంది చనిపోతున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం. ఈ రోజు మద్యానికి బానిసలై చనిపోతున్న వారి సంఖ్య కూడా ప్రభుత్వం వద్ద లేదు. నా నియోజకవర్గంలో వంద కుటుంబాలలో చనిపోయిన వారి పేర్లను నేనిస్తాను. కనీసం సర్వే చేయాల్సిన అవసరం ఉంది. ఇది ఒక సామాజిక సమస్య. ఈ రకంగా ప్రజల జీవితాలతో, ఆరోగ్యంతో చెలగాట మాడుతున్న ప్రభుత్వం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం కోసం మద్యాన్ని నిషేధించాల్సిన అవసరం ఉంది. హైకోర్టు 7670 జీవోను వ్యతిరేకిస్తూ తీర్పు ఇచ్చినప్పటికీ దానిని రద్దు చేయకుండా, ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు నుంచి స్టే తెచ్చుకుంది. అక్కడేమో ఒక రకంగా, ఇక్కడేమో మరో రకంగా. కల్లు గీత కార్మికుల పొట్ట కొడుతోంది. ఐఎంఎఫ్ కార్మికులకు సంబంధించి వందల కోట్ల రూపాయలు రాబట్టుకోడానికి చూస్తున్నారు. మద్యపాన నిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తామని చెప్పి, ఈ రోజు రాష్ట్రంలో ప్రత్యేకంగా బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారు. కాబట్టి ఈ మద్యపాన నిషేధం విషయంలో ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. మారెప్ప : సంబంధిత మంత్రి గారి దృష్టికి తెస్తాను అధ్యక్షా.

శ్రీ పిల్లి శ్రీనివాసులు రెడ్డి (కొవ్వూరు): అధ్యక్షా, ఇటీవల మా నెల్లూరు జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు దాదాపు 15 గ్రామాలలో రోడ్లకు గండ్లు పడి, తాత్కాలిక మరమ్మతుల నిమిత్తం దాదాపు రూ.2.5 కోట్లు అవసరమని అధికారులు గౌరవ రోడ్లు భవనాల మంత్రి గారికి చెప్పడం జరిగింది అధ్యక్షా. నేను గౌరవ మంత్రి గారికి మనవి చేసేది, తాము స్వయంగా సందర్శిస్తారా? లేక కావలసిన నిధులు మంజూరు చేస్తారా? రోడ్లు గండ్లు పడిపోయి గ్రామాలలోకి నీరు వచ్చిన పరిస్థితి ఉంది. బస్సులు కార్లు తిరగడం లేదు. కొన్ని గ్రామాలలో కనీసం స్కూటర్లు తిరగడం లేదు. అంత దయనీయమైన పరిస్థితి ఉంది. నా నియోకవర్గంలో ప్రజలు చాలా

ఇబ్బందులు పడుతున్నారు. గౌరవ మంత్రి గారిని కోరేది, తాత్కాలిక మరమ్మతుల కోసం వెంటనే నిధులను విడుదల చేసి, మా నియోజకవర్గాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఘంటా మురళీ రామకృష్ణ (చింతలపూడి): అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో పోలవరం ప్రాజెక్టు నిర్మించడం జరుగుతోంది. పశ్చిమ గోదావరి జిల్లా అంటేనే ధాన్యాగారంగా గుర్తించబడింది. అప్‌ల్యాండ్ నియోజకవర్గాలైన , చింతలపూడి గాని, పోలవరం గాని ఎప్పుడైనా నీటిలో కరువు వస్తే ఆ ప్రాంతం అంతా ఎండిపోవడం ఎక్కువగా జరుగుతోంది. ఈ నాలుగు సంవత్సరాలూ తప్ప, గతంలో చూస్తే ఒక సంవత్సరం పండితే ఇంకో సంవత్సరం ఎండిపోయే పరిస్థితి. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము కింద చింతలపూడి నియోజకవర్గంలో ఒక లక్ష ఎకరాలకు నీరిస్తామని ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది. ఫిబ్రవరి నెలలో ఏలూరులో రెవ్యూ మీటింగులో ముఖ్యమంత్రి గారు చెప్పారు. దాని ప్రతిపాదనలు తయారయ్యాయా? ఎప్పుడు శంకుస్థాపన చేస్తారు? అలాగే దమ్ముగూడెం వద్ద 34 వేల ఎకరాలకు ఇందిరా సాగర్ కింద ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు బిగిన్ అయ్యాయని చెబుతున్నారు.

మ.12.00

అది కూడా సర్వే జరగకుండా పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. ఎర్రకాలువ నుండి 6,000 ఎకరాలకు నీరు ఇస్తామని ఉత్తర్వు ఇచ్చారు. అధికారులవద్ద ఫైల్స్ ఆలస్యం అవుతున్నాయి. వెంటనే ఉత్తర్వు అమలుచేస్తే, మా ప్రాంతాలు అభివృద్ధి అవుతాయి. పోలవరానికి సంబంధించి త్వరితగతిన కార్యక్రమాలు ఎన్ని ఆటంకాలు వచ్చినా జరుగుతున్నాయి. మా ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించి ఫైల్స్ క్లియరెన్స్ చేయించి టెండర్స్ పిలిపించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

SRI AKBARUDDIN OWAISI: I request the Hon'ble Speaker to kindly fix a time limit for the discussions and also ensure that there should not be any deviations from the subject. I also request that leveling allegations and counter-allegations should not waste the valuable time of the august House. I further request that the issue of welfare of Minorities must be taken-up for discussion. I request you to kindly take my views in a very serious manner.

MR.SPEAKER: Yes, you have raised a valuable point. As a step in the right direction and as I made it very clear by 10.30 we will complete the Question Hour after that we will take-up the Short Discussions. I will fix the time limit for each political party representing in the House and I will ensure that the second issue of discussion on the welfare of Minorities would be taken-up for discussion. I also reiterate that everyday during the course of the Assembly Sessions, I will be very much available in my chambers, so that the Hon'ble Floor Leaders can come and discuss with me about the issues to be raised inside the House in the form of Adjournment Motions. Otherwise, what is happening is that I am forced to adjourn the House abruptly due to pandemonium being created by the Members of various Political Parties. I also appeal to all the Members to kindly confine to the subjects strictly and that there should not be

any deviations so as to enable the Chair to complete the listed agenda. In this regard, I need the cooperation of all the Hon'ble Members.

శ్రీ నోముల నర్సింహయ్యః క్వశ్చన్ అవర్ తరువాత నోడల్ ఏజెన్సీ మీద స్టేట్‌మెంట్ ఇస్తామని అన్నారు.

మిస్టర్ స్పీకర్ః హౌజ్‌లో బ్రేక్ వచ్చిన తరువాత నా ఛాంబర్స్‌కి రమ్మని అన్నాను. అక్కడ మాట్లాడి టైమ్ ఫిక్స్ చేస్తానని చెప్పాను. అరగంట సేపు మీ కోసం చూసాను. మెసేజ్ కూడా పంపించాను. విజయరామారావు, రాములుగార్లు వచ్చారు. ఫైనాన్స్ మినిస్టర్‌గారు కూర్చున్నారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు లేరుకాబట్టి tomorrow the Government would come forward to make a statement.

శ్రీ నోముల నర్సింహయ్యః క్వశ్చన్ అవర్ తరువాత పెట్టండి.

మిస్టర్ స్పీకర్ః దాని మీద మీ సూచనలు ఉంటే, ఈ రోజు లిఖితపూర్వకంగా మంత్రిగారికి పంపిస్తే, దాని మీద స్పందించడానికి వీలుంటుంది. If you have any demand or suggestion, దాని మీద లెటర్ పంపించండి. రేపు సభలో ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేసే సమయంలో దాని మీద స్పందిస్తారు.సభా సమయం కూడా వృధా అవ్వదు.

## లఘు చర్చ

## వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర గురించి(కొనసాగింపు)

శ్రీ దేవినేని నెహ్రూ : ఈ రోజు మద్దతు ధర మీద రాష్ట్ర రైతాంగం బాధలను మనం అసెంబ్లీలో చర్చించుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను. ఈనాడు రైతాంగం పరిస్థితి చూస్తే, ముందు నుయ్యి, వెనక గొయ్యిలా తయారయింది. రైతాంగం గురించి ఎవరికీ, ఏ పార్టీకి కూడా మరొక అభిప్రాయం లేదు. కష్టపడి, రాత్రింబగళ్లు పని చేసే రైతాంగానికి ఒక ఎకరం వరి పండించాలంటే రు.10,000 వరకూ అవుతుంది. రైతు కూలీలకు, ఎరువులకు వారు ఖర్చు పెట్టింది చూసిన తరువాత రైతుకు చేతికి పంట వచ్చే సమయానికి ఖర్చులుపోను మ్యాగ్జిమం రు.1,000 నుండి రు.1,900 వరకూ వస్తోంది. అది వారికి ఏ మాత్రమూ సరైనది కాదు. ఈ రోజు రైతాంగం పరిస్థితి చూస్తే, అదృష్టం కొద్ది వర్షాలు పడ్డాయి. దిగుబడి కూడా బ్రహ్మాండమైన పరిస్థితిలో ఉంది. ఎకరానికి 45 బస్తాలు దిగుబడి వచ్చే పరిస్థితిలో ఈ రోజు ప్రతిఒక్కరూ మద్ధతు ధర కావాలని స్వామినాథన్ కమీషన్ అమలుచేయాలని అంటున్నారు. అందులో మాకు ఏ మాత్రమూ భేదాభిప్రాయం లేదు. మొట్టమొదటిసారిగా వరి, గోధుమ, చెఱకు, మినుములు, పెసలు, మొక్కజొన్న వీటన్నింటికి మద్ధతుధర రావాలని రైతుకు న్యాయం చేయాలని దాని మీద రియాక్ట్‌అయిన మొట్టమొదటి వ్యక్తి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు. అదే విధంగా అక్కడున్న మన పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రులు ప్రధానమంత్రిని కలిసి రైతాంగ పరిస్థితులను వివరించారు. ఈ విధంగా ఉందని వరికి మద్ధతు ధర కావాలని పార్లమెంటర్ సభ్యులు, కేంద్ర మంత్రులు, మన ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది.
మ. 12.10

తర్వాత అఖిలపక్షాల వారిని తీసుకువెడతామన్నారు. దానికి కూడా ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. నేను మొదట వెళ్లి మాట్లాడి వచ్చాక, అంతగా కాకపోతే అఖిలపక్షాన్ని తీసుకు వెడదాం అన్నారు. రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక ఈ రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి చూసి, మద్దతు ధర

కావాలన్నపుడు కూడా ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మూడు ప్రాంతాలలో రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ఇన్‌పుట్ సబ్సిడీలు కానివ్వండి, ఇరిగేషను గాని, వేరియస్ సీడ్సు సబ్సిడీల ద్వారా మైక్రో ఇరిగేషన్ పవర్ సబ్సిడీలు, పంటల బీమా ద్వారా గానీ, ఇన్ని రకాల పథకాలు, సాగునీటి ప్రాజెక్టుల గురించి దశల వారీగా కేంద్రం మీద వత్తిడి తీసుకువచ్చారు. అందుకు ముఖ్యమంత్రి గారిని అభినందించాలి.

అధ్యక్షా, ఈ రోజు నేను విమర్శించదలచుకోలేదు. 2001లో వరికి మద్దతు ధర రూ.50 లు పెంచాలని, అప్పటి ప్రధాని వాజ్‌పేయి గారి వద్దకు ఇప్పుడున్న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు, చౌతాలా, బాదల్ గారు వెళ్లి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఆనాడు బాదల్, చౌతాలా గార్లు చాలా గట్టిగా మాట్లాడి ప్రయత్నం చేశారని పత్రికలలో చూశాము. చంద్రబాబు నాయుడు గారు అక్కడికి వెళ్లినా జస్ట్ కూర్చుని రావడం తప్ప, వాళ్లిద్దరూ మాట్లాడినంత కూడా ఆ రోజు వీరు మాట్లాడలేదు.

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

నేను 1983 నుంచి రాజకీయాలలో ఉన్నాను. ఆ రోజుకు మీరు పుట్టారో లేదో మరి. ఆ రోజు చౌతాలా, బాదల్ గారు గాని గట్టిగా మాట్లాడినట్లుగా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడలేదని పత్రికలలో వచ్చిందనే చెబుతున్నాను. మేము విన్నాం. మేము పక్కన కూర్చోలేదు. కాని ఆ రోజు వారు మొత్తం రూ.60 సబ్సిడీ తీసుకురావడానికి నానా కష్టాలు పడితే ఈ రోజు రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చేక ఈ 3 సంవత్సరాలలో సబ్సిడీ రూ.145 తీసుకురావడం జరిగింది. అదే విధంగా ఆ రోజు ఎన్‌డిఎ ప్రభుత్వం ఉండగా 1999 నుంచి 2004 వరకూ రూ.60 మాత్రమే సపోర్టు ప్రైస్ రావడం జరిగింది. అప్పుడు కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం, రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నపుడు 2003-04లో కనీస మద్దతు ధర పెంచనే లేదు. మరి నిన్న గాక మొన్న ముగిసిన రబీ వరికి క్వింటాలుకు రేటు రూ.650 మాత్రమే. ఆ రోజు కూడా ఇది పొలిటికలైజ్ చేయాలనేది మా ఉద్దేశ్యం కాదు. కాకపోతే, ఆ రోజు రబీ గురించి ఒక్క మాట చంద్రబాబు నాయుడు గారు ఏ మాత్రం నోరు తెరవలేదు.

ఈ రోజు నాకు చాలా సంతోషంగా ఉంది. సంతోష పడుతున్నాను కూడా. ఎందుకంటే ఈ రోజు రైతాంగం గురించి పుట్టిందండీ ఈ పార్టీ. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు క్షేమమే మా శ్రేయస్సు అని ఆ రోజు రాజశేఖర రెడ్డి గారు అపోజిషన్ పార్టీ లీడరుగా ఉన్నప్పుడు మీ ముందే చెప్పారు. ఈ రోజు కూడా అదే ధ్యేయంతో , అదే పట్టుదలతో కార్యక్రమాలన్నీ కూడా చేస్తున్నారు. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత , ఈ సంవత్సరానిది నేను ఎగ్జాంపుల్ చెబుతున్నాను. ఈ రోజు 2007-08 లో రైతులకు రుణాలు రూ. 23 వేల కోట్లు ఇచ్చాం అధ్యక్షా. అలాగే విత్తనాల సబ్సిడీ రూ. 200 కోట్లు ఇచ్చాము. మైక్రో ఇరిగేషన్‌కు రూ. 400 కోట్లు ఇచ్చాం . హెక్టారుకు విద్యుత్ సబ్సిడీ రూ. 2 వేల కోట్లు ఇవ్వడం జరిగింది. అదే విధంగా 2007-08 లో రూ. 450 కోట్లు ఇవ్వడం జరిగింది. పంటల బీమా కోసం రూ. 500 కోట్లు ఇవ్వడం జరిగింది.

(అంతరాయం )

అధ్యక్షా, చేసింది చేసినట్లు చెబుతున్నాం . ఏమీ కాగితాల మీద పెట్టింది కాదు. నేననేది ఈ రోజు పంటల బీమా పథకం దరిదాపుగా రూ.540 కోట్లు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఒకసారి చూడండి, రఘువీరా రెడ్డి గారు ఏ జిల్లాలో అయితే అనౌన్సు చేశారో ఆ జిల్లాలో పంటల బీమా పథకం ఏ విధంగా

డిస్ట్రిబ్యూట్ చేశారో ఒక్కసారి కనుక్కోమని నేను అడుగుతున్నాను. అదే విధంగా హార్టీ కల్చర్ కింద రూ.213 కోట్లు , రైతుల ఋణాలపై వడ్డీ రద్దు రూ.200 కోట్లు , జలయజ్ఞం కింద రూ.13 వేల కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, ఇన్ని కార్యక్రమాలు చేస్తూ, ఈ రోజు రైతుల కోసం కష్టపడుతూ వుంటే, రైతుల కోసం ప్రతి క్షణం ఆలోచిస్తూ వుంటే, నేను ఒకందుకు సంతోషిస్తున్నాను. ఈ సభలో నేను 1994 నుంచి, 99 వరకూ ఉన్నాను. 1999 నుంచి 2004 వరకూ నేను సభలో లేను. అయినప్పటికీ ఆ రోజు అసెంబ్లీ ప్రొసీడింగ్సు ఫాలో అవుతూ వుండేవాడిని. ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి హోదాలో 2001 మార్చి 28వ తేదీ శాసన సభలో వ్యవసాయోత్పత్తుల గిట్టుబాటు ధర గురించి ఏమన్నారో ఒకసారి నేను చెబుతాను. '' ఒక క్రైసిస్ మూమెంట్ ఉన్నపుడు కొంతమంది వ్యాపారులు ఎక్స్ప్లాయిట్ చేసే అవకాశం ఉంటుంది. అవసరమైతే మంచి ధర వచ్చే వరకు రైతులు వెయిట్ చేయవలసి వుంటుంది. ఇబ్బందులు ఉన్నాయి, లేవనడం లేదు. ఎప్పుడైతే ఇబ్బందులు ఉన్నాయో రైతాంగాన్ని కూడా మనం ఎడ్యుకేట్ చేయాలి. మంచి ధర వచ్చే వరకూ ఆగమని చెబితే తప్పకుండా న్యాయం జరుగుతుంది. ఇలాంటి సమస్యలు పెట్టుకుని అనవసరంగా అన్నింటినీ రాజకీయాలు చేయవద్దు. చేస్తే, అసలు సమస్యలు కనుమరుగయ్యే పరిస్థితి వస్తుంది. ఈ సభలో మనందరం ఉన్నాం. రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం. మద్దతు ధర వచ్చే వరకూ అన్ని విధాలా సహకరిస్తాము '' అని ముఖ్యమంత్రి గా ఉన్నపుడు ఇదే సభలో చెప్పారు.

మ.**12.20**

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

దయాకర్ నేను రికార్డులలో వున్నదే చెబుతున్నాను. మీకు అవకాశం ఇచ్చినప్పుడు మాట్లాడండి. మీ నాయకుడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ హౌస్ ప్రొసీడింగ్స్ నేను టీవీల్లో చూశాను. నోట్ చేసుకున్నాను. అసెంబ్లీ రికార్డులలో వున్న దానినే నేను చదివి వినిపించాను తప్ప నా సొంతంగా ఏమీ చెప్పలేదు. నేను ఇంకొక మాట చెబుతున్నాను. అధికారంలో వున్నప్పుడు ఒక మాట ప్రతిపక్షంలో వున్నప్పుడు ఒక మాట మాట్లాడుతున్నారు. ఇవ్వాళ మిమ్మల్ని అదే అడుగుతున్నాం. మీరు రాజకీయాలు చేయకండి. రైతులనే వారు ఒకే కుటుంబం. ఒకేకులం. వారి గురించి మనందరం పోరాడవలసిన అవసరముందని చెబుతున్నాను. నేను ఇంకొక దానికి కూడా సంతోషిస్తున్నాను. గతంలో ఈ సభలో రైతుల గురించి వద్దు, హైటెక్ సిటి గురించి, బిజినెస్ స్కూల్స్ గురించి ఆలోచిద్దామనే వారు ఇవ్వాళ రైతుల గురించి మాట్లాడుతున్నారు. కొందరికి కొన్నివిషయాలు, కొంతమంది వ్యక్తులు స్ఫూర్తి నిస్తాయి. ఇవ్వాళ రాజశేఖర రెడ్డి గారు రైతుల గురించి చెప్పే మాటలు, చేసే కార్యక్రమాలు చాల మందికి స్ఫూర్తినివ్వడం నాకు చాలా ఆశ్చర్యంగా వుంది. ఎందుకంటే.......

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అవును. అవన్నీ కూడా డిస్కస్ చేద్దాం....... నేను ఇంకొక మాట చెబుతున్నాను. నేను తొమ్మిది సంవత్సరాల కాలంలో చూశాను. దాదాపు ఎనిమిది కోట్ల జనాభా వున్న మన రాష్ట్రంలో దరిదాపు ఏడు కోట్ల మంది వరకు రైతాంగం మరియు వ్యవసాయం మీద ఆధారపడిన వారున్నారు. వారు అధికారంలో వున్నప్పుడు ఏనాడూ ఆ రైతాంగం గురించి పట్టించుకోనేలేదు. నేను ఎమ్ఎల్ఏగా వున్నప్పుడు ఆయన సిఎమ్గా వున్నారు. ఎమ్ఎల్ఏగా ఆయన వద్దకెళ్లి బుడమేరు మాడర్నయిజేషన్ గురించి చెప్పాను. దానిని పట్టించుకోకుండా పక్కన పెట్టారు. ఈనాడు అపోజిషన్లో వుండి పొలాల దగ్గరకెళ్లి రైతులు నాట్లు ఏవిధంగా వేస్తున్నారు.......

వ్యవసాయ పనులు చేస్తున్న వ్యవసాయ కూలీల దగ్గరకెళ్లి ఏమ్మా మీ సమస్యలేమిటి..... మిమ్మల్ని ఏవిధంగా ఆదుకోవాలి..... అని అడగడం చూస్తుంటే ..... ఇన్నాళ్లకు ఆయనకు జ్ఞానోదయమైనందుకు చాలా సంతోషంగా వుంది. రైతాంగం పట్ల ఇప్పుడు వారికి కలిగిన జ్ఞానోదయాన్ని నేను కాదనడం లేదు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

దయాకర్ నేను అనేది ఒకటే. రైతాంగం పట్ల ఇప్పటికైనా సింపతీ చూపకపోతే వారిని మోసం చేసినట్లే. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో ఒకసారి కూడా రైతాంగం పట్ల ఏనాడైనా సింపతీచూపించారా అని అడుగుతున్నాను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

వున్న నిజాలు చెబుతున్నాను. ఇవి వాస్తవాలు కాదా? వాస్తవాలు చెబితే మీకు నచ్చదా? ఎవరు అధికారంలో వున్నా ఏ కార్యక్రమాలు చేసినా రైతులకు మేలు జరగాలి. ఇవ్వాళ అపోజిషన్‌లో వుండగా రైతుల గురించి ఆలోచించడం కాదు. అధికారంలో వున్నప్పుడు రైతుల గురించి ఏమి మేలు చేశామన్నది కూడా ఆలోచించుకోవాలి......

(కాంగ్రెస్ మరియు తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీనోముల నర్సింహయ్య: అధ్యక్షా, వారేమో మద్దతు ధరల మీద చర్చ మొదలుపెట్టారు. చర్చ మొదలు పెట్టిన తరువాత గతంలో అధికారంలో వున్న వారి వైఫల్యాలను ప్రస్తావిస్తున్నారు. వారికి అవకాశం ఇచ్చారు. వారు మాట్లాడుతున్నారు. వారికి వాక్‌స్వాతంత్ర్యం వుంది కాబట్టి వారు మాట్లాడుతున్నారు. నేను కాదనడం లేదు. రైతులకు సంబంధించి వారి సమస్యల గురించి, వారి పంటలకు మద్ధతు ధరల గురించి ప్రభుత్వం వైపు నుంచి కాని ప్రతిపక్షం వైపు నుంచి కాని ఏవైనా సలహాలు, సూచనలు చేస్తే బాగుంటుంది. మా దివాకర్ రావుకేమైందో అరుస్తున్నారు. మద్ధతు ధరల గురించి కనీసం సిఎల్‌పిలో కూడా చర్చించలేదు ఇంతవరకు. మద్ధతు ధరల గురించి మీ స్పష్టమైన వైఖరి ఏమిటో చెప్పకుండా అరవడం దేనికి? నేనదేమంటే రైతుల సంక్షేమం గురించి అటువైపు నుండి కాని ఇటువైపు నుండి కాని సలహాలూ, సూచనలూ రావాలే కాని ఈ అరుపులు ఎందుకు? చీఫ్ విప్ కిరణ్ కుమార్ రెడ్డి గారు ఈ అంశంపై ఈ రోజైనా ఒక కన్‌క్లూజన్‌కు వచ్చేలా చేయకుండా వెనకవైపు నుంచి ఏమో మాటలు చెబుతున్నారు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: ఈ అంశంపై గౌరవ సభ్యులందరూ తమ తమ అభిప్రాయాల గురించి మాట్లాడిన తరువాత ప్రభుత్వ వైఖరి ఏమిటన్నది మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు చెబుతారు. ప్రభుత్వం వైఖరి మీ మీ అభిప్రాయాలకు వ్యతిరేకంగా వున్నట్లు మీరు భావిస్తే అప్పుడు మీ మీ అభిప్రాయాలు చెప్పడానికి మీకు అవకాశం వుంటుంది. సభ్యులు మాట్లాడుతున్నప్పుడు వారిని మాట్లాడనివ్వకుండా అడ్డుపడుతూ ఇతర సభ్యులు మధ్యలో ప్రతి జవాబులు చెప్పకుండా సహకరించాలని పదే పదే చెప్పడం జరుగుతున్నది. వారు మాట్లాడుతున్నది వాస్తవాలా, అవాస్తవాలా అన్నది ఎవరి గురించి ప్రస్తుతం చర్చ జరుగుతున్నదో ఆ రైతాంగం కాని, ప్రజలు కాని గమనిస్తున్నారు కాబట్టి వారే ఖచ్చితంగా నిర్ణయిస్తారు. సభ్యులు మాట్లాడడానికి ఇక్కడ అవకాశం ఇచ్చినప్పుడు ఆ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకొని సభా సమయం వృథా కాకుండా మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్ః మేడమ్‌స్పీకర్, సోదర శాసనసభ్యులు శ్రీ నోముల నర్సింహయ్య గారు సీనియర్‌సభ్యులు. వారు చెప్పిన దానిని నేను కాదనడం లేదు. తెల్లారి లేస్తే రైతుల గురించి, వారి సంక్షేమం గురించి మాట్లాడుతూ, ప్రతి పైసా కూడా వారి కొరకే ఖర్చు చేయాలని మా పార్టీ వారు మాట్లాడేటప్పుడు చెప్పడంతో పాటు మా కార్యక్రమాల గురించి కూడా చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు నర్సింహయ్య గారు వారి పక్కనే వున్నారు. అప్పుడు వారు ఇవే సలహాలూ, సూచనలూ వారికి ఇచ్చివుంటే నేను చాలా సంతోషించేవాణ్ణి. ఇవ్వాళ ఈ ఎమ్ఎస్‌పి అనేది రాష్ట్ర సమస్య. దేశ సమస్య. దాని మీద మనం కాన్‌సంట్రేట్ చేయాలి. అందరూ స్పందించాలి. మనందరం ఆలోచన చేయాల్సిన అవసరముంది.

మ.12.30

ఇది అన్ని పక్షాల వారు కలసికట్టుగా చేయవలసిన అవసరం వుంది. రాజశేఖర్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు గురించి పట్టించుకోకపోవడమేమిటి? ఆనాడు రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్షంలో వున్నపుడే చెప్పారు ప్రాజెక్టులు కడతామని . దానికి ఎన్ని అడ్డంకులు? పులిచింతల కడతామంటే కోర్టుకెళ్లడం, పోల వరం ప్రాజెక్టు కడతామంటే దానికీ కోర్టుకెళ్లడం .......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం .)

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః మధ్య మధ్యన సరిదిద్దడానికి నేనెవరినండీ? సభ్యులు మాట్లాడినపుడు వినండి, మళ్లీ మీరు మాట్లాడినపుడు ఆ సభ్యులు ఇలా మాట్లాడారు, అది సరికాదని చెప్పి సరిదిద్దుకోండి . ప్రభుత్వం సమాధానం చెప్పేటపుడు సరిదిద్దుకుంటుంది. మాట మాటకు, అడుగు అడుగుకు సమాధానం దొరకాలంటే ఎలా దొరుకుతుందండీ?

శ్రీ దేవినేని రాజశేఖర్ ః మేడమ్ స్పీకర్, నేను ఎవ్వరినీ విమర్శించడం లేదండీ, ఇంతకు ముందు గౌరవ సభ్యులు జనార్థన్‌రెడ్డిగారు అన్నారు . రాజశేఖర్ రెడ్డిగారికి టిఆర్‌యస్ వాళ్లు వార్నింగ్ ఇచ్చారు, మా ఎమ్మె ల్యేలు వార్నింగ్ ఇచ్చారు, విప్లవ పార్టీలు వార్నింగ్ ఇచ్చాయి. కానీ అన్న మాట ప్రకారం, ఎవ్వరికీ భయపడ కుండా, దడవకుండా ఈరోజు పనులు చేయించే సత్తా రాజశేఖర్ రెడ్డిగారికి వుంది కాబట్టే అది జరుగుతోంది . మేడమ్, మీకు గుర్తుందో లేదో 1999 లో ఎవరో ఒక ఎమ్మెల్యే వచ్చి అడ్డు పడ్డాడని అంతకు ముందు కోటి రూపాయలున్న బడ్జెటును ఐదు లక్షలకు కుదించి అక్కడ వున్న మిషనరీని కూడా తరలించిన మాట వాస్తవమా కాదా అని సోదరులను అడుగుతున్నాను. ఆరోజు మీరెందుకు భయపడ్డారని అడుగుతున్నాను. ఈరోజు మేము పోలవరం కడుతున్నాం, అయితే కోర్టుకు కొంతమంది వెళుతున్నారు. ఇప్పుడు అపోజిషన్‌లో వున్న వాళ్లు – పై రాష్ట్రాల వారితో ప్రభుత్వంలో వున్న వాళ్లు కుమ్మక్కయ్యారని చెప్పే దురదృష్టం మన రాష్ట్రానికే పట్టింది. ఈరోజు జలయజ్ఞం ద్వారా .............

డాక్టర్ నాగం జనార్థన్ రెడ్డి (నాగర్ కర్నూల్)ః ఆయన మాట్లాడుతున్న దానికి, వరి మద్దతు ధరకు ఏమైనా సంబంధం వుందా మేడమ్? కావాలనుకుంటే ఆయన బంజారాహిల్స్‌లో తీసుకున్న భూమి విషయంపై మాట్లాడుదాం .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః చర్చ ఏ విషయం మీద జరుగుతోందో అందరికీ తెలుసు కదా . మీరందరూ లేచి ఎవరికిష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడితే ఎలా?

శ్రీ దేవినేని రాజశేఖర్ : రైతాంగానికి మద్దతు ధర అన్నది ఇరిగేషన్ సదుపాయాలను బట్టే ఉంటుంది. ఇరిగేషన్ సదుపాయం వుండి, దిగుబడి వుంటేనే, ఆ దిగుబడి వస్తేనే అప్పుడు మనం మద్దతు ధర గురించి అడుగుతాం . యంయస్‌పి అన్నది దేశ సమస్య . ఈ రాష్ట్రంలో వున్న పరిస్థితులు, ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల గురించి చెప్పవలసిన పరిస్థితి వుంది.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ఐదు నిముషాలలో ముగించండి.

దేవినేని రాజశేఖర్ : వాళ్లు మధ్యలో డిస్టర్బ్ చేయడం వల్ల నాకు ఇబ్బంది కలుగుతోంది.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మధ్య మధ్యలో టైమ్ వేస్టు చేసుకుంటూ, ఎక్స్‌ట్రా టైము అడిగితే ఎలా? ఇచ్చిన టైము వేస్టు చేయకుండా సద్వినియోగం చేసుకోండి.

శ్రీ దేవినేని రాజశేఖర్ : నాకు ఇచ్చింది అర గంట, ఇంకా అరగంట కాలేదు మేడమ్.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మీరు మాట్లాడడం ఎంత సేపైందని అంటారు? అర గంట మీద ఐదు నిముషాలు ఎక్కువైంది. మరొక ఐదు నిముషాల సమయం ఇస్తున్నాను, మాట్లాడండి. మధ్యలో జవాబులు చెబుతూ వెళితే ఎలాగండీ?

శ్రీ దేవినేని రాజశేఖర్ : ఈరోజు రైతాంగానికి మద్దతు ధరను అందించడానికి కావలసిన పూర్తి మద్దతును మేము తెలుపుతున్నాం . మేడమ్, మీకు గుర్తుండే ఉంటుంది, ఆరో తారీఖు నాడు గౌరవనీయులు ప్రతిపక్ష నాయకులు గంట, గంటన్నర సేపు మాట్లాడారు. మేమెవ్వరమూ అభ్యంతరం పెట్టలేదు. అన్ని విషయాలు చెప్పారు వారు, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి చెరకు రైతుల పరిస్థితి తదితర విషయాలన్నీ వారు చెప్పారు. మేమంతా కూడా ఏమాత్రం డిస్టర్బ్ చేయకుండా విన్నాం . నేను ఈరోజు చెబుతున్నది కూడా రైతాంగం విషయంలో రాజకీయం చేయవద్దనే . ఏదైతే వారు ఆనాడు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఈ శాసన సభలో చెప్పారో, ఈరోజు రైతాంగం సమస్య వచ్చేసరికి ఇది పార్టీల సమస్య కాదు, రైతు సమస్య అన్నది ఒక కుటుంబం సమస్య లాంటిది, అందరూ కలసికట్టుగా పోరాడాలి, మనమందరమూ కలసి సెంట్రల్ గవర్నమెంటు మీద ఒత్తిడి తీసుకరావాలి. వరి, చెరకు, మినుములు, మొక్కజొన్న ఏవైనా సరే, స్వామినాథన్ కమిషన్ ఏవైతే 13 వెరైటీలను రికమెండ్ చేశారో వాటికి మద్దతు ధర కావాలని కోరడమే మా ఉద్దేశ్యం . ఇందులో రాజకీయాలు చేయడం ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నాను. రాజశేఖర్ రెడ్డిగారు ఎక్కడ దొరుకుతారా, ఏవిధంగా దీన్ని రాజకీయం చేయాలి, ఈ రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డిగారు ఒక బలమైన నాయకునిగా వున్నాడు కాబట్టి ఆయనను ఏవిధంగా వీక్ చేయాలనే ఆలోచిస్తున్నారు. గతంలో వాళ్లు చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటున్నారని చెబుతున్నాను. వాళ్లు ఆరోజు ఏమాత్రం ఆలోచించినట్లయితే, తొమ్మిది సంవత్సరాల కాలంలో ఏదైనా చేసి వున్నట్లయితే, ఆరోజు వారు నడుపుకున్నటువంటి కేంద్ర ప్రభుత్వంతో గట్టిగా మాట్లాడినట్లయితే , ఈరోజు రైతాంగానికి ఈ పరిస్థితి వచ్చేది కాదని చెబుతున్నాను. ఈరోజున్న యుపిఏ ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాదు. అందరి సపోర్టుతో అక్కడ ప్రభుత్వం నడుస్తోంది. ఇక్కడ అన్ని పక్షాల వాళ్లు, మనమందరమూ కలసికట్టుగా , గట్టిగా పోరాడితేగానీ సాధ్యం కాదు. ఈరోజు గోధుమకు వెయ్యి రూపాయలు

ఇవ్వడం , అదే విధంగా వరికి కూడా ఇప్పించాలన్నదే మా ప్రయత్నం . కోస్తా జిల్లాలలో, రాయలసీమ జిల్లాలలో, అదే విధంగా నేడు తెలంగాణా జిల్లాలలో కూడా రైతులు వరిని ఎక్కువగా పండిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో మనమందరమూ కూడా ప్రభుత్వం తరపున ఒక తీర్మానం చేసి అన్ని పక్షాల వాళ్లం ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారి మీద ఒత్తిడి తీసుకొచ్చి రైతులకు న్యాయం చేయాలని నేను అనుకుంటున్నాను. ఆ రోజున చెరకు రైతులు రూ. 20 లు, ప్రభుత్వం రూ. 40 లు టన్నుకు ట్రాన్స్‌పోర్టు క్రింద చెల్లించవలసి వుండేది. ఈరోజు రాజశేఖర్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 60 లు నేరుగా రైతుకే ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పద్ధతి దేశంలో ఏరాష్ట్రంలో లేదు. ఈరోజు రాష్ట్రంలో షుగర్ ఫ్యాక్టరీస్ యాజమాన్యాలతో మాట్లాడి టన్నుకు వెయ్యి రూపాయలకు బదులు పన్నెండు వందల రూపాయలు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. దురదృష్టమేమంటే, మన దేశాన్ని ఇతర దేశాలతో పోల్చుకుంటే – అటు అమెరికాలో దాదాపు 20 నుంచి 70 శాతం వరకు రైతులకు సబ్సిడీ ఇస్తున్నారు. అదేవిధంగా ఇటలీలో 30 శాతం ఇస్తున్నారు. జపానులో 35 శాతం వరకు రైతులకు సబ్సిడీ ఇస్తున్నారు. మనకన్నా పేద దేశమైన బంగ్లాదేశ్‌లో కూడా రైతులకు 25 శాతం వరకు సబ్సిడీ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకుంటూ ఒడ్డున వేసే ఉద్దేశ్యంతో ఆ ప్రభుత్వాలు చేస్తున్నాయి. మనం కూడా ఈరోజు ఆ దిశలో ఆలోచించవలసిన పరిస్థితి వచ్చింది. ఆలోచన చేసి తప్పకుండా మద్దతు ధర సాధించడానికి అన్ని పక్షాలు కలసికట్టుగా పని చేస్తాయని, ఒక తీర్మానం చేసి మన్మోహన్ సింగ్ గారి మీద ఒత్తిడి తీసుకరావాలని నేను ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.40

శ్రీ ఇ. రాజేందర్(కమలాపూర్): అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలోని రైతాంగం బాధలు, గాధలు చర్చించడంలో భాగం పంచుకున్నందుకు నాకు సంతోషంగా ఉంది. ఇన్ని సంవత్సరాల తరువాత అయినా రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు రైతాంగం సమస్యలు తీరాలని, రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధరలు రావాలని ఏకాభిప్రాయంతో ముందుకు రావడం చాలా శుభపరిణామంగా భావిస్తున్నాము. ఈ రోజు రిలయన్స్ పండ్ల దుకాణాలలో ఆర్గానిక్ మాన్యూర్ అని అంటున్నారో మా చిన్నతనంలో వ్యవసాయం చాలా బాగుంది. గ్రీన్ రెవల్యూషన్ రాకముందు వ్యవసాయం అంటే చాలా గొప్పగా ఉండేది. ఆ రోజు ఇన్ని కష్టాలు, కడగండ్లు, బాధలు, ఇన్ని రకాల ఆత్మహత్యలు లేవు. ఆనాడు చాలా గొప్పగా ఉండేది. ఆ రోజు మాకు హైబ్రిడ్ వంగడాలు , క్రిమి సంహారక మందులు, కెమికల్ ఎరువులు లేవు. మా విత్తనాలు, మా భూములలో ఉండేవి. మా ఎరువులు మా పంట పొలాల వద్ద గొయ్యిలలో ఉండేవి. ఇంకా కావాలంటే కంచెల వద్ద వెంపలాకు, పాల పొడిసి ఆకు ఉండేవి. ఆనాటి మా వ్యవసాయం చాలా గొప్పగా ఉండేది. అది ఈ రోజు మటుమాయం అయింది. ఆనాడు మా ప్రాంతాల్లో పెండ్లి సంబంధాలు కుదరాలన్నా , ఎన్ని ఎకరాల భూమి ఉంది? ఎన్ని నాగళ్లు ఉన్నాయి? ఎన్ని పశువులున్నాయి? ఎన్ని గడ్డి వాములున్నాయో చూసే వారు. ఆనాడు ఉద్యోగం చేసే వారంటే సంబంధం కుదరాలంటే 25 వతేది వస్తే వారికి అప్పులు అని పెండ్లిళ్లు కుదరటం కష్టంగా ఉండేది. ఆనాటి పరిస్థితి , ఈనాటి పరిస్థితి చూస్తే ఎంతో వ్యత్యాసం ఉంది. ఈనాడు అటెండర్ అయినా పెండ్లి సంబంధం కుదురుతుంది కాని వ్యవసాయం చేసే వాడికి పెండ్లి సంబంధం కుదిరే పరిస్థితి లేదు. 60 సంవత్సరాల చరిత్రలో రైతాంగం బ్రతుకులు ఎంత ఛిద్రం అయ్యాయో ఈ ఒక్క నిదర్శనం చాలు. రైతాంగం ఆత్మహత్యలు కోకొల్లలుగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి ధర నిర్ణయించలేకపోయినా, కేంద్ర ప్రభుత్వం పూర్తి అజమాయిషీ చెలాయించినప్పటికీ , రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఆత్మహత్యల పరంపర కొనసాగుతున్నాయి. ఈ ఆత్మహత్యలు ఆపాలని అనుభవం ఉన్న శాస్త్రవేత్తల నాయకత్వంలో జయంతీఘోష్ కమీషన్, జస్టిస్ రామ్ చెన్నారెడ్డి కమీషన్, డా. స్వామి నాథన్ కమిషన్

వేయడం జరిగింది. ఈ ధరల కోసం శాస్త్ర వేత్తల నాయకత్వంలో కమీషన్‌లు వేశారు. ఆ రిపోర్టులు స్పష్టంగా చెబుతున్నాయి. అది సలహా కాదు. అది సమగ్రమైన రిపోర్టు ఇచ్చిన విషయం మన కళ్ల ముందు ఉంది. ఈ రోజు ప్రభుత్వం ఆ రిపోర్టులను ఆధారం చేసుకోకుండా తూతూ మంత్రంగా చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఇది సరిపోతుందని పంపారంటే ఆ రిపోర్ట్సు మీద అవగాహన లేకనా, అవి పరిశీలన చేయనప్పుడు ఎందుకు ఇవ్వాలని అడుగుతున్నాను. ఎప్పుడైతే ప్రపంచీకరణ మొదలైందో, గ్యాట్ మీద, డంకెల్ ప్రతిపాదనల మీద సంతకం పెట్టారో, ఆనాడే రైతు మరణ శాసనం మీద సంతకం పెట్టినట్టు అని ఎంత మంది వ్యతిరేకించినప్పటికీ 1990లో ప్రణబ్‌ముఖర్జీ సంతకం పెట్టారు. ఆ తెల్లారి నుండి వారికి కష్టాలు మొదలు అయ్యాయి. వ్యవసాయం మీద ఇంట్రస్ట్ పోయింది. 4.7 శాతం ఉన్న వ్యవసాయం 2.3 శాతమునకు పడిపోవడానికి కారణం ప్రపంచీకరణ, గ్లోబలీకరణ, ప్రయివేటీకరణ కావచ్చు. విమర్శ కోసం కాదు కాని వాస్తవాలు మాట్లాడినప్పుడు తప్పకుండా మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఎప్పుడైనా, ఎవరికైనా తప్పులు దొర్లవచ్చు, కొంత నష్టం జరగవచ్చు. కాని నిజాయితీగా మా వల్ల మా తప్పుడు నిర్ణయాల వల్ల ఇంత నష్టం జరిగిందని ఆత్మపరిశీలన చేసుకుంటే బాగుంటుంది. ప్రజలకు సంజాయిషీ ఇచ్చుకొని మేము మారామంటే బాగుంటుంది. శాస్త్ర విజ్ఞానం ఇంత అభివృద్ధి చెందినప్పటికీ గ్రామీణ ప్రాంతాల రైతుల ఆత్మహత్యలు ఆపలేకపోతున్నామని రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు అంటున్నారు. ప్రజలు అసయించుకుంటున్నారు. ప్రజలు నవ్వుకుంటున్నారు. 60 సంవత్సరాల చరిత్రలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎందుకు ఛిన్నాభిన్నం అయింది? మార్పులు వస్తున్నాయని అంటున్నారు. గ్లోబలీకరణ, ప్రయివేటీకరణ వల్ల అన్ని సమస్యలు తీరుతాయని అన్నారు. వెంటనే సమస్యలు తీరలేదంటే, దీర్ఘకాలిక దృష్టితో చేస్తే రాబోయే కాలంలో గొప్ప మార్పులు వస్తాయని చాలామంది చెప్పారు. ఇన్ని సంవత్సరాల తరువాత అభివృద్ధి , గ్లోబలీకరణ, ప్రయివేటీకరణ అంటే రైతాంగం ఆత్మహత్యలు చేసుకోవడమా అని అడుగుతున్నాను. ఇన్ని కమీషన్‌లు వేసి, వాటి వివరాలను తర్కించుకోకుండా , వాటిని అమలు చేయకుండా ఆచరణలో సాధ్యం కాదు అంటే ఎలా? మీరెంత, మీరెంత అని మాట్లాడవలసిన అవసరం లేదు. ఇప్పటికైనా రైతాంగానికి మంచి ధరలు ఇవ్వాలని ఈ సభ యునానిమస్‌గా తీర్మానం చేస్తుందని ఆశిస్తున్నాను. పోయిన సంవత్సరం పసుపు పంట గురించి అనేకసార్లు రైతాంగంతో కలిసి నిజామాబాద్‌లో మహారాస్తారోకో చేశాము. ఆనాడు ముఖ్యమంత్రిగారికి చెప్పాము. సత్యనారాయణ గారు మంత్రిగా ఉన్నారు, వారికి కూడా చెప్పాము. ఇన్ని కమీషన్స్ వేసిన తరువాత రైతు ప్రభుత్వం అని చెప్పిన తరువాత దీని గురించి స్పందించకపోతే రైతాంగానికి రాంగ్ సైన్ వెళ్లే ఆస్కారం ఉంది. భారత దేశంలోనే పసుపు పండించే ఏకైక జిల్లా నిజామాబాద్ జిల్లా. వారికి సాయం చేయకపోతే ఆ జిల్లా కూడా పసుపు పండించలేని పరిస్థితి వస్తుంది. ఎన్ని సార్లు చెప్పినా ఒక్క పైసా కూడా పెంచకుండా కాలం గడిపాము. పోయిన సంవత్సరం చెరకు రైతులు పంట కొట్టి వేసే దిక్కు లేక రైతాంగం అంతా పంటల పొలాలను కాలపెట్టుకునే పరిస్థితి వచ్చింది. గత సంవత్సరం ర.1170 నుండి రు.1250 ఇస్తేనే రైతాంగం ఆత్మహత్యలు క్లొనసాగాయని చర్చించినప్పుడు ఈ సంవత్సరం మరల రు.960 ధర నిర్ణయించే ఆస్కారం ఉందని అంటున్నారు. ముఖ్యమంత్రిగారిని కలిస్తే రు.1170 నుండి రు.1250 లకు తగ్గకుండా ప్రయత్నం చేస్తామని అంటున్నారు. కాని పంట చేతికి వచ్చింది. కొన్ని కంపెనీలు క్రషింగ్ మొదలు పెట్టాయి. చెరకు రైతులు బాధపడుతున్నారు. కాబట్టి ధరలు పెంచవలసిన అవసరం ఉంది. ధరలు తగ్గిస్తుంటే నిమ్మకు నీరెత్తినట్టు ఉంటే ఎలా? చరిత్ర క్షమించదు. రైతాంగం అంతా ఆందోళన చేస్తున్నారు. కంపెనీల ముందు తెలంగాణా రాష్ట్ర సమితి నాయకత్వంలో అనేక మంది సమ్మెలు, ధర్నాలు కొనసాగుతున్నాయి. కాబట్టి ఆ సమస్య ఎంతో తీవ్రంగా ఉంది. చెరకుకు టన్నుకు రు.1500 ఇవ్వకపోతే చరిత్ర మనలను క్షమించదు.

మ 12.50

మీకు తెలుసు, ఒకనాడు నిజాం షుగర్ ఫ్యాక్టరీ మన చేతులలో వున్నా కనీస ధరలు నిర్ణయించేటప్పుడు, మన గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు అయ్యో, ప్రయివేటు కంపెనీలు కదా వీటిని నియంత్రించడం కష్టమని వారు చెప్పారు. గతంలో ముఖ్యమంత్రిగా లేనప్పుడు ఈ నిజాం షుగర్ ఫ్యాక్టరీని అమ్ముకోవడంతో ఇది తప్పు, తప్పకుండా సభా కమిటీని వేస్తామని చెప్పి, సభా కమిటీని వేసి, సభా కమిటీ రిపోర్టు ఇచ్చి సంవత్సరం అయింది. కాని ఇంతవరకూ మనం షుగర్ కంపెనీలను బాగుచేసుకోని పరిస్థితి చూస్తూ వుంటే మనకు మాటలు ఒకటి, చేతలు ఒకటి అనుకొనే దుర్మార్గపు పరిస్థితి వుందని చెప్పి ఈ ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అందుకనే చెరకు విషయంలో పదిహేను వందల రూపాయల మద్దతు ధరను ఈ ప్రభుత్వం ప్రకటించాలని, ఈ సభలోనే ప్రకటించాలని, ఎప్పుడో ప్రకటిస్తే లాభం లేదు, రైతాంగానికి నష్టం వచ్చే ఆస్కారం వుందని చెప్పి మనవి చేస్తున్నాను.

అదే విధంగా వరి విషయం అధ్యక్షా. ఈ రోజున వరి విషయంలో క్వింటాలుకు 1088 రూపాయలు చెల్లించాలని స్వామినాథన్ గారు చెప్పారు. వారు ఇంకొక మాట కూడా చెప్పారు. మొన్న మేము ప్ల-కార్డులు పట్టుకొని తెలంగాణా రాష్ట్ర సమితి నాయకత్వంలో ఇక్కడ సభలో నిరశన తెలియజేసినప్పుడు తెలంగాణా మంత్రులే 1200 రూపాయలు కేటాయించాలని చెప్పారు. కాని ఒక దురదృష్టకర, ఒక బాధాకరమైన విషయం మీకు తెలియాలి. అనేక మార్లు ఇదే రాష్ట్ర వేదికల మీద 25 లక్షల కరెంటు కనెక్షన్‌లు వుంటే, తెలంగాణాలో 17 లక్షల కరెంటు కనెక్షన్‌లు వున్నాయని చెప్పారు. కరెంటు కనెక్షన్‌లు దేని కోసం అధ్యక్షా. బావులు తవ్వుకుంటే వుంటాయి, బోర్లు వేసుకుంటే వుంటాయి. లక్షలాది రూపాయలను మా తెలంగాణా రైతాంగం ఈ వ్యవసాయం కోసం పెట్టుబడులు పెట్టారు కాబట్టి ఈ బావుల మీద, బోర్ల మీద వ్యవసాయం చేసుకొనే రైతాంగంనకు రెండువందల రూపాయలు అదనంగా ఇవ్వాలని ఈ రోజు మేము చెప్పలేదు, ఎం.ఎస్.స్వామినాథన్ గారే ఈ ప్రతిపాదన చేశారు. అందుకనే మేము ఈ రాష్ట్రంలో, ఈ ఉమ్మడి రాష్ట్రంలో మీరు వెయ్యి రూపాయల ధర వరికి నిర్ణయించినప్పుడు మా బోర్ల క్రింద, మా బావుల క్రింద పెట్టుబడులు పెట్టి అన్నమో రామచంద్రా అని ఆత్మహత్యలు చేసుకుంటున్న మా జిల్లాలో ఖచ్చితంగా తేడా వుండవలసిందే. ఆ తేడా కేంద్రం చేయకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం అయినా 200 రూపాయలు పెంచి, 1200 రూపాయలు మా వరికి మద్దతు ధర ఇవ్వాలని స్పష్టంగా తెలియజేస్తున్నాను. అంతేగాకుండా ఇవ్వాళ వరి గురించి మాట్లాడుతున్నాను. నేను ఇక్కడే వున్నాను. ఈ రోజున తెలంగాణాలో పండే అతి ముఖ్యమైన పంటలలో నాలుగు పంటలు చాలా ముఖ్యమైనవి. ఒకటి వరి, రెండు పసుపు, మూడు చెరకు, నాలుగు ప్రత్తి, 5 మొక్కజొన్న పంట. ఈ రోజున మొక్కజొన్న పంట గురించి ఎవరూ ఊసెత్తడం లేదు. ఇది మా బాధ, మా గాథ. తెలంగాణా ప్రాంతానికి రిప్రెజెంటు చేస్తున్న మేముగా తప్పకుండా దీని అమలు కొరకు చేయవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, ఒక రైతు ఆత్మహత్య చేసుకుంటే ఆ ఊరికి నేను వెళ్లాను. ఆ ఊరికి వెళ్తే ఆ రైతు పాపం చాలా బాధలో వుండి, తన బాధలు చెబుతున్నాడు. అయ్యా, నేను గతంలో కూలీ చేసుకొనేవాడిని, నాకు వ్యవసాయం వుంటే నా దుంఖం బయటపడుతుందని చెప్పి నేను అనుకున్నాను. అనుకొని ఒక లక్షా ఇరవై వేల రూపాయలు నా సొంత జేబులో వుంటే, ఆ లక్షా ఇరవై వేల రూపాయలకు తోడుగా ఒక లక్ష రూపాయలు రెండు రూపాయల వడ్డీకి తెచ్చుకొని ఇక్కడ ఎకరం భూమిని కొనుక్కోవడం జరిగినదని వారు చెప్పడం జరిగింది.

అంటే అర్థం ఏమిటంటే ఒక ఎకరం అప్పు తెచ్చుకున్న పైసలకు నెలకు రెండు వేల రూపాయల చొప్పున పన్నెండు నెలలకు ఇరవై నాలుగు వేల రూపాయల చొప్పున వడ్డీ అయింది. ఆ ఇరవై నాలుగు వేల రూపాయల వడ్డీ ప్లస్ రెండు పంటలకు గాను పది, పది వేల రూపాయలు వుంది. ఎప్పుడు అనుకున్నా ఇరవై నాలుగు వేల రూపాయలు, నలభై నాలుగు వేల రూపాయలు రెండు పంటలకు రావడం లేదు. ఇవాళ రెండు పంటలు అమ్ముకున్నా కూడా మాకు వచ్చిన డబ్బులు ముప్పయి వేల రూపాయలు మాత్రమే. అంటే పధ్నాలుగు వేల రూపాయలు ప్రతి సంవత్సరమూ నష్టపోతున్నాము. ఇక వేరే దారిలేక ఇవాళ మందు తాగిన పరిస్థితి వచ్చింది. అంటే ఆ పంట పొలం కొనకముందు ఆ రైతు ఎంత చక్కగా వున్నాడో, ఎంత సుఖంగా వున్నాడో, ఎంత సంతోషంగా వున్నాడో, ఎంత నిశ్చింతగా అయితే ఆ రైతు వున్నాడో, ఈ పంట పొలం కొనుక్కున్న తరువాత ఒక లక్షా ఇరవై వేల రూపాయలు సొంత డబ్బులు వున్నా, ఒక లక్ష రూపాయలు అప్పు తెచ్చుకున్న ఖర్మానికి పధ్నాలుగు వేల రూపాయల చొప్పున ప్రతి సంవత్సరమూ అప్పు అయితే మూడు సంవత్సరాలలోపల ఆ మొత్తం, ఆ పంట పొలం అమ్ముకున్నా అప్పు తీరలేదు కాబట్టి ఆత్మహత్య చేసుకునే పరిస్థితిని మనం చూస్తున్నాము.

ఈ రోజున అనేక కంపెనీలను మనం చూస్తున్నాము. ఏ కంపెనీలో అయినా ఒక వస్తువు ఉత్పత్తి అయితే పెట్టుబడి పోగా లాభాలు వేసుకుంటారు. కాని ఇక్కడ రైతాంగం నిజంగానే ఇవాళ రైతు ప్రతి ఎకరం మీదా వడ్డీ, రూపాయి వడ్డీ వేసుకున్నప్పటికీ కూడా ఆ రూపాయి వడ్డీ తీసివేయంగా, మన పెట్టుబడులు తీసివేయంగా ఒక్క రూపాయి కూడా మిగల్లేదు. అందుకనే రైతులకు ఈ రోజు దేశంలో కూడా ఒక బిరుదు మాత్రమే ఇచ్చారు. ఆనాడు సైనికులకేమో జై జవాన్, రైతులకేమో జై కిసాన్ అని చెప్పి ఇవాళ అంటున్నారు. ఒక్కటి మాత్రం సత్యం. ఈనాటి రైతాంగం, వ్యవసాయం చేసే ఒక ఎకరానికి ఐదు వేల నుండి పది వేల వరకూ డబ్బు మరియు తన శక్తి, సామర్థ్యాలను చెమటలుగా పిండి ఈ దేశానికి ధారబోస్తున్న గొప్ప త్యాగమూర్తులు. కాబట్టి తప్పకుండా ఆ త్యాగమూర్తుల కోసం ఒక సరైనటువంటి, ఒక శాస్త్రీయమైనటువంటి, ఒక అవసరమైనటువంటి నిర్ణయం తీసుకోవాలని చెప్పి ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను.

మేడం డిప్యూటీ స్పీకర్ : పది నిమిషాలని ముందే చెప్పాను, తరువాత ఎక్స్‌ట్రా కూడా ఐదు నిమిషాలు ఇచ్చాను. ఇంకా ఐదు నిమిషాలు ఎక్స్‌ట్రా ఇచ్చాను.

శ్రీ ఈ. రాజేందర్ : ఇవాళ ప్రత్తి మార్కెట్‌లోకి వచ్చింది. మీకు తెలుసు. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి అని ఎప్పుడైతే రైతాంగానికి చేతికి వస్తుందో, అప్పుడే ధర పడిపోతుంది. నిన్ననే ఒక ఆర్టికల్ చూశాను. 2,700 రూపాయలు వున్న పల్లికాయ ధర 1800 రూపాయలకు పడిపోతుంది. 2,500 రూపాయలు వున్న ప్రత్తి ధర 1700 రూపాయలకు పడిపోయింది. ఈ రోజున అనేక పంటల విషయంలో కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి లెక్కన అయిపోయింది. కొన్ని మార్పులను తప్పకుండా ప్రభుత్వం ఆమోదించాలి. గతంలో మనకు మనుషులతో వరి కోసుకొనే పద్ధతి వుంది. గతంలో మనం కుప్పలు పెట్టుకుంటున్నాం. మనకు ఎప్పుడు తీరికుంటే అప్పుడు పంటలు కోసుకొని, ఆ పంటను కొట్టుకొని, ధాన్యాన్ని ఇంటిలో నిల్వ చేసుకోడానికి ఆస్కారం వుంది. కాని పరిస్థితులు మారిపోయాయి. పంట చేతికి వచ్చిన నెల లోపలే ఏ పంట అయినా మార్కెట్‌కు పోయే ఆస్కారం వుంది. అంటే రైతాంగం అమ్ముకున్న సందర్భాలలో ధర వుంటుంది. ఎప్పుడైతే ఫార్వర్డ్ ట్రేడింగ్ అని వ్యాపారస్తులలో ఆ ఎకరా పంట పండిస్తే సంవత్సర కాలంలో ఎంత లాభం రైతు సంపాదిస్తాడో అంతకంటే ఎక్కువ రెట్టింపు లాభం ఆ రెండు రోజులలో మార్కెట్‌లో కొనుగోలు చేసినటువంటి

వారు, వ్యాపారస్తులు సంపాదించుకొనే పరిస్థితి వచ్చింది. అందుకనే ఈ రోజున ప్రభుత్వం అంటూ వుంది. యంయస్‌పి.,ని తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. కాని బాధ ఏమంటే ఇవాళ యంయస్‌పి. ఎక్కడా అమలుకావడం లేదు. ప్రభుత్వపరంగా లోన్స్ ఇచ్చిన సందర్భాలు లేవు. ఇప్పటికీ కూడా ఎరువుల షాపులకు లోన్స్ అవడం లేదు. మనకు ప్రయివేటు లోన్స్ ఇస్తారు. వడ్డీ షావుకారు ప్రయివేటు లోన్స్ ఇస్తారు. అధికారులు ప్రయివేటు లోన్స్ ఇస్తారు. ఖరీఫ్‌దారులకు వడ్డీ లోన్స్ ఇస్తారు. ఎప్పుడైతే పెంచేదానికి వచ్చిందో ఈ యంయస్‌పి.లతో సంబంధం లేకుండా వాళ్లు మాత్రం పెంచి కొనుక్కొనే వాళ్లు. మోసం చేసుకొనేటటువంటి పరిస్థితి ఈ రోజున కొనసాగుతుంది. అంతేకాదు, ఈ రోజున మనం ఎన్ని కొనుగోలు సెంటర్లు పెట్టినప్పటికీ, కొనుగోలు సెంటర్లు 1/4 వంతు పంటను మాత్రమే యంయస్‌పి. రేటులో కొనుగోలు చేస్తుంది. మిగతా పంట అంతా కూడా ఇవాళ ప్రయివేటు వ్యక్తుల చేతులలోకి పోతుంది. అంతేకాదు అధ్యక్షా, సిసిఐ. గాని, ఎఫ్‌సిఐ. గాని ఇవాళ ఇవన్నీ వున్నాయి. ప్రతి విషయంలో నేను మా స్వయానుభవం చెబుతున్నాను. ప్రతి విషయంలో సిసిఐ. వున్నప్పటికీ కూడా సిసిఐ. ప్రత్యక్షంగా రైతాంగం దగ్గర పర్చేజ్ చేయదు. ఎవరైతే పదిహేడు వందల రూపాయలకు, పద్దెనిమిది వందల రూపాయలకు మార్కెట్ వుందని ఈ విధంగా కొనుగోలు చేసే ప్రత్తిని చివరకు వాళ్లు రైతాంగం పేరిట సిసిఐ కొనుగోలు చేసేటట్లు చూసుకొని లక్షలాది రూపాయలు వాళ్లు సంపాదించుకుంటున్నారు. రైతాంగానికి మాత్రమే న్యాయం జరగడం లేదు. సజీవ సాక్ష్యం మా మార్కెట్ అధ్యక్షా. అంతేకాదు, ఈనాటికీ కూడా వరి విషయంలో ఎక్కడా కూడా నిల్వ చేసుకొనే గోదాములు లేవు. గతంలో అయితే ఎప్పుడో ఒకసారి పంట పండుతుంది గాని ఇవాళ ఒకటేసారి సరిపడా వస్తుంది. గతంలో కూడా ఈ వచ్చిన పంటకు సరిపడా గోదాములు లేవు. వచ్చినన్నింటినీ కొనుగోలు చేసేటటువంటి మార్కెట్ వ్యవస్థ లేదు. అంతేకాదు, మహిళా సంఘాల నాయకత్వంలో ఏవైతే మనం పెట్టుకున్నామో, ఎన్ని వందల కొనుగోలు కేంద్రాలు పెట్టించినప్పటికీ కూడా అవి సరిపోవడం లేదు అనే సత్యాన్ని మనం గుర్తుంచుకోవాలని తెలియజేస్తున్నాను.

మేడం డిప్యూటీ స్పీకర్ : ముగించడానికి ప్రయత్నించండి.

శ్రీ ఈ. రాజేందర్ : ఇవాళ రైతాంగానికి గతం కంటే ఎక్కువ లోన్స్ ఇస్తామని అన్నారు. అంతేకాదు, గతం కంటే వడ్డీ రేట్లు తగ్గిస్తామని చెప్పారు. నేను ఒక్కటే సూటిగా ప్రశ్నిస్తున్నాను. మీరు ఎన్ని వేల కోట్ల రూపాయలు అగ్రికల్చర్ లోన్స్ ఇచ్చినప్పటికీ కూడా మొత్తం అగ్రికల్చర్ పెట్టుబడిలో ఎంత శాతమో తేల్చిచెప్పమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే ఇవాళ 25 శాతానికి మించినటువంటి మొత్తం పెట్టుబడిలో 25 శాతం కూడా ప్రభుత్వ పరంగా మనం లోన్స్ ఇవ్వలేకపోతున్నాము. ఈనాటికీ కూడా రెండు రూపాయలకు, రెండున్నర రూపాయలకు, మూడు రూపాయలకు అప్పులు దొరకడం వలన ఇవాళ అప్పుల భారం పెరిగిపోయి, రైతాంగం ఆత్మహత్యలు కొనసాగించే ఆస్కారం వుంది. ఇవాళ మనం చూస్తున్నాం. ఇవాళ ఇంత పెరిగింది, ఇంత టెక్నాలజీ వచ్చింది. చదువు ఎట్లా పెరిగిందో తెలిసిందే. వైద్యం ఎట్లా పెరిగిందో మీకు తెలుసు. ఇవాళ రైతాంగానికి కనీస సౌకర్యాలు లేవు, ఈ వ్యవసాయం ఇవ్వడం లేదు.

మ. 1.00

ఒకనాడు ఈ భూమితల్లి ఇతనిని అక్కున చేర్చుకొని అన్నం పెట్టింది. ఈనాడు అదే భూమితల్లి రైతాంగాన్ని కబళించే పరిస్థితి వచ్చింది. జయతిఘోష్ , జస్టిస్ రామచంద్రా రెడ్డి, సామినాధన్ కమీషన్లు గొప్ప ప్రతిపాదనలు చేసింది. ఆ ప్రతిపాదనలు కేవలం మార్కెట్ ప్రైస్ కే పరిమితం కాక, లోన్స్, సబ్సిడీ , ఎరువులు,

గిడ్డంగుల నిర్మాణం కూడా చెపట్టాలని మనవిచేస్తున్నాను. ఎఫ్.సి.ఐ గ్లోబలీకరణతో ఏమవుతుంది. ఈనాడు కూరగాయలను రిలయన్స్ షాప్స్‌లో పెడుతున్నారు. దేశం ఎటు పోతుంది? ఆనాడు పాలించిన వారికి, ఈనాడు పాలించిన వారికి గ్లోబలీకరణ, ప్రైవేటీకరణతో దాని బలాలు ఏమిటో, సుఖం ఏమిటో తెలిసిపోయింది. అమెరికా లాగ, జపాన్ లాగ కాకుండా భారతదేశ ఎకానమీ వ్యవసాయం మీద ఆధారపడింది. వ్యవసాయం చేసుకునే వారు గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్నారు. వారు బాధతో, సంతోషం లేకుండా ఉంటే ఈ దేశం ముందుకు పోయినట్లు కాదు. ఈ అరవై సంవత్సరాల చరిత్రలో రైతు బ్రతుకు బాగు పడలేదు. బతికి చెడ్డది కాబట్టి ఈ రైతు బ్రతుకులను బాగు చెయ్యవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని కోరుతున్నాను. ఇప్పటికే పంట చేతికి వచ్చింది. తెలంగాణాకు ఎప్పుడూ అన్యాయం జరుగుతుంది. మీరు రేటు నిర్ణయించే వరకూ పంట అమ్మడానికి లేదు. చెరుకు, పత్తి, వరి విషయంలో రేట్లు ప్రకటించలేదు. మా పంటలు ఇప్పటికే సగం అమ్ముకున్నాము. స్వామినాథన్ గారు చెప్పినట్లు పంట వేసే ముందే ధర నిర్ణయించాలి. పంట ఎప్పుడైతే చేతికి వస్తుందని తెలుస్తుందో అప్పుడే ప్రభుత్వ పరంగా సపోర్ట్ ప్రైజ్ ఇవ్వాలి. ఈ విధంగా లేకపోతే దొంగల పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్ల అవుతుంది. కాబట్టి తక్షణమే ప్రభుత్వం స్పందించి పడిపోయిన పతి, చెరుకు, కంది, మొక్కజొన్న, వరి ధరలకు మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కట్టా వెంకటనర్సయ్య(మధిర): అధ్యక్షా, ఈనాడు వ్యవసాయ రంగ సంక్షోభం గురించి దేశ వ్యాప్తంగా తీవ్రమైన చర్చ జరుగుతుంది. వ్యవసాయ రంగ సంక్షోభం ఆరు దశాబ్ధాల పరిణామంలో క్లిష్టదశకు చేరి ఆత్మహత్యలకు దారితీసే సమయం ఇది. వ్యవసాయరంగ పరిరక్షణకు సంబంధించి అనేక అంశాలు చర్చించబడుతున్నాయి. ముఖ్యంగా గిట్టుబాటుధర, మద్ధతుధర అనే అంశాలను గురించి చర్చిస్తున్నాము. మద్ధతుధర గిట్టుబాటుధర కాదనే విషయం మనకు తెలుసు. వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిన పరిణామ దశలో వ్యవసాయ రంగం పరిరక్షణలో భాగంగా నీటి పరిష్కారం కూడా ఉంటుందని మనం గమనించాలి. వ్యవసాయరంగం సంక్షోభానికి కారణమైన అనేక అంశాలు ఇందాక నెహ్రూ గారు చెప్పారు. ఇరిగేషన్‌కి సంబంధించిన అంశం ఈ ప్రశ్న ఉత్పన్నం కాదనే విషయం చెప్పారు. వ్యవసాయ రంగం పరిరక్షణలో అంశంగా కోనేరు రంగారావు గారు చెప్పినట్లు వ్యవసాయదారులకు చేతులో భూమిలోని పరిస్థితి ఏదైతే ఉందో ఆ సమస్యను పరిష్కరించాలి. నెహ్రూ గారు చెప్పిన నీటి సమస్య పరిష్కరించాలి. దానితోబాటు రైతు చేతిలో రుణాల సమస్య కూడా పరిష్కరించవలసిన అవసరం ఉంది. ప్రకృతి వైపరీత్యాల నుండి పరిరక్షించవలసిన అవసరం ఉంది. వీటన్నితోబాటు గిట్టుబాటుధర పొందవలసిన అవసరం, శాస్త్రీయంగా అభివృద్ధిపరచవలసిన అవసరం ఉంది. ఆరు దశాబ్ధాల కాలంలో ఇవన్నీ అపరిష్కరంగా ఉన్న కారణంచేత వ్యవసాయరంగం సంక్షోభంలో ఉందని తెలియజేస్తున్నాను. ఈ పరిస్థితులలో తీవ్రమైన పరిణామంలో ఆంధ్రప్రదేశ్‌లో ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి రావడం చాలా దారుణం. ఇప్పటికైనా దీనికి పరిష్కారం ......

(అంతరాయం)

గిట్టుబాటు ధర, మద్దతుధర రెండింటిని కలిపి మాట్లాడుతున్నారు. వ్యవసాయ రంగ పరిరక్షణ అనే అంశంలో అనేక సలహాలు వస్తున్నాయి. ఈ ఆరు దశాబ్ధాల కాలంలో ఈనాడు మనం చర్చించే వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి ధరలు అనే అంశం మీద మద్దతు ఆలోచిస్తున్నాము. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, వ్యాపార రంగాలు ఈ దేశంలో కీలమైన రంగాలు. ఈనాడు వ్యవసాయ రంగంలో చర్చించబడుతున్న సమస్య పారిశ్రామిక రంగంలో, వ్యాపార రంగంలో కాని ఎన్నడూ చర్చించబడకపోవడానికి కారణం, ఆ రంగాలు,

ఈ రంగాన్ని ఆధారం చేసుకొని బలపడుతున్న పరిస్థితే మూలమైన సమస్యగా మనం గమనించాలి. వ్యవసాయరంగం సంక్షోభంలో పడే పరిస్థితులలో పారిశ్రామిక రంగం, వ్యాపార రంగాలు బలపడడానికి ఈనాడు వ్యవసాయ రంగం పరిరక్షణ కోసం పాలకవర్గాల ప్రయత్నాల మీద ఏ రకంగా మాట్లాడుతున్నామో ఆ ప్రయత్నాల వైఫల్యమే ఆ రంగాలు బలపడడం, ఈ రంగం బలహీనపడడం అని మనం అర్థం చేసుకోవాలి. వ్యవసాయరంగానికి కావాలసిన ఆధారాలు భూమి, నీరు, ప్రకృతి రంగానికి కావలసిన రుణ సౌకర్యాలు, దానికి కావలసిన గిట్టుబాటుధరలు ఇవన్నీ రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద, పాలకవర్గం మీద ఉంటుంది. ఈ వైఫరీత్యాల కారణం చేత జరుగుతున్నటువంటి నష్టం నుండి తీవ్రతరం చేస్తున్న ఈ సమస్యని, వ్యవసాయ రంగ పరిరక్షణ గురించి ఆలోచించాలి. గిట్టుబాటుధర కోసం వ్యవసాయ రంగం మీద అనేక కమీషన్లు వేస్తే, వారిచ్చిన సలహాలన్నీ సేకరించి వాటిని ప్రభుత్వాలు కాపాడుతూ వాటినుండి గిట్టుబాటుధర నిర్ణయించే అంశంలో స్వామినాథన్ గారు చెప్పినట్లు పెట్టుబడి, ఖర్చులకు సంబంధించి దానితోబాటు అదనంగా కల్పించే అంశ ం ఈనాడు తీసుకోవలసిన అంశం. దానిని కూడా ఇవ్వాళ కేంద్రంలో ఉన్నటువంటి ధరల నిర్ణయాక సంఘం పెట్టుబడులు, ఖర్చులు గాని నిజాయితీతో పరిశీలించి దానికి అనుగుణంగా మద్దతుధర కాదనే విషయం మనకు అర్థం అవుతుంది. అందుకని వ్యవసాయ ధరలు నిర్ణయించే కమీషన్‌లో వ్యవసాయధారమైన ఆలోచన కలిగినటువంటి వారిని, రైతులకు సంబంధించిన వారిని ప్రతినిధులుగా ఉంచకపోతే ఈ పద్ధతిలో మద్దతుధర న్యాయమైన రూపంలోరాదు. గిట్టుబాటు ధర కూడా కాదనే విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాలి. ప్రపంచంలో అనేక దేశాలలో వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం పాటుపడుతున్నాయి. అమెరికాలో ఇరవై అయిదు శాతం నుండి డెబ్బై అయిదు శాతం వరకు రైతులకు సబ్సిడీ ఇచ్చి రక్షణ కల్పిస్తుంది. జపాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో కాని వాటికి నిర్దేశించిన అంశాలు వ్యవసాయాధారంగా అక్కడ ఉపయోగపడుతున్నాయి. మన దేశంలో నిర్ణయించేటువంటిది, ఆ రకమైన సబ్సిడీ ఇచ్చే విధానాలను సరైన నిర్ధారణ చేసే కమీషన్లను వేసి ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

మ.1.10

మన దేశంలో కనీస మద్ధతు ధర పెంచినందువల్ల ఆ ప్రభావం ప్రజాపంపిణీ వ్యవస్థమీద పడి దెబ్బ తింటుందని, ధరలు పెరిగి మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులకు గురవుతారని, కావున ఈ అంశాలనన్నింటినీ పరిశీలించే గదా మేధావులు సలహాలిచ్చారు. అన్నింటినీ సమతుల్యంగా ఆలోచించి తారతమ్యం లేకుండా అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకొని రైతుకు నష్టాలు రాకుండా చూసే అవకాశాలను పరిశీలించాలి. ఆ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకోవాలి. ఆ విధమైన పద్ధతులతో దానిని కాపాడాల్సిన అవసరముంది. ఈనాడు ప్రభుత్వం, ప్రతిపక్షాలు అందరూ మద్ధతు ధరల గురించి చర్చిస్తున్నారు. అందరిచేత చర్చించబడుతున్న, వివాదాస్పదంగా..................

(తెలుగుదేశం సభ్యులు ముఖ్యమంత్రి సభలో లేరని ప్రస్తావించారు)

మేడం డిప్యూటీ స్పీకర్‌: మంత్రిగారు ఫాలో అవుతున్నారు.

శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు: అధ్యక్షా, మంత్రులు వారిలో వారు మాట్లాడుకుంటున్నారు. అసలు మంత్రిగారు నిద్రపోతున్నారు.

మేడం డిప్యూటీ స్పీకర్‌: వ్యవసాయ శాఖామంత్రిగారు నోట్ చేసుకుంటున్నారు.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, నర్సయ్యగారు చాలా చక్కటి ఉపన్యాసం చేస్తున్నారు. అటూ, ఇటూ పోకుండా సమస్యమీద వారు మాట్లాడుతున్నారు. అందరూ శ్రద్ధగా వింటున్నారు. జవాబు చెప్పే మంత్రిగారు నోట్ చేసుకుంటున్నారు. సాఫీగా సాగుతోంది కాబట్టి దయాకరరావుగారికి అది ఇష్టంలేక మధ్యలో లేచి వారు మాట్లాడుతున్నారు. వ్యవసాయమంత్రిగారు నోటే చేసుకోవడంలేదని చెబుతున్నారు. దయాకరరావుగారూ, నర్సయ్యగారు చక్కగా మాట్లాడుతున్నారు. వినదగిన ఉపన్యాసం కావున పాడుచేయవద్దు.

(అంతరాయం)

శ్రీ కట్టా వెంకట నర్సయ్య: అధ్యక్షా, విదేశాల్లో, మనదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో వ్యవసాయోత్పత్తుల మద్ధతు ధరల నిర్ణయించడంలో వ్యత్యాసాలున్నాయి. కేరళలో తొమ్మిది వందల రూపాయలిస్తున్నారు. మహారాష్ట్రలో ప్రత్తికి మద్ధతు ధర ఇస్తున్నారు. వ్యత్యాసాల రూపంలో మన దగ్గర కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన పద్ధతుల్లో మద్ధతు ధర ఇచ్చే విషయంలో నిర్థిష్టంగా చెప్పాలి. ఈ విషయంలో చర్చలు జరుగుతున్నాయి. ధరల్లో వ్యత్యాసాల గురించి ఆలోచించి సమస్యకు ప్రభుత్వ పక్షం నుంచి ప్రతిపక్షాల నుంచి కూడా వైరుధ్యం లేదు. కావున సమస్య పరిష్కారం కావాలి. అందరం కలసి కూర్చొని చర్చించి ఏకాభిప్రాయానికి వస్తే బాగుంటుంది. ఈ సమస్య సమాజంలో తీవ్రంగా ఉంది. ఏకాభిప్రాయం రావడానికి అనుకూల వాతావరణం ఏర్పరచి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించవలసి ఉంటుంది. దీనిలో ఎటువంటి వివాదం లేదు కాబట్టి ఐకమత్యంతో సాధించడానికి ప్రయత్నం చేయాలి. ముఖ్యమంత్రిగారు కూడా తప్పనిసరిగా వరికి కనీస మద్ధతు ధర సాధిస్తామని చెబుతున్నారు.

ఇప్పుడు మార్కెట్‌లోకి వరి ధాన్యం వస్తుంది కావున ఈ విషయంలో త్వరగా చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వంనుంచి ఇచ్చిన అంశాలకు లోబడి మనం వీటిని సాధించాలి. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన ప్రకారం మామూలు వరి ధాన్యానికి 990 రూపాయలు, ఏ గ్రేడ్ ధాన్యానికి 1088 రూపాయలు, మొక్కజొన్నకు 925 రూ.లు, పెసలు, కంది, వేరుశనగకు మూడు వేల రూపాయలు, చెరకు టన్నుకు 1500 రూపాయలు అందరూ ఆమోదించినవి. ప్రభుత్వం వీటిని సాధించితే మనం అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారంలో ఉంది కాబట్టి, ఎటువంటి ఆటంకాలు లేవు కాబట్టి అందరం కలిసి శాస్త్రీయంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది.

భూమికి సంబంధించి కోనేరు రంగారావు కమిటీ నివేదికను పూర్తిగా అమలు చేయాలి. ముఖ్యమంత్రిగారు జలయజ్ఞం పూర్తి చేస్తామంటున్నారు. వ్యవసాయదారులకు రుణ సౌకర్యం పెంచవలసిన అవసరముంది. రైతుల ఆత్మహత్యలు ఆపుచేయాల్సిన అవసరముంది. ఇది ఎంతో కీలకమైన అంశం . వ్యవసాయోత్పత్తులు సరిగా రాకపోవడం, పండిన పంటకు సరైన ధర రాకపోవడం రైతుల ఆత్మహత్యలకు మూల కారణం . పెట్టిన పెట్టుబడి, సరైన ధర రాని కారణంగా రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంది. పండిన పంటకు ధర ముఖ్యమైన అంశం కావున ధరల విషయంలో అందరం సమైక్యంగా ఉండి సాధించాలి. అందరం కృషి చేసి వ్యవసాయోత్పత్తులకు మద్ధతు ధర సాధించాలి. గిట్టుబాటు ధరలు సాధించవలసిన అవసరముంది. ఈ స్థితి నుంచి ధరలన్నింటినీ నిర్ణయం చేయాలి. మిర్చి, చెరకు పంటకు అయ్యే ఖర్చులను లెక్కిస్తే మద్ధతు ధర ఇంకా ఎక్కువగా నిర్ణయించవలసి ఉంటుంది. మిర్చికి ఆరు వేల రూపాయలు, వేరుశనగకు మూడు వేల రూపాయలు నిర్ణయించాలి. ప్రతిపాదనల్లో ప్రభుత్వం చెప్పిన

విషయాలే కాకుండా స్వామినాథన్ కమీషన్‌లో వచ్చిన 13తోబాటు ఇంకా ఒకటి, రెండు ఉన్నాయి. వాటిని కూడా చేర్చి గిట్టుబాటు ధర కల్పించే ప్రయత్నాలు ప్రభుత్వం తగిన పద్ధతుల్లో తీసుకొని వస్తుందని ఈ విషయంలో గట్టిగా ముందడుగు వేసి నడవడానికి వీలుగా మద్ధతు ధర సాధించాలని నిర్ణయం తీసుకొని కృషి చేయాలని, సాధించాలని కోరుతూ, ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, ఈ రోజున రాష్ట్రంలో దాదాపు డెబ్బై, ఎనభై శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న విషయం మనకందరికీ తెలిసిందే. రైతాంగానికి సంబంధించిన సమస్యలపైన, అందులో ముఖ్యంగా మద్ధతు ధరల గురించి ప్రస్తుతం చర్చించుకొంటున్నాం . ఇప్పుడు వ్యవసాయం అవసాన దశకు చేరుకొన్న పరిస్థితి వచ్చింది. సంక్షోభంలో పడిపోయిన పరిస్థితి.
మ.1.20

గత 20, 30 సంవత్సరాల నుంచి కొనసాగుతూ వస్తున్నా దేశంలో 1991 నుంచి ప్రధానంగా 1992 లో నూతన ఆర్థిక విధానాలు ప్రవేశ పెట్టబడిన తరువాత మరింత వేగవంతం అయింది. వ్యవసాయ సబ్సిడీలు అంటే ఎరువులకు క్రిమి సంహారక పనిముట్ల పైన సబ్సిడీలు తగ్గించిన తరువాత కొనగోలుకు సంబంధించినటువంటి అంటే పెట్టుబడులు బాగా పెరిగి పోయి రైతులకు కష్టాలు ప్రారంభమయ్యాయని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఎవరు ఈ నూతన ఆర్థిక విధానం ప్రవేశ పెట్టారు, ఎందుకు ప్రవేశ పెట్టారు అనేది వేరే విషయం. ఈనాడు వ్యవసాయానికి సంబంధించిన సబ్సిడీలు తగ్గిపోయినాయి. గౌరవసభ్యులు ఇందాక చైనాలో ఏ విధానం అవలంబిస్తున్నారో చెప్పారు. అలాగే జర్మనీలో, జపాన్‌లో ఇతర దేశాల్లో కూడా వ్యవసాయానికి సంబంధించి 35 శాతం, 40 శాతం, 50 శాతం ఈ వ్యవసాయాన్ని ఆదుకోవడానికి సబ్సిడీలు ఇస్తున్నాయని చెప్పారు. ఎందుకంటే వ్యవసాయమనేది మనందరికీ ప్రధానమైనది. ఆహర ఉత్పత్తులు అందిస్తున్నది.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : దయాకరరావు గారు, ఇప్పుడు మీరు చేస్తున్న పని ఏమిటి?

శ్రీ ఇ.దయాకరరావు : వ్యవసాయాన్ని గురించే చర్చించుకుంటున్నాము. తమ అధ్యక్షతన సభ సజావుగా జరుగుతున్నదని చర్చించుకుంటున్నాము.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ : అట్లా అని అనుకోవాలంటారా?

శ్రీ చాడా వెంకటరెడ్డి : మానవ మనుగడకు సంబంధించి, మన జీవన యానానికి సంబంధించి, ఉత్పత్తులు పెరగడానికి సంబంధించి తప్పనిసరిగా ప్రభుత్వాలు బాధ్యతగా సబ్సిడీలు ఇస్తున్న విషయం నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. గతంలో ముఖ్యమంత్రిగా బాబు గారు ఉన్నప్పుడు చైనా వెళ్లి వచ్చారు. ఇప్పటి మన ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు వెళ్లి వచ్చారు. చైనాలో అనుసరిస్తున్న విధానాల గురించి కూడా మనం నేర్చుకొని ఇక్కడ అమలు చేయవలసిన అవసరం ఉందనే అభిప్రాయం వారు వ్యక్తము చేసారు. అందులోను వ్యవసాయానికి సంబంధించి అనేక సంస్కరణలు చాలా దేశాల్లో వచ్చాయి. ఎందుకు

చెబుతున్నానంటే సబ్సిడీలు మనం బాగా తగ్గించాము. అందువల్ల రైతులకు కష్టాలు ప్రారంభమయ్యాయని నేను ఈ సందర్భంగా ప్రత్యేకంగా చెప్పదలచుకున్నాను. ఇంకొక ఉదాహరణ ఏమిటంటే 1990 సంవత్సరం వరకు కూడా మన దేశంలో స్వయం సమృద్ధిని సాధించాము. ఆహార ధాన్యాలలో, వంట నూనెలలో, పప్పులలో అన్నిటిలో కూడా స్వయం సమృద్ధిని సాధించిన దేశం మనది. తరువాత 1991, 1992 తరువాత మనం ఇతర దేశాల వద్దనుంచి కూడా దిగుమతి చేసుకోవలసిన పరిస్థితి మనకు వచ్చింది. ఈనాడు వంట నూనెలు మరియు ఇతర ఉత్పత్తులు అన్ని కూడా దిగుమతి చేసుకునే పరిస్థితి మనకు కనబడుతున్నది. ఒక రకంగా చెప్పాలంటే మనం ఇతర రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని పోల్చుకుంటే ఇంకా అధునాతనమైన ఇండస్ట్రీస్ మనకు వచ్చినా కూడా మనం ఆ పనిముట్లను ఉపయోగించడం లోఇంకా వెనుకబడి ఉన్నాం. వరి కోత మిషన్లు మొదలైనవి ఇప్పుడిప్పుడే వస్తున్నాయి. అంటే మనుషుల ద్వారానే వ్యవసాయం చేసుకునే పరిస్థితి మన ఆంధ్రరాష్ట్రంలో ఎక్కువగా ఉంది. దీని వల్ల వ్యవసాయానికి ఖర్చు ఎక్కువ అవుతోంది. ఈ విధంగా వర్షానికి తడిసి, ఎండకు ఎండి, చలికి వణికి ఈ రకంగా మన్ను నమ్ముకొని మన్ను గిరిచే ఈ రైతన్న ఈ రోజున అనేక అష్టకష్టాలకు ఓర్చుకొని తాను నమ్ముకొన్న వృత్తిలో తప్పనిసరిగా కొనసాగక తప్పదు కాబట్టి, ఇంకొక మార్గం లేదు కాబట్టి వ్యవసాయంలోనే నూటికి నలభై, యాభై శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి ఉన్నారు. మరొక ఇరవై, ముప్పై శాతం మందికి ఇతర వృత్తుల పైన కూడా ఆధారపడి ఉన్నందు వల్ల వాళ్లకి ఇబ్బంది లేని పరిస్థితి ఉంది. అందువల్ల మన భారతదేశం మొత్తం లో మన రాష్ట్రంలోనే రైతుల ఆత్మ హత్యలు ఎక్కువగా ఉన్నాయి. అందులో మన రాష్ట్రంలో 16 జిల్లాలలో ఆత్మహత్యలు సాగుతున్నాయని చెప్పి ప్రధానమంత్రి గారే అంగీకరించి ప్రధానమంత్రి ప్యాకేజీ క్రింద ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. కాబట్టి ఈవిషయాన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. అన్నం పెట్టే రైతన్న ఆత్మహత్యల పాలవుతున్నాడంటేదీనికి అసలు ఎక్కడ పుండు ఉంది, దానికి ఎలాంటి మందు ఇవ్వాలని మనం ఆలోచించాలి. పెట్టుబడులు బాగా పెరిగి పోయినాయి. పండించిన పంటలకేమో మద్దతు ధర ఇవ్వలేకపోతున్నాము. దీనికి సంబంధించి ఏ పార్టీలకు వేరే అభిప్రాయం ఉందని నేను భావించడం లేదు. అన్నీ పార్టీల వారు కూడా రైతన్నను ఆదుకోవాలి. రైతున్న అప్పులు పాలవుతున్నాడని, ఆత్మహత్యల పాలవుతున్నాడని అందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం రామచంద్రారెడ్డి కమీషన్‌ను నియమించింది. 2004 లో కేంద్రప్రభుత్వం ఈ పరిస్థితులన్నీ గమనంలోకి తీసుకొని డాక్టరు స్వామినాధన్ ఆధ్యక్షతన వ్యవసాయ జాతీయ కమీషన్‌ను ఏర్పాటు చేసింది. వారంతా కూడా లోతైన అధ్యయనం చేసారు. బాగా పరిశీలన చేసారు. వ్యవసాయ ఖర్చులు ఎలా ఉన్నాయి? ఎంత పెట్టుబడులు పెడుతున్నారు? రైతులకు ఎంత పంటలు పండుతున్నాయి ఎంత ఉత్పత్తి వస్తున్నది అనేవిషయాలను గురించి బాగా లోతుగా అధ్యయనం చేసారు. ఆ విషయాన్ని పరిశీలిస్తే సంతోషకరమయిన విషయం మన రాష్ట్రంలో కూడా ఈ కనీస మద్దతు ధరకు సంబంధించి Commission of Civil Supplies and Ex-officio Secretary to Govt., వీళ్లు కూడా ఒక ప్రత్యేకమైన రిపోర్టు తయారు చేసారు. ఈ రిపోర్టులో మనకు చాలా స్పష్టంగా రైతుల ఖర్చుల వివరాలు అనగా ప్యాడీకి సంబంధించి కామన్‌గా ఎంత ఖర్చవుతుందో ఒక హెక్టారుకు అనగా రెండున్నర ఎకరాలకు అని లెక్కలేసి చూసారు. వీళ్ల లెక్కల ప్రకారంగా స్వామినాధన్ కమీషన్ ప్రకారం ఎంత ఖర్చవుతుందో ఆ ఖర్చుకు లెక్క కట్టి దాని కంటే ఒక యాభై శాతం అదనంగా రైతుకు మద్దతు ధర ఇవ్వాలని లెక్కకట్టారు. ఆ రకంగా కామన్‌గా లెక్కేసి చూస్తే 660 రూపాయలు క్వింటాలుకు మరియు 330 రూపాయలు అదనంగా కలిపితే 990 రూపాయలు కనీసం రైతుకు మద్దతు ధర ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం లెక్క కట్టి చూపిస్తున్నది. అందువల్ల గ్రేడ్-1 కి సంబంధించి 1088 రూపాయలు గా ఒక మంచి రిపోర్టును ప్రభుత్వం చూపిస్తోంది. ఈ లెక్కలు మేము కూడా చూసాము. రైతులు ఒక ఎకరా కు ఎంత

ఖర్చు పెడుతున్నారో చూస్తూ ఉంటే మా దగ్గర ఉన్న లెఖలకు అనగా దున్నడానికి ఎంత ఖర్చవుతుంది, కలుపు తీయడానికి ఎంత ఖర్చు అవుతుంది లేదా విత్తనాలకు ఎంత ఖర్చవుతుంది ఇవన్నీకూడా లెక్కలు వేస్తే మా లెక్కలకు, ప్రభుత్వ లెక్కలకు సరిపోతున్నది. అయితే మొక్కజొన్నకు సంబంధించి చూస్తే 620 రూపాయలు మాత్రమే సపోర్టు పెట్టాము. స్వామినాథన్ కమీషన్ లెక్క ప్రకారం చూస్తే 925 రూపాయలు క్వింటాలు. కానీ ఇప్పుడు 620 రూపాయలు మాత్రమే రైతులకు లభిస్తున్నది. అంటే దాదాపు క్వింటాలుకు 300 రూపాయలు రైతులు నష్టపోతున్నారు. ప్యాడీకి సంబంధించి ఎ గ్రేడ్ అయితే 1088 రూపాయలు ఇవ్వాలిసిన అవసరం ఉంది. ఒక రకంగా ఇవన్నీ చూస్తు ఉంటే ప్రభుత్వం మంచి అసెస్మెంటు చేసిందని తెలుస్తుంది. వేరుశనగకు సంబంధించి కూడా మరి దాదాపుగా ప్రభుత్వ లెక్కల ప్రకారంగా మద్దతు ధర క్వింటాలుకు 2720 రూపాయలు ఉండాలి. రైతులంతా 3000 రూపాయలు ఉండాలని అడుగుతున్నారు. కానీ రైతులు కోరుకున్న దానికి, ప్రభుత్వ నిర్దేశించిన ధరకు పెద్ద తేడా లేదు. కేంద్రప్రభుత్వాన్ని అడుగుతున్నాము. గోధుమలకు క్వింటాలుకు 1000 రూపాయలు చేసి, వరికి కేవలం 725 రూపాయలు చేసినందు వల్ల మనకు తేడా 275 రూపాయలు కనబడుతున్నది. ఈ తేడా ఎప్పటి నుంచి వచ్చిందని లెక్కలు చూస్తే 1994-95 లో గోధుమకు 360 రూపాయలు క్వింటాలు ధర ఉంది. కానీ వరికి 340 రూపాయలు ఉంది. 20 రూపాయలు తేడా మాత్రమే క్వింటాలు ధర కి ఉంది. ఆ తేడా 2001-02 నాటికి గోధుమకు క్వింటాలుకు 620 రూపాయలు ఉంటే వరికి 530 రూపాయలు ఉంది అంటే 90 రూపాయలు తేడా వచ్చింది. 2003-04 నాటికి గోధుమకు క్వింటాలుకు 630 రూపాయలు ఉంటే వరికి 550 రూపాయలు ఉన్నది. 2005-06 నాటికి తేడా బాగా పెరిగి పోతున్న పరిస్థితి అనగా గోధువ 700 రూపాయలు, వరికి 570 రూపాయలు క్వింటాలు ధర ఉంది. మరి 2006-07 కి తేడా చూస్తే క్వింటాలుకు గోధుమ ధర 850 రూపాయలు, వరికి 620 రూపాయలు అంటే దాదాపుగా 230 రూపాయలు తేడా కనిపిస్తున్నది. అందువల్ల గోధమకు ఉత్పత్తికి, వరి ఉత్పత్తికి తేడా చూస్తే వరి ఉత్పత్తికే ఎక్కువ ఖర్చు అవుతోంది. దీనివల్ల రైతాంగము తీవ్ర అసంతృప్తితో ఉంది. దీని వల్ల రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనవలసి వస్తున్న పరిస్థితి ఉంది.

మ.1.30

మన మంతా గ్రామీణ ప్రాంతాల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి విషయం మీకు చెప్పనక్కరలేదు. అందువల్ల ఈ రకమైనటువంటి తేడాలు వచ్చినందువల్ల మనం రైతుల నుంచి తీవ్రమైనటువంటి వ్యతిరేకతను ఎదుర్కొనే పరిస్థితి వుంది. అందువల్ల ప్రత్యేకంగా తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఒక రకంగా కేంద్రప్రభుత్వం ఎందుకో వరి పట్ల వివక్ష చూపెడుతున్నది. నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నది. మరి ఇక్కడ అన్ని పార్టీలకు సంబంధించి పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని కలిశారు. ప్రధాన ప్రతిపక్ష నాయకులు, గౌరవ ముఖ్యమంత్రిగారు, వ్యవసాయ శాఖా మంత్రిగారు మరియు అందరూ కలిశారు. అందరూ కలిసినా కూడా, ధర పెంచితే, దాని ప్రభావం ఏదో పడుతుందని ప్రధాన మంత్రి గారు భావించినట్లు పాత్రికేయుల ద్వారా, వివిధ పత్రికల ద్వారా సమాచారం తెలుస్తూ వుంది. ఏది ఏమైనప్పటికీ కూడా రైతు మోసపోతున్నాడు అనే విషయాన్ని లోతుగా అధ్యయనం చేస్తే, ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులలో వాస్తవముగా వరికి సంబంధించిన విషయంలో ఆందరికీ ఏకాభిప్రాయం వుంది. మరి ఎక్కువ మంది రైతులు తెలంగాణ, కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కూడా వరి పండించే పరిస్థితి వుంది. అందువల్ల ఈ రోజు వాళ్లు ఎలా వున్నారంటే పండించిన వరి అమ్ముకోవాలా? వద్దా? అనే మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పుడు అమ్మేస్తే ఒకవేళ ధర పెరిగితే, పరిస్థితి ఏమిటి? మేము నష్టపోతాము. ఇప్పటికే వారు పెట్టుబడి పెట్టి డబ్బులు తీసుకువచ్చిన దగ్గర కూడా, పెట్టుబడి పెట్టిన వాళ్లు, షావుకార్లు మాకు పంటను ఇవ్వమని ఒత్తిడి తెస్తున్నారు.

ఇలాంటి దిక్కుతోచని దశలో రైతాంగం విలవిలలాడుతోంది. ఇవాళ దీనికి సంబంధించి మనం అతి త్వరగా ఈ సమస్యను పరిష్కరించడానికి చాలా వేగంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. ప్రధానంగా నా ప్రతిపాదన ఏమంటే వరికి మద్దతు ధర విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి, ఒక నోట్ తయారు చేసి మాది రైతు సంక్షేమ ప్రభుత్వం, మా ప్రభుత్వం రైతులకు తప్పనిసరిగా మేలు చేకూర్చుతుందని ముఖ్యమంత్రిగారు పదేపదే చెబుతూ వున్నారు. ఆ విధంగా కొన్ని చర్యలు రైతులకు సంబంధించి చేపడుతున్న విషయం కూడా కనపడుతోంది. ఈ దశలో కేంద్ర ప్రభుత్వంపై ఏకగ్రీవంగా ఒత్తిడి తీసుకురావడానికి తీర్మానం చేయడం, ఒత్తిడి తీసుకురావడమే కాకుండా అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను కూడా తీసుకువెళ్లి మరొక్కసారి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి చేయగలిగినంత ప్రయత్నం చేయడానికి కృషి చేస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటే ఎవరికి వారే కలిసి వచ్చినటువంటి పరిస్థితి వుంది. రాష్ట్రములో తీవ్రమైనటువంటి ఆందోళన వున్నది. రైతులు పూర్తిగా ఇంత పెట్టుబడులు పెట్టి నష్టపోతున్నారు, నిజంగా ఆంధ్ర ప్రదేశ్‌లో ఆత్మహత్యలు కూడా ఎక్కువగా ఉన్నాయి అనే విషయం ప్రధాన మంత్రిగారికి కూడా తెలుసు. మరి ఆయనే స్వయంగా అనంతపురం జిల్లాకు వచ్చారు, మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలను పరామర్శించి, వారికి నష్టపరిహారాన్ని ఇచ్చి వెళ్లిన పరిస్థితి వుంది కాబట్టి స్వయంగా చెప్పడం బాగుంటుందని నేను తమ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే వేరు శనగకు సంబంధించి అనంతపురం జిల్లాలో, కర్నూలు జిల్లాలో, ఇతర రాయలసీమ జిల్లాలకు సంబంంధించి కూడా తీవ్రమయిన ఆవేదన వుంది. వాళ్లు కూడా రు. 1600 కు, రు.1500కు క్వింటాలు వేరుశనగ అమ్ముకునే పరిస్థితి వుంది. ప్రకృతి వైపరిత్యాల వల్ల అనేక కష్టనష్టాలు పడే పరిస్థితి వుంది. వాస్తవానికి ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టపోయిన వారికి మనం ఇస్తున్నది నామ మాత్రమే. ఎకరం వరి పంట నష్టపోతే మనం ఇస్తున్నది కేవలం రు. 750. అంటే ఒక ఎకరం వరి పంట నష్టపోతే ఎకరాకు రు.750 మనం ఇస్తున్నాము అంటే ఒక క్వింటాలు వడ్ల ధర కూడా దాని విలువ కాదు. అట్లాంటి పరిస్థితుల్లో మనం రైతులను ఎక్కడ ఆదుకుంటున్నట్లు? అయితే ప్రభుత్వం మేము అంత పెద్ద మొత్తంలో ఇవ్వలేకపోతున్నాము, డబ్బులు లేవు అని చెబుతోంది. పంటల భీమా పథకాన్ని ప్రవేశ పెట్టడం, సర్వే నెంబర్ల వారీగా ప్రవేశపెడుతున్నాం అని చె బుతోంది. నేను సమయం ఎక్కువ తీసుకోదలుచుకోలేదు. కనీసం ఇవాళ్టికైనా, ఈ రోజుకైనా మనం మద్దతు ధర ఇప్పించడం ద్వారా రైతులను కొంచెమైనా ఆదుకోవాల్సిన అవసరం వుంది. అలాగే వేరుశ నగకు సంబంధించి కూడా మనం ఏదైతే రికమెండ్ చేసి వున్నామో దానికి సంబంధించి కూడా క్వింటాలుకు మద్దతు ధర రావడానికి వ్యవసాయ శాఖా మంత్రి స్వయంగా రాయలసీమ జిల్లాకు చెందిన వారు కాబట్టి, ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు కాబట్టి సీరియస్‌గా దీని మీద ప్రయత్నం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే చెరుకుకు సంబంధించి కూడా క్వింటాలు రు.600కు, రు.700కు అమ్ముకుని వారు అప్పులపాలు అవుతున్న పరిస్థితి వుంది.

నిజాం షుగరు ఫ్యాక్టరీకి సంబందించైతే ప్రత్యేకంగా హౌస్ కమిటీ తీర్మానం చేసింది. హౌస్ కమిటీ తీర్మానం ఏమయ్యిందో అర్థం కావడంలేదు. దాన్ని తప్పనిసరిగా అమలు చేసి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించి వాళ్లను కూడా ఆదుకుని, తప్పనిసరిగా ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించే బాధ్యత ఈ ప్రభుత్వానికి వుంది కాబట్టి, టన్నుకు రు. 1500 రూపాయలు తప్పనిసరిగా యిప్పించేందుకు ప్రయత్నం చేయాలని, అలాగే మిర్చికి సంబంధించి, మిగతా అన్నీ కూడా ఈ ఎమ్.ఎస్.పిలో పేర్కొన్నారు కాబట్టి వాటితో నేను ఏకీభవిస్తున్నాను. నాకు వేరే ఉద్దేశ్యమేమీ లేదు. నేను ప్రధానంగా కోరుకునేదేమిటంటే ఈ మిగతా 13 పంటలు మాత్రం ఈ కమిటీ సిఫార్సులో వున్నాయి. వీలైనంత వరకు చెరకు, మిగతా ఇతర పంటలను కూడా జాతీయ కమిషన్ దృష్టికి తీసుకురావలసిందిగా కోరుతున్నాను. ప్రధానంగా ఈ పంటలు మా రాష్ట్రంలో కూడా పండిస్తున్నారు, మా

రైతాంగం గణనీయమైనటువంటి సంఖ్యలో ఈ పంటలు పండిస్తున్నటువంటి పరిస్థితి వుంది అనే విషయాలు వారి దృష్టికి తీసుకువచ్చి, ఆ పంటలు కూడా జాతీయ కమిషన్ ధర నిర్ణాయక కమిటీలో చేర్చడానికి ప్రయత్నం చేయాలని చెప్పి తమ ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మొత్తం మీద ఈ తీర్మానాన్ని ఏకగ్రీవం చేస్తూ అన్ని రాజకీయపార్టీలను ప్రధాన మంత్రిగారి దగ్గరకు తీసుకువెళ్లి మరొక్కసారి విజ్ఞప్తి చేసి అతి త్వరలో ఒక నిర్ణయం తీసుకుని రైతాంగానికి మంచి జరిగేలా చూడవలసిందిగా కోరుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చిందా, లేదా అని అన్ని పార్టీల వారు కుడా ఈ శాసన సభే ఒక రకమైన పద్ధతిలో ఏకీగ్రీవంగా అభిప్రాయపడి రైతాంగాన్ని ఆదుకున్నదనేటువంటి ఒక మంచి పేరు తేవడానికి ప్రభుత్వంపైన బాధ్యత ఉన్నది కాబట్టి ప్రయత్నించాలని చెప్పి తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ నాకు ఈ ఆవకాశం యిచ్చినందుకు తమకు అభినందనలు తెలుపుతూ శెలవు తీసుకుంటున్నాను.

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again at 8.30 am tomorrow, the 13th November, 2007.

(The House adjoujned at 1.37 p.m. to meet again at 8.30 a.m. on Tuesday the 13th November, 2007)